PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 260 | విజయవాడ, గురువారం 25 ఏప్రిల్ 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 25 April 2024 | Rs

ఏపి పేపర్ మిల్లు లాకౌట్

- బి-షిఫ్ట్ నుంచి కార్యకలాపాలు నిలిపివేత
- భారీగా పోలీసుల మోహరింపు
- ఆందోళనలో కార్మికులు

2

ఉత్కంఠ పోరులో ఢిల్లీ గెలుపు

- గుజరాత్‌పై నాలుగు పరుగుల తేడాతో విజయం

8

మోడీ విద్వేష విషంపై

ప్రపంచం ఏమంటోంది?

అంతర్జాతీయ మీడియా కథనాలు

న్యూఢిల్లీ : మతాన్ని పార్టీ ప్రయోజనాలకు వాడుకోవడం, ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడటం ఎన్నికల కోడ్‌కు విరుద్ధం. అయితే, కొద్దిరోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిందిదే! రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన బహిరంగంగానే విద్వేష వ్యాఖ్యలు చేశారు. ముస్లింలకు వ్యతిరేకంగా మెజార్టీ హిందువులను రెచ్చగొట్టారు. ఈ వ్యాఖ్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి పలువురు తీసుకెళ్లినా వీసమంత ఫలితం లేదు. మీడియా ప్రతినిధులు ప్రశ్నించినా పెదవి విప్పడానికి ఎన్నికల సంఘం నిరాకరించింది. నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళిని అమలు చేయాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న వైఖరి ఇది! మరోవైపు రాజస్థాన్‌లో ఏం జరిగిందో... మోడీ ఏం మాట్లాడారో ప్రపంచం చెబుతోంది. అంతర్జాతీయ మీడియా ఒక్క మాటలో 'మోడీ విషం చిమ్మారు' అని ఘోషిస్తోంది. మోడీ ప్రసంగాన్ని, దానికి దారి తీసిన పరిణామాలను కథలు, కథలుగా ప్రచురిస్తోంది.

పాత విద్వేషం : అల్ జజీర

'ఎన్నికల ప్రచారంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాత ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టడానికి మొగ్గుచూపారు. ఇది ఆయన ప్రచార వ్యూహంలో వచ్చిన మార్పును సూచిస్తోంది' అని అల్ జజీర పేర్కొంది. ' భారత ఎన్నికల కోడ్ ప్రకారం పార్టీలు, రాజకీయ నాయకులు మత, కులపరమైన విభేదాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదు. అయితే, ఎన్నికల అధికారులు, ప్రభుత్వ నిఘా సంస్థలు ప్రధాని ప్రసంగాన్ని పట్టించుకోలేదు. ఈ సంస్థలు చాలా నిదానంగా పనిచేస్తాయన్న ఫిర్యాదులు చాలా కాలంగా ఉన్నాయి. అధికార పక్షంపై వచ్చే ఫిర్యాదుల విషయంలో మరింత నెమ్మదిగా వీటి పని ఉంటుంది.' అని కూడా ఆ సంస్థ పేర్కొంది. . దేశంలో ఉన్న ముస్లింలను బయటి వ్యక్తులుగా, చొరబాటుదారులుగా బిజెపి ప్రచారం చేస్తున్న తీరును వివరించింది. బిజెపితో పాటు దాని భాగస్వామ్య పక్షాలు చాలా కాలంగా భారతీయ ముస్లింలు ఎక్కువ మంది పిల్లలను కంటారంటూ ప్రచారం చేస్తున్నారని, భవిష్యత్తులో హిందువుల కంటే ముస్లిం జనాభా పెరిగిపోతుందని చెబుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపింది. నిజానికి భారత దేశంలో ముస్లింల సంతానోత్పత్తి రేటు ఇతరుల కన్నా వేగంగా పడిపోతున్న తీరును, ప్రభుత్వ డేటా ప్రకారమే మూడు దశాబ్దాల కాలంలో సగానికన్నా పడిపోయిన అంశాన్ని ఆ సంస్థ వివరించింది.

ఇస్లామోఫోబియోతో హింస : సిఎన్ఎన్

గత దశాబ్ధకాలంలో మోడీ, బిజెపి రెచ్చగొడుతున్న ఇస్లామోఫోబియా అతి పెద్ద లౌకిక ప్రజాస్వామ్య దేశంలో ఘోరమైన మత ఘర్షణలకు దారి తీసిందని సిఎన్ఎన్ పేర్కొంది. 'హిందూ జాతీయవాద విధానాలతో దేశాన్ని మత విభజన దిశగా బిజెపి నడిపిస్తోంది. వాక్‌చాతుర్యంతో చాలా కాలంగా ఈ పనిని చేస్తోంది.' అని వివరించింది.

స్వాతంత్య్ర స్ఫూర్తికి భిన్నంగా : వాషింగ్టన్ పోస్టు

లౌకిక, బహుళ సాంస్కృతిక, ప్రజాస్వామిక దేశాన్ని తీర్చి దిద్దాలన్న స్వాతంత్య్ర స్ఫూర్తికి భిన్నంగా భారత దేశ గుర్తింపును హిందూ దేశంగా మార్చడానికి మోడీ పార్టీ పనిచేస్తోందని వాషింగ్టన్ పోస్టు ప్రచురించింది. స్వాతంత్య్రం అనంతరం మొదటి, రెండవ తరం నాయకులు కూడా సెక్యులరిజాన్నే కోరుకున్నారని, బిజెపి దానికి భిన్నంగా మతతత్వాన్ని బలంగా ముందుకు తీసుకువచ్చిందని పేర్కొంది. మోడీ పాలనలో ముస్లింలపై జరుగుతున్న దాడులను వివరించింది.

ప్రపంచ వేదికలపై ఈ భాష మాట్లాడలేదు : న్యూయార్క్ టైమ్స్

ముస్లింలను ఉద్దేశించి మోడీ చేసిన వ్యాఖ్యల పట్ల న్యూయార్క్ టైమ్స్ విస్మయం ప్రకటించింది. పలు ప్రపంచస్థాయి వేదికల్లో మోడీ చేసిన ప్రసంగాలను గుర్తు చేసుకున్న ఆ పత్రిక 'ఆ వేదికలపై మోడీ ఇలా మాట్లాడలేదు, ఇటువంటి భాషను వాడలేదు. రాజస్థాన్‌లో ఆయన చేసిన ప్రసంగం ప్రపంచంలో ఆయనకు ఉన్న ఇమేజికి భిన్నమైనది' అని పేర్కొంది.

ఇంటెలిజెన్స్ చీఫ్‌గా

కుమార విశ్వజిత్

విజయవాడ పోలీసు కమిషనరుగా రామకృష్ణ

కుమార విశ్వజిత్

పిహెచ్‌డి రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇంటెలిజెన్స్ చీఫ్‌గా అదనపు డిజిపి కుమార విశ్వజిత్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్‌కుమార్.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయవాడ పోలీసు కమిషనరుగా ఎసిబిలో డిఐజిగా ఉన్న పిహెచ్‌డి రామకృష్ణను నియమించారు. వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాల్సి ఉంది. విశ్వజిత్ ప్రస్తుతం రైల్వేలో ఉన్నారు. 2019 మార్చి 31 నుండి డిసెంబర్ నాలుగోతేదీ వరకూ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ పోస్టులోకి రావడంతో విశ్వజిత్‌కు ఇది రెండోసారి. ఇప్పటి వరకూ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్న పిఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ పోలీసు కమిషనర్‌గా ఉన్న కాంతి రాణా టాటాను బదిలీ చేసిన సంగతి తెలిసిందే. వారి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన ఎన్నికల కమిషన్ వారిద్దరినీ నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. వీరిద్దరూ 25వ తేదీ ఉదయం 11 గంటలలోపు బాధ్యతలు చేపట్టాలని అందులో సూచించారు.

1994 క్యాడర్ అధికారి అయిన విశ్వజిత్ నాగర్ కర్నూల్, మెదక్, అనంతపురంలో వేర్వేరు బాధ్యతలు నిర్వహించారు. అనంతరం రెండు, నాలుగు బెటాలియన్ కమాండెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన తర్వాత కొసావోలో శాంతి బృందంలో ఐక్యరాజ్య సమతి ఆదేశాల మేరకు పనిచేశారు. అనంతరం ఉత్తరాంచల్‌లో డిఐజిగా విధులు నిర్వహించిన తర్వాత సిఐడి ఐజి, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం రైల్వే ఎడిజిపిగా ఉన్నారు.

2001 క్యాడర్ అధికారైన పిహెచ్‌డి రామకృష్ణ 2001లో డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టి 2011లో ఎఎస్‌పిగా, ఇంటెలిజెన్స్ ఎస్‌పిగా బాధ్యతలు నిర్వహించారు. గుంటూరు, కడప, నెల్లూరు ఎస్‌పిగా పనిచేశారు. గుంటూరులోనే మూడుసార్లు ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్ఐబి డిఐజిగా, ప్రస్తుతం ఎసిబిలో డిఐజిగా విధులు నిర్వహిస్తున్నారు.

బిజెపికి బిగ్ షాక్!

- ఆ పార్టీకి 219 సీట్లే • ఇండియా బ్లాక్‌కు 268 స్థానాలు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న యాక్సిస్ మై ఇండియా సర్వే

బిజెపి సోషల్ మీడియా పోస్టుపై కర్ణాటకలో ఎఫ్ఐఆర్

లోపలి పేజీల్లో...

సందేహాలపై స్పష్టత ఇవ్వండి

- వివి ప్యాట్ క్రాస్ వెరిఫికేషన్‌పై సుప్రీం • తీర్పు రిజర్వ్

యూనిట్ రూ.7.45

- అధిక ధరకు ప్రైవేట్ నుంచి కొనుగోలు
- భవిష్యత్తులో ట్రూఅప్ భారాలే?

'మేమంతా సిద్ధం' ముగింపు సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి జగన్

మోసపు వాగ్దానాలు చేయను

- మరో మోసానికి మూడు పార్టీల కూటమి సిద్ధం
- అమలు చేసే హామీలనే మేనిఫెస్టోలో పెడతాం
- 'మేమంతా సిద్ధం' ముగింపు సభలో సిఎం జగన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

చంద్రబాబు మాదిరిగా తాను మోసపు వాగ్దానాలు చేయనని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ప్రజలను మోసగించేందుకు మూడు పార్టీల కూటమి మరోసారి సిద్ధమవుతోందని విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం అక్కవరంలో బుధవారం నిర్వహించిన 'మేమంతా సిద్ధం' ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. 2014 ఎన్నికల్లో ఇదే చంద్రబాబు... బిజెపి, జనసేన పార్టీలతో పొత్తు పెట్టుకుని అనేక హామీలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారని, ఐదేళ్ల పాలనలో ఒక్క వాగ్దానాన్నీ అమలు మిగతా 2లో

విజయనగరం జిల్లా డెంకాడ మండలం సింగవరం సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, చిత్రంలో పవన్ కల్యాణ్ తదితరులు

సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

- 2025కు భోగాపురం ఎయిర్ పోర్టు : చంద్రబాబు
- వలసలు అరికడతాం : పవన్ కల్యాణ్
- ముగిసిన ప్రజాగళం యాత్ర

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి, శ్రీకాకుళం అర్బన్

ఉత్తరాంధ్రలోని ఏ ఒక్క ప్రాజెక్టునూ గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్ పూర్తి చేయలేకపోయారని, ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. సాగు, తాగునీరు లేక ఇక్కడి ప్రజలు వలసలు వెళ్లిపోతున్నారని తెలిపారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే తారకరామతీర్థ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి అక్కడ నుంచి సుజల స్రవంతి ద్వారా ఉత్తరాంధ్ర రైతులకు సాగు నీరు, ప్రజలకు తాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తమ కూటమి గెలిస్తే వలసలను ఆపేందుకు మిగతా 2లో



రోడ్‌షోలో మాట్లాడుతున్న షర్మిల

మతం పేరుతో బిజెపి చిచ్చు

- వైఎస్‌ఆర్‌ను అవమానించిన 'బొత్స' జగన్‌కు తండ్రి సమానులట!
- రేపల్లెలో ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-రేపల్లె, పెడన

బిజెపి మతతత్వ పార్టీ అని.. మతం పేరుతో చిచ్చు పెట్టి చలి కాచుకోవాలన్నదే ఆ పార్టీ మంత్రమని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. ఎపి న్యాయ్ యాత్రలో భాగంగా బుధవారం బాపట్ల జిల్లా రేపల్లె, కృష్ణా జిల్లా పెడన, పామర్రులో షర్మిల రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖరరెడ్డిని అసెంబ్లీలో తాగుబోతు అని తిట్టిన బొత్స సత్యనారాయణ ఈ రోజు జగన్‌మోహన్‌రెడ్డికి తండ్రి సమానులయ్యారని ఎద్దేవా చేశారు. జగన్‌కు ఉరిశిక్ష వేయాలని కూడా బొత్స వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. విజయమ్మను సైతం అవమానించా రని చెప్పారు. జగన్ కేబినెట్‌లో ఉన్నవాళ్లంతా వైఎస్‌ఆర్‌ను తిట్టిన వాళ్లేనని, ఇప్పుడు వాళ్లంతా సిఎం జగన్‌కు తండ్రులు, అక్కలు, చెల్లెళ్లు అయ్యారని, నిజంగా ఆయన కోసం పనిచేసిన వాళ్లు ఏమీ కారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కోసం మిగతా 2లో

వలంటీర్ల రాజీనామాలను అడ్డుకోలేం

- హైకోర్టుకు తేల్చి చెప్పిన కేంద్ర ఎన్నికల సంఘం

ప్రజాశక్తి-అమరావతి

వలంటీర్లు రాజీనామాలు చేస్తే వాటిని ఆమోదించకుండా ఉత్తర్వులు జారీ చేయలేమని హైకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. రాజీనామా వ్యవహారాల గురించి నియామక పత్రాల్లో ఉంటేనే జోక్యం చేసుకోగలమని, రాజీనామాలు చేశాక వారంతా ఏం చేయాలో, ఏం చేయకూడదో చెప్పబోమని తెలిపింది. ఈ వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఇసిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి కృష్ణమోహన్ బుధవారం ఆదేశించారు. ఎన్నికలయ్యే వరకు వలంటీర్లు చేసిన రాజీనామాలను ఆమోదించరాదంటూ భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఇసి తరపున సీనియర్ న్యాయవాది దేశాయ్ అవినాష్ వాదిస్తూ, మార్చి 18 నుంచి ఈ నెల 22 వరకు 62,571 మంది వలంటీర్లు రాజీనామా చేశారని చెప్పారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘన అభియోగాలపై 929 మందిని తొలగించామన్నారు. రాజీనామాను ఆమోదించకుండా నిర్ణయం తీసుకోలేమన్నారు. విచారణ 2 వారాలకు వాయిదా పడింది.

భారత ఎన్నికల సంఘం
Election Commission of India

चुनाव का पर्व
DESH KA GARV
LOK SABHA ELECTION 2024

అవగాహన కలిగిన ఓటరు గా ఉన్నారా?

మీ నియోజకవర్గంలోని ప్రతి అభ్యర్థి వివరాలను తనిఖీ చేయడానికి Know Your Candidate(KYC) యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోండి.

అవగాహన కలిగిన ఓటరుగా ఉండండి.

'My Vote, My Duty' చిత్రాన్ని చూడటానికి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చెయ్యండి.

CBC 52101/13/0011/2425

లాగ్ ఆన్ టు: elections24.eci.gov.in

Android iOS

వెంటనే KYC App ను స్కాన్ చేసి డౌన్లోడ్ చేసుకోండి!

1950

ఓటర్ల జాబితాలో మీ పేరును తనిఖీ చేయడానికి మరియు మీ నియోజకవర్గంలో పోలింగ్ తేదీని తెలుసుకోవడానికి QR కోడ్ ను స్కాన్ చేయండి.

#IVoteForSure | #MeraVoteDeshKeLiye

ఎన్నికల నిబంధనావళిని ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

- వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్నికల నిబంధనావళిని ఉల్లంఘిస్తున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు, గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్ నారాయణమూర్తి, లీగల్‌సెల్ నాయకులు శ్రీనివాసరెడ్డి, నాయకులు విల్సన్‌బాబు, పానుగంటి చైతన్యతో కలిసి సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాకు బుధవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో టిడిపి యథేచ్ఛగా ఎన్నికల నిబంధనావళిని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎన్ఆర్ఐ విభాగం డబ్బుతో ఓటర్లను కొనుగోలు చేసేందుకు రూ.2 వేల కోట్లను డంప్ చేసిందని తమకు సమాచారం వుందని పేర్కొన్నారు. పవన్‌కల్యాణ్ నామినేషన్ సందర్భంగా జాతీయ పతాకాన్ని అవమానించారని వివరించారు.

చీఫ్ జస్టిస్ ఎదుటకు సునీత పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

సిబిఐ ప్రత్యేక కోర్టులో పెండింగ్‌లో ఉన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి మాట్లాడవద్దంటూ కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను నర్రెడ్డి సునీత, టిడిపి నేత బిటెక్ రవి (రవీంద్రనాథ్ రెడ్డి) దాఖలు చేసిన పిటిషన్ల విచారణ నుంచి జస్టిస్ ఎవి శేషసాయి, జస్టిస్ న్యాపతి విజయ్ తప్పుకున్నారు. ఈ వ్యాజ్యాలను చీఫ్ జస్టిస్ ఎదుట ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

గ్లాసు గుర్తును జనసేన అభ్యర్థులకే కేటాయించాలి

- ఇసికి టిడిపి విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల్లో గ్లాసు గుర్తును జనసేన పార్టీకే కేటాయించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాను టిడిపి నేతలు కలిసి విజ్ఞప్తి చేశారు. ఇతర పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు గ్లాసు గుర్తు కేటాయించొద్దని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోష్న, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రామ్‌ప్రసాద్ బుధవారం సచివాలయంలో ఎంకె మీనాను కలిసి వినతిపత్రం అందించారు. 2019 ఎన్నికల్లో జనసేనకు రాష్ట్ర ఎన్నికల సంఘం గ్లాసు గుర్తును కేటాయించిందని తెలిపారు. ఒక పార్టీకి కేటాయించిన గుర్తును మరొకరికి కేటాయించొద్దని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చిందని అన్నారు.

టిడిపిలోకి పలువురు

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో పలువురు ఆ పార్టీలో చేరారు. రాజమహేంద్రవరానికి చెందిన బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఛైర్మన్ విఎఆర్‌కె ప్రసాద్ టిడిపి కండువా కప్పుకున్నారు. ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు పల్లపు శివరామకృష్ణ, మధు తదితరులకు లోకేష్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసొచ్చే వారందరికీ టిడిపి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు.

పోసానికి మతి భ్రమించింది

- తమ్మిరెడ్డి శివశంకర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోసాని మురళీకృష్ణకు మతిభ్రమించి జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ విమర్శించారు. మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పోసాని, పేర్ని నాని, కొడాలి నాని, రోజా, అంబటి రాంబాబు లాంటి వైసిపి నేతలు మాట్లాడుతున్న భాష సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. సినీనటుడు చిరంజీవి గురించి మాట్లాడే అర్హత పోసానికి లేదన్నారు. పోసాని ప్యాకేజీ తీసుకుని ఎవరి దగ్గరో మెప్పు పొందేందుకు మాట్లాడవద్దని శివశంకర్ పేర్కొన్నారు.

మతం పేరుతో బిజెపి చిచ్చు

(మొదటిపేజీ తరువాయి)

పాదయాత్రలు చేసిన వారు, గొడ్డలి వేటుకు బలైన వారూ గుర్తు లేరని పేర్కొన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పిన జగన్ ఆ మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు గడిచినా నేటికీ ప్రత్యేక హోదా సాధించలేకపోవడం పాలకుల నిర్లక్ష్యమేనని విమర్శించారు. హోదాను సాధించేందుకే తాను కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు. ఇదే లక్ష్యంతో పనిచేస్తానని వివరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో రైతులకు పలు సబ్సిడీ పథకాలు అందాయని, నేడు వ్యవసాయం చేయలేక అప్పుల ఊబిలో రైతులు కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిజెపి లాంటి నియంతత్వ, మతతత్వ పార్టీ మరొక్కసారి అధికారంలోకి వస్తే రాబోయే రోజుల్లో భారతదేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, పెడన, పామర్రు కాంగ్రెస్ అభ్యర్థులు సొంటి నాగరాజు, డివై.దాస్, సిపిఎం కృష్ణాజిల్లా నాయకులు బూర సుబ్రహ్మణ్యం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మూసివేసిన పేపర్‌మిల్లు గేట్లు



A.P.P.Mills Chaitanya Karmika Sangham (CKS), 11) APPM Samaikya Karmika Sangam (SKS) along with Contract Workmen, indulging in forcible stopping of various jobs like plant operations works, plant maintenance works, raw material and other input handling, loading, transportation, dispatch and other activities being done by the regular workmen and contract workmen engaged by various contractors, continued threat of intimidation, coercion to the non-striking regular workmen and contract labour resulting in total stoppage of production since "B" shift of 2nd April 2024 from 2.00 PM onwards, despite repeated appeals and persuasions by management representatives. The Management under the prevailing conditions & continued stoppage of plant operations, hereby declare Lock-out in the Mills w.e.f. 24.04.2024 from B - Shift i.e., 03.00 PM onwards excepting the essential services and support / allied services (as per the list at Annexure-II) and also Works Office, Industrial Relations, Welfare i.e., Township Maintenance & Sanitation, Transport, Sewerage Treatment Plant, OHC Medical Centre and Security & Fire Fighting departments.

The other reasons besides the above which compelled the management to effect this lock-out is at Annexure-I.

The Lock-out being declared under Section - 24 (3) of the Industrial Disputes Act, 1947 is in consequence to continuing illegal strike resorted to by regular workmen and contract workmen led and instigated by the above said unions and Contract Workmen under compelling circumstances.

Contd.. page..2

ANDHRA PAPER LIMITED
(Corporate Identity Number: L21010AP1964PLC001008)
Regd. Office: Rajamahendravaram – 533 105, East Godavari District, India. Tel: +91-883-2471831
Corp. Office: 31, Chowringhee Road, Park Street, Kolkata – 700 016, India.
Website: www.andhrapaper.com; Email: info@andhrapaper.com
An ISO 9001:2015, ISO 14001:2015, ISO 45001:2018 Certified Company

పేపర్‌మిల్లు గేటుకు అంటించిన లాకౌట్ నోటీసు

గేట్లు మూసివేయడంతో రోడ్డుపైనే నిల్చున్న కార్మికులు

ఎపి పేపర్ మిల్లు లాకౌట్

- బి-షిఫ్ట్ నుంచి కార్యకలాపాలు నిలిపివేత
- భారీగా పోలీసుల మోహరింపు
- ఆందోళనలో కార్మికులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఎపి పేపర్ మిల్లు బుధవారం లాకౌట్ ప్రకటించింది. బి-షిఫ్ట్ నుంచి కార్యకలాపాలు నిలిపివేస్తున్నట్లు నోటీసు బోర్డులో ఓ లేఖ ఉంచింది. ఈ నేపథ్యంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పేపరు మిల్లు వద్దకు చేరుకున్నారు. అప్పటికే పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. గేటు వద్ద నుంచి వెళ్లిపోవాల్సిందిగా కార్మికులకు హుకుం జారీ చేశారు. దీంతో కార్మికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వేతన ఒప్పందం చేయాలని ఈ నెల రెండు నుంచి పేపరు మిల్లులోని 11 కార్మిక సంఘాలు శాంతియుతంగా సమ్మెను ప్రారంభించాయి. కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఈ నెల 12న సమావేశానికి పిలిచినప్పటికీ యాజమాన్యం గైర్హాజరైంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ కె.మాధవీలతను కార్మికులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎపి పేపర్ మిల్లు యాజమాన్యం 2017లో చివరిసారిగా వేతన ఒప్పందం చేసిందని ఆమెకు వివరించారు. ఈ నెల 20న నో వర్క్- నో పేను యాజమాన్యం ప్రకటించింది. తాజాగా లాకౌట్‌ను ప్రకటించింది. ఆంధ్రా పేపర్ మిల్లులో 700 మంది పర్మినెంట్ కార్మికులు, 1300 మంది కాంట్రాక్టు కార్మికులు (కార్డ్ హోల్డర్స్) మరో 1000 మంది కార్డ్ లేని కాంట్రాక్టు కార్మికులు మొత్తంగా సుమారుగా మూడువేల మంది వరకూ పనిచేస్తున్నారు. యాజమాన్య నిరంకుశ వైఖరి కారణంగా వీరి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

అక్రమంగా లాకౌట్ ప్రకటించారు

మధ్యాహ్నం 12 గంటల వరకూ యాజమాన్యంతో చర్చలు జరిగాయి. మరోసారి సమావేశం అవుదామని చెప్పి, మూడుగంటల ప్రాంతంలో లాకౌట్ ప్రకటించింది. వేతన ఒప్పందం అమలు చేయని కారణంగా మిల్లులోని 11 కార్మిక సంఘాలు ఐక్యంగా ఫిబ్రవరి 26న సమ్మె నోటీసు అందించాం. యాజమాన్యం స్పందించకపోవడంతో సమ్మెకు దిగాం.

\- ఎస్ వెంకటేశ్వర్లు, సిఐటియు అధ్యక్షులు పేపరు మిల్లు కార్మికుల యూనియన్

చట్ట వ్యతిరేకం

ఎపి పేపరు మిల్లు ప్రకటించిన లాకౌట్ చట్టవ్యతిరేకం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. 22 రోజులుగా కార్మికులు ఆందోళనలు చేస్తున్నారు. అనేక పర్యాయాలు ఉన్నతాధికారులు చర్చలకు పిలిచినా యాజమాన్యం హాజరుకాలేదు. నేడు హాజరైనప్పటికీ పరిష్కార మార్గం చూపలేదు. తక్షణమే అక్రమ లాకౌట్ ఎత్తివేయాలి. చట్టబద్ధమైన సమ్మెను పరిష్కరించాలి.

\- టి. అరుణ్ సిపిఎం జిల్లా కార్యదర్శి

నేడు ఉన్నతాధికారులతో సమావేశం

పేపరు మిల్లు యాజమాన్యం లాకౌట్ ప్రకటించినట్లు మా దృష్టికి వచ్చింది. ఉన్నతాధికారులకు తెలియజేశాం. కలెక్టర్, కార్మికశాఖ జాయింట్ కమిషనర్ సమక్షంలో గురువారం కలెక్టరేట్‌లో సమావేశం జరగనుంది. ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని యాజమాన్యానికి తెలియజేశాం.

\- వల్లి, కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ తూర్పుగోదావరి జిల్లా

తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక ఫలితాలను బుధవారం హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డులో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు. ఈ ఫలితాల్లో అమ్మాయిలే హవా కొనసాగించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4,78,723 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 2,87,261 (60.01 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 48,310 మంది పరీక్ష రాస్తే, 24,432 (50.57 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 5,02,280 మంది పరీక్షలకు హాజరు కాగా, 3,22,432 (64.19 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ జనరల్ విభాగంలో 42,723 మంది పరీక్షలు రాయగా, వారిలో 27,287 (63.86 శాతం) మంది విద్యార్థులు పాసయ్యారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి ప్రారంభంకానున్నాయి. జూన్ ఒకటో తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సిఒఇ జయప్రదబాయి, జెడి వై శ్రీనివాస్, సిజిజి డైరెక్టర్ జనరల్ రాజేంద్ర నిమ్జే తదితరులు పాల్గొన్నారు.

నేడు 54 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు

154 మండలాల్లో వడగాడ్పులు • విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా గురువారం 54 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 154 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. తీవ్ర వడగాడ్పులు వీచే మండలాల్లో శ్రీకాకుళం 13, విజయనగరం 23, పార్వతీపురం మన్యం 12, అల్లూరి సీతారామరాజు 2, అనకాపల్లి 3, విశాఖలోని పద్మనాభం మండలాలు ఉన్నాయి. వడగాడ్పులు వీచే మండలాల్లో శ్రీకాకుళం 15, విజయనగరం 4, పార్వతీపురం మన్యం 3, అల్లూరి సీతారామరాజు 12, విశాఖపట్నం 3, అనకాపల్లి 15, కాకినాడ 17, అంబేద్కర్ కోనసీమ 9, తూర్పుగోదావరి 19, పశ్చిమ గోదావరి 4, ఏలూరు 14, కృష్ణా 9, ఎన్‌టిఆర్ 5, గుంటూరు 14, పల్నాడు 5, బాపట్ల 1, ప్రకాశం 1, తిరుపతి 3, నెల్లూరు జిల్లా మనుబోలు మండలాలు ఉన్నాయి. ఈ నెల 24న విజయనగరం జిల్లా తుమ్మికాపల్లిలో 45 డిగ్రీలు, వైఎస్ఆర్ జిల్లా బలపనూరులో 44.9, ప్రకాశం జిల్లా దొనకొండలో 44.3, నంద్యాల జిల్లా మహానందిలో 44.2, అనకాపల్లి జిల్లా రావికమతంలో 44.1, ఎన్‌టిఆర్ జిల్లా కంభంపాడు, పల్నాడు జిల్లా రావిపాడులో 44 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మరో 69 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 105 మండలాల్లో వడగాడ్పులు వీచినట్లు పేర్కొన్నారు.

బిజెపిని ఓడించకపోతే ప్రజాస్వామ్య మనుగడ కష్టం

ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

నియంతృత్వ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, లేదంటే దేశం ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతుందని ప్రముఖ రాజకీయ, సామాజిక, ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ అన్నారు. బిజెపిని ఓడించకపోతే ప్రజాస్వామ్య మనుగడ కష్టమని తెలిపారు. 'సంక్షోభంలో రాజ్యాంగం- ఆర్థిక, రాజకీయ మూలాలు' అనే అంశంపై రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరంలోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో బుధవారం సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ..దేశంలో ఒకవైపు నిరుద్యోగం గణనీయంగా పెరిగిపోయిందని, 87.83 శాతం మంది నిరుద్యోగులు ఉన్నారని చెప్పారు. నిరుద్యోగిత ఈ స్థాయిలో ఉండడం దేశ భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ఇటువంటి నిస్సహాయ పరిస్థితుల్లో దేశంలోని యువత రష్యా, ఉక్రెయిన్ వంటి దేశాలకు కిరాయి సైనికులుగా వెళ్లి ప్రమాదంలో పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను శాస్త్రీయంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం మూఢ నమ్మకాల వైపు తీసుకువెళ్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న ప్రధాని మోడీ నేడు నిరుద్యోగ సమస్యపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ప్రజల వద్ద కేవలం 40 శాతం మాత్రమే సంపద ఉంటే ప్రపంచంలో భారతదేశం ఐదో ఆర్థిక వ్యవస్థ ఎలా అవుతుందని ప్రశ్నించారు. నిత్యావసర ధరల పెరుగుదల, ఆకలి సూచికలో దేశం 120 స్థానాల్లో ఉందన్నారు. ప్రతి సంవత్సరం భారతదేశ పౌరసత్వం వదులుకొని విదేశాలకు వెళ్లిపోతున్న వారి సంఖ్య పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 2022లో భారతదేశం నుంచి రెండు లక్షల ఇరవై రెండు వేల మంది విదేశాలకు వెళ్లిపోయారని వివరించారు. ఎటువంటి చర్చా లేకుండా పార్లమెంట్‌లో మూడు వ్యవసాయ వ్యతిరేక చట్టాలను ప్రవేశపెట్టడం అన్నదాతలను ఆందోళనకు గురిచేసిందని, తాజాగా ఉపాధి హామీ చట్టాన్ని కూడా నీరుగారుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ యూనియన్ నాయకులు దిగుబడి రాజగోపాల్, కామన మునిస్వామి, దళిత ఐక్యవేదిక నాయకులు గంటా సుందర్‌కుమార్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ కరీముల్లా బాష తదితరులు పాల్గొన్నారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న పరకాల ప్రభాకర్

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతల అరెస్టు

రాజనాథ్‌సింగ్‌ను అడ్డుకుంటారన్న కారణంతో నిర్బంధానికి దిగిన ప్రభుత్వం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కూర్మన్నపాలెం కూడలిలో 1168 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలపై ప్రభుత్వం అరెస్టులకు దిగింది. బుధవారం అనకాపల్లిలో బిజెపి ఎన్నికల సభలో పాల్గొనేందుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ వస్తున్న దృష్ట్యా ఆయనను అడ్డుకుంటారన్న అనుమానంతో పోలీసులు అరెస్టుల పర్వం కొనసాగించారు. 11 మందిని అరెస్టు చేసి గాజువాక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎప్పటిలాగే బుధవారమూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు దీక్షల్లో కూర్చున్నారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో పోలీసులు దీక్షా శిబిరాన్ని చుట్టుముట్టారు. పోరాట కమిటీ నాయకులు చెబుతున్నది వినకుండా పోలీసు వాహనాలు ఎక్కించి గాజువాక స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ పోరాట కమిటీ నేతలు యు.రామస్వామి, ఎం రాజశేఖర్, రామకృష్ణ, శ్రీనివాసరాజు తదితరులు నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు యు.రామస్వామి మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఇప్పటికే స్టీల్‌ప్లాంట్ గడ్డు పరిస్థితుల్లో ఉందని తెలిపారు. గంగవరం పోర్టులో సుమారు రూ.వెయ్యి కోట్ల విలువైన మూడు లక్షల 33 వేల టన్నుల కోకింగ్ కోల్ నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం బొగ్గు వాడటం వల్ల బ్లాస్ట్ ఫర్నేస్ సర్వనాశనమైందని తెలిపారు. పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షిస్తామని చెబుతున్న రాజకీయ నేతల మాటలు బూటకమని అన్నారు. కర్మాగారాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని వివరించారు. బిజెపి నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో కార్మికులు లేరని, వచ్చే ఎన్నికల్లో బిజెపికి ఓటమి తప్పదని అన్నారు.

గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

అరెస్టులను ఖండిస్తూ నిరసనలు

పోరాట కమిటీ నాయకుల అరెస్టులను ఖండిస్తూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రధాన ద్వారం వద్ద పోరాట కమిటీ, అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఖండిస్తూ పెద్దపెట్టున నినదించారు. అక్రమ అరెస్టులను సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి, ఆ పార్టీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు ఓ ప్రకటనలో ఖండించారు. బిజెపితో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం అంటకాగుతూ ఉక్కు పోరాట నాయకులపై పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించడం దుర్మార్గమని పేర్కొన్నారు.

సభలో మాట్లాడుతున్న రాజ్‌నాథ్‌సింగ్

ఎన్‌డిఎ కూటమి అధికారంలోకొస్తే జగన్ జైలుకే..

- అనకాపల్లి 'కూటమి' సభలో రాజ్‌నాథ్‌సింగ్

ప్రజాశక్తి - అనకాపల్లి

భూ మాఫియా, ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, లిక్కర్ మాఫియాలో ఆరితేరిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం మళ్లా అధికారంలోకి వస్తే జైలుకు పంపిస్తామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. బిజెపి, టిడిపి, జనసేన కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం అనకాపల్లి పట్టణంలో ర్యాలీ, నెహ్రూచౌక్ జంక్షన్‌లో బహిరంగ సభ జరిగింది. ఈ సభలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. 2027కి ప్రపంచ దేశాల్లో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను నిలపడమే ఎన్‌డిఎ కూటమి లక్ష్యమన్నారు. దేశ స్థూల ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం రూ.58 వేల కోట్లు ఇచ్చి 3,506 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాలు చేపట్టిందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 21.32 లక్షల ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం కేవలం రెండున్నర లక్షల ఇళ్లు మాత్రమే నిర్మించిందని తెలిపారు. జలజీవన్ మిషన్ కింద కేంద్రం రూ.14 వేల 334 కోట్లు నిధులు ఇస్తే కేవలం రూ.1,051 కోట్లు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన సొమ్మును వృథా చేసిందన్నారు. సభలో బిజెపి అనకాపల్లి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్, జనసేన అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, టిడిపి నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తుది జాబితా విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో, మార్కాపురం (ప్రకాశం జిల్లా)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసే మూడు లోక్‌సభ, పది శాసనసభ అభ్యర్థుల తుది జాబితాను బుధవారం ఎపిసిసి జనరల్ సెక్రటరీ విడుదల చేశారు. తుది జాబితాలో ప్రకటించిన మూడు ఎంపి స్థానాల్లో నరసాపురం నుంచి కొర్లపాటి బ్రహ్మానందరావు (కెబిఆర్ నాయుడు), రాజంపేట నుంచి ఎస్ బషీద్, చిత్తూరు (ఎస్‌సి) నుంచి ఎం జగపతిని ఎంపి అభ్యర్థులుగా ఆ పార్టీ ప్రకటించింది. శాసనసభ స్థానాలకు సంబంధించి చీపురుపల్లి ఇప్పటికే ప్రకటించిన అభ్యర్థి తుమ్మగంటి సూరి నాయుడు స్థానంలో ఆదినారాయణ జమ్ము, శృంగవరపుకోట నుంచి జి తిరుపతి, విజయవాడ తూర్పు నుంచి సుంకర పద్మశ్రీ స్థానంలో పొనుగుపాటి నాంచారయ్య, తెనాలి నుంచి ఎస్ బషీద్ స్థానంలో చందు సాంబశివుడు, బాపట్ల నుంచి గంటా అంజిబాబు, సత్తెనపల్లి నుంచి చంద్రపాల్ చుక్కా, కొండపి (ఎస్‌సి) నుంచి శ్రీపతి సతీష్‌కు బదులు పసుమర్తి సుధాకర్, మార్కాపురంలో షేక్ సైదా స్థానంలో సయ్యద్ జావీద్ అన్వర్, కర్నూలు నుంచి షేక్ జిలానీ బాషా, ఎమ్మిగనూరు నుంచి మరుముల్ల కాశీంవలి, మంత్రాలయం నుంచి పిఎస్ మురళీకృష్ణరాజును అభ్యర్థులుగా ప్రకటించారు.

కాంగ్రెస్ మార్కాపురం అభ్యర్థి మార్పు ఎస్‌కె సైదా స్థానంలో సయ్యద్ జావిద్ అన్వర్

ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థిని కాంగ్రెస్ అధిష్టానం మార్చింది. తొలుత నియోజకవర్గం అభ్యర్థిగా ఎస్‌కె సైదాను ప్రకటించింది. ఆయన ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై నామినేషన్ కూడా దాఖలు చేశారు. అకస్మాత్తుగా కాంగ్రెస్ అధిష్టానం ఆయనను తొలగించింది. ఆయన స్థానంలో సయ్యద్ జావిద్ అన్వర్ పేరును ప్రకటించింది. కాంగ్రెస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి నుంచి బుధవారం ఆయన బిఫారమ్ అందుకున్నారు. ఈ మేరకు ఈదా సుధాకర్‌రెడ్డి వెల్లడించారు.

చిరంజీవిని విమర్శించినట్లు దుష్ప్రచారం: సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చిరంజీవిపై ఎలాంటి విమర్శలు చేయకున్నా.. చేసినట్లు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నిందలు వేస్తున్నారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 2014 నుంచి 2019 వరకు ప్రజలు ఇబ్బంది పడిన చంద్రబాబు చీకటి పాలనను ఎవరూ మర్చిపోలేదని, ఎన్నికలు వున్నాయని ఆయన చెప్పే అబద్ధాలను కూడా ఎవరూ నమ్మరని అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడారు. 2014 ఎన్నికలకు ముందు ఇదే బిజెపి, జనసేనతో జతకట్టిన బాబు మేనిఫెస్టోను పూర్తిగా పక్కన పెట్టేశారని విమర్శించారు. చంద్రబాబును, పవన్‌కల్యాణ్‌ను ప్రజలు నమ్మడం లేదనే చిరంజీవిని వివాదంలోకి లాగుతున్నారని అన్నారు. జగన్ కుటుంబం గురించి మాట్లాడే చంద్రబాబు తన చెల్లెళ్లకు, సొంత తమ్ముడు రామ్మూర్తినాయుడుకు ఏం చేశారో చెప్పాలన్నారు. ఎన్నికల్లో గెలవలేమని చివరకు ఎన్నికల కమిషన్‌ను కూడా బ్లాక్‌మెయిల్ చేసి అధికారులపై ఒత్తిళ్లు పెంచుతున్నారని విమర్శించారు.

'ఎన్నికల నిబంధనలు పాటించడం లేదు'

ఎన్నికల నిబంధనలను చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పాటించడం లేదని వైసిపి గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి హయాంలోనే కాపులకు ఎక్కువ మేలు జరిగిందని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు అన్నారు. డ్వాక్రాల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని మహిళా కమిషన్ మాజీ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ విమర్శించారు. కూటమిది కుమ్మక్కు రాజకీయం అని పోతిన మహేష్ ఆరోపించారు.

సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పారు. టిడిపి చేపట్టిన ప్రజాగళం యాత్ర విజయనగరం జిల్లాలో బుధవారం ముగిసింది. చివరి రోజు డెంకాడ మండలం సింగవరం, విజయనగరం కలెక్టరేట్ వద్ద జరిగిన సభల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రసంగించారు. చంద్రబాబు మాట్లాడుతూ తాము అధికారంలోకొస్తే 2025 నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి చేసి స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. జగన్‌కు చేతనైతే రాష్ట్రంలో సంపద సృష్టించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కొండలను మింగేసిన అనకొండ అని విమర్శించారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ జగన్‌కు ఒక వింత వ్యాధి ఉందని, ఎవరు నవ్వినా జీర్ణించుకోలేరని విమర్శించారు. యువత భవిష్యత్తు కోసమే పొత్తు పెట్టుకున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నెల్లిమర్ల జ్యూట్‌మిల్లును తెరిపిస్తామని, ప్రతి చేతికీ పని ఉండేలా ప్రణాళికలు రచిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజు, మాజీ మంత్రి పడాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో మహిళల ఆశలు తలకిందులు : చంద్రబాబు

వైసిపి ఐదేళ్ల పాలనలో మహిళల ఆశలు తలకిందులయ్యాయని చంద్రబాబు విమర్శించారు. అమలు కాని హామీలతో నమ్మించి నట్టేట ముంచిన జగన్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. శ్రీకాకుళంలో ప్రజాగళం మహిళా సదస్సులో ఆయన మాట్లాడుతూ సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి మిగతా మహిళలకేం చేస్తారని జగన్ ఉద్దేశించి అన్నారు. ఐదేళ్ల పాలనలో సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని చెప్పి నాసిరకం మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేశానని, దాని ఫలితాలు ఇప్పుడు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇంటి ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టే ప్రతి మహిళకు మేలు చేకూర్చేలా సూపర్ సిక్స్ పథకాలు రూపొందించామని, టిడిపి ప్రభుత్వం వస్తే వాటిని పక్కాగా అమలు చేస్తామన్నారు. ఓ వివాహిత వేదిక పైకి వచ్చి తన కుమార్తెకు నామకరణం చేయాలని చంద్రబాబును కోరగా, ఆయన పునర్విక అని పేరు పెట్టారు.

మోసపు వాగ్దానాలు చేయను

(మొదటిపేజీ తరువాయి)

చేయలేదని వివరించారు. రైతు, పొదుపు సంఘాలకు రుణమాఫీ చేస్తానని చెప్పి మోసగించారని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు రూ.25 వేల డిపాజిట్ చేస్తామని చెప్పారని, ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతి కింద రూ.రెండు వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి మళ్లీ ఇప్పుడు సూపర్ సిక్స్, సెవన్ అంటూ ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. తాము మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా చూస్తామని తెలిపారు. టిడిపి చంద్రబాబు తన మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేశారని, 14 ఏళ్లు సిఎంగా చేసిన చంద్రబాబుకు చెప్పుకోవడానికి ఒక్క మంచి పనీ లేదని విమర్శించారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. నగదు బదిలీ పథకం కింద రూ.2.70 లక్షల కోట్లు పేదలకు అందించామని తెలిపారు. కరోనా కష్టకాలంలోనూ ఆర్థిక ఇబ్బందులను సాకు చూపకుండా బటన్‌లు నొక్కి పేదలకు సాయం చేశామన్నారు. రైతులకు, కార్మికులకు, పేద కుటుంబాలకు, సామాజిక తరగతులకు మంచి చేయగలుగుతుందనే విశ్వాసాన్ని తమ ప్రభుత్వం కలిగించిందని పేర్కొన్నారు. వలంటీర్లు మళ్లీ ఇంటింటికీ రావాలన్నా, పథకాలు కొనసాగాలన్నా తమను ఆదరించాలని కోరారు. చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపు పలికినట్లేనన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు కేవలం ఎంపీ, ఎమ్మెల్యేలను ఎన్నుకోవడం కోసమే కాదని, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేవని పేర్కొన్నారు. ఎన్నికల్లో మోసం చేసి కుట్రలు, కుతంత్రాలతో గెలవాలనుకునే చంద్రబాబుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసగించడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. ఎన్నికల్లో మూడు పార్టీల కూటమి మోసాలకు చెంప చెల్లుమనేలా సమాధానం చెప్పాలని కోరారు. ఈ సభలో వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

స్తంభించిన ట్రాఫిక్

సిఎం సభాస్థలి జాతీయ రహదారిని ఆనుకుని ఉండడంతో హైవేపై పలుమార్లు ట్రాఫిక్ స్తంభించింది. సమావేశం ప్రారంభం, ముగింపు సందర్భంలో జనాలు ఒక్కసారిగా రహదారిపైకి రావడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సిద్ధం సభలకు ఆర్‌టిసి బస్సులను తరలించడంతో గ్రామీణ ప్రాంత రూటు బస్సులు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లు వంటి ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించారు.

వైసిపిలోకి మాజీ ఎమ్మెల్యే కొర్ల భారతి

టెక్కలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొర్ల భారతి, ఆమె కుమార్తె శిరీష వైసిపిలో చేరారు. ముఖ్యమంత్రి జగన్ వైసిపి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కొర్ల భారతి భర్త కీర్తిశేషులు కొర్ల రేవతీపతి గతంలో రెండుసార్లు టెక్కలి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రేవతీపతి మృతి తరువాత టెక్కలి ఉప ఎన్నికల్లో భారతి అప్పట్లో విజయం సాధించారు.

బొబ్బిలిలో బిజెపికి షాక్! : వైసిపిలో చేరిన మాజీ మంత్రి పెద్దింటి

విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గంలో బిజెపికి గట్టి షాక్ తగిలింది. మాజీ మంత్రి పెద్దింటి జగన్‌మోహనరావు బిజెపిని వీడి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసిపిలో చేరారు.

యూనిట్ రూ.7.45

- అధిక ధరకు ప్రైవేట్ నుంచి కొనుగోలు
- భవిష్యత్తులో ట్రూఅప్ భారాలే?

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ డిమాండ్ 245 మిలియన్ యూనిట్లు (ఎంయు) దాటింది. ఈ డిమాండ్‌ను తీర్చేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి అధిక ధరకు కొనుగోలు చేస్తున్నాయి. సరాసరి యూనిట్ ధర రూ.7.45లతో స్వల్పకాలిక ఒప్పందం పేరుతో రోజుకు సుమారు రూ.23 కోట్లు కొనుగోలుకు వెచ్చిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) అనుమతినిచ్చిన దానికంటే రూ.3 ఇది అదనం. ప్రస్తుతానికి అవసరమైన డిమాండ్ తీరుస్తున్నా.. తరువాత సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో పంపిణీ సంస్థలు భారాలు మోపడం ఖాయం. మేలో ఎండల తీవ్రత మరింత పెరిగి రాష్ట్ర డిమాండ్ 250 ఎంయులు దాటే అవకాశం ఉండటంతో ఈ ధర మరింత పెరిగే అవకాశం ఉంది. డిమాండ్‌కు తగ్గట్టుగా పంపిణీ సంస్థలు తగిన కార్యాచరణను రూపొందించలేదు. రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లకు బొగ్గు కొరతను అధిగమించడంలో విద్యుత్ సంస్థలు విఫలమవుతున్నాయి. ఉన్న అరకొర బొగ్గుతోనే నెట్టుకొస్తున్న థర్మల్ ప్లాంట్లు అనుకున్నంత విద్యుత్ ఉత్పత్తిని సాధించలేకపోతున్నాయి. ప్లాంట్ లోడ్ ఫాక్టర్ 85 శాతం ఉండాల్సింది, రాష్ట్రంలో మూడు జెన్‌కో ప్లాంట్లు కలిపి 68 శాతం మాత్రమే నమోదవుతుంది. అనుకున్న మేర ఉత్పత్తి రాకపోవడంతో మార్కెట్ నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తున్నాయి. రోజుకు సరాసరి 40 ఎంయులకు పైగా రూ.23 కోట్లతో పంపిణీ సంస్థలు కొంటున్నాయి. రాష్ట్ర జెన్‌కో ఉత్పత్తి సంస్థల నుంచి 99 ఎంయులు, కేంద్ర విద్యుత్ సంస్థల నుంచి 35 ఎంయులు, పవన విద్యుత్ 15 ఎంయులు, సోలార్ నుంచి 22 ఎంయులు, ఒప్పంద సంస్థల నుంచి 33 ఎంయు, స్వల్పకాలిక ఒప్పందాల ద్వారా 42 ఎంయుల చొప్పున విద్యుత్ అందుతోంది. మంగళవారం నాడు యూనిట్ రూ.7.430 చొప్పున 43.694 ఎంయులను రూ.28.897 కోట్లు పెట్టి పంపిణీ సంస్థలు కొనుగోలు చేశాయి.

థర్మల్ ప్లాంట్లకు బొగ్గు కొరత

రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు కొరత వేధిస్తూనే ఉంది. ప్లాంట్లకు ఒక్కరోజు బొగ్గు ఆగినా అందులో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉండగా, రాష్ట్రంలో ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొంది. కనీసం 15 రోజులకు 10,73,835 మెట్రిక్ టన్ను(ఎం.టి)ల బొగ్గు నిల్వలు ఉండాల్సి ఉండగా దానిలో కేవలం 7 శాతం బొగ్గు మాత్రమే మంగళవారం నాటికి ఉంది. దేశంలోనే అత్యంత తక్కువ బొగ్గు కలిగిన ప్లాంట్లు ఉన్న విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఎపి జెన్‌కో నిలిచింది.

రాష్ట్రంలో జెన్‌కో ఆధ్వర్యంలో మూడు థర్మల్ ప్లాంట్లకు రోజుకు 71,100 ఎం.టిల బొగ్గు అవసరం. ప్రస్తుతం మూడు ప్లాంట్లలో విజయవాడ ప్లాంట్‌కు 2.5 రోజులకు, రాయలసీమ ప్లాంట్‌కు 3.6 రోజులు, కృష్ణపట్నం ప్లాంట్‌కు 4.7 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయి.

మోడీపై కేసు నమోదు చేస్తాం : ఢిల్లీ సిపి

న్యూఢిల్లీ: ముస్లింలపై విద్వేషపూరిత ప్రసంగం చేసినందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కేసు నమోదు చేస్తామని ఢిల్లీ సిటీ పోలీస్ కమిషనర్ తెలిపారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందకరత్ ఫిర్యాదుపై కమిషనర్ స్పందిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. పోలీస్ కమిషనర్ పుష్పిందర్ గ్రేవాల్ వద్దకు నేరుగా వచ్చి బృందకరత్ ఈ ఫిర్యాదు చేశారు. న్యాయ సలహా తీసుకున్న తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయాలా? వద్దా? అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

హైకోర్టు తీర్పుపై సుప్రీంకు పశ్చిమ బెంగాల్

న్యూఢిల్లీ : రాష్ట్రంలో 25,700కు పైగా ఉద్యోగ నియామకాలను రద్దు చేస్తూ కోల్‌కత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం బుధవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఏకపక్షంగా ఈ తీర్పు ఇచ్చిందని పిటిషన్‌లో ప్రభుత్వం ఆరోపించింది. 'రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సమయం ఇవ్వకుండా.. తక్షణం అమలుతో బోధన, బోధనేతర సిబ్బందిని హైకోర్టు విధుల నుంచి తొలగించింది' అని పిటిషన్‌లో తెలిపింది.

సిఎంపై రాయి దాడి కేసులో
నిందితుడికి 3 రోజుల కస్టడీ

ప్రజాశక్తి-విజయవాడ

ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాయి దాడి కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న సతీష్‌ను మూడు రోజులపాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ విజయవాడ కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ నెల 27 వరకు సతీష్ పోలీసుల కస్టడీలో ఉండనున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. సిఎం జగన్‌పై దాడి కేసులో ఎ-1గా ఉన్న సతీష్‌ను న్యాయవాది సమక్షంలోనే విచారించాలని.. నిందితుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించొద్దని ఆదేశించింది. నిందితుడిని విచారించిన అంశాలను కోర్టు ముందుంచాలని తెలిపింది.

ఐఎఎస్ గుల్జార్‌పై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి (ఇప్పుడు కేంద్ర సర్వీస్‌లో ఉన్నారు) ఎన్ గుల్జార్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయ వ్యవస్థ పట్ల కనీస గౌరవం లేకుండా ఉన్నారని ఆగ్రహించింది. కోర్టు ఉత్తర్వులను కావాలని ఉల్లంఘించారని తప్పుపట్టింది. కోర్టు తీసుకునే ధిక్కార చర్యలకు గుల్జార్ అర్హులని అభిప్రాయపడింది. ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత కోల్పోయారని, ఉద్యోగం నుంచి తొలగించాలని ఎందుకు ఆదేశించకూడదో చెప్పాలని పేర్కొంది. ఎందుకు ప్రాసిక్యూట్ చేయకూడదో వివరించాలని ఆయనను ఆదేశించింది. షోకాజ్ నోటీసులకు రెండు వారాల్లో జవాబు చెప్పాలని పేర్కొంది. గుల్జార్‌పై సుమోటోగా కోర్టు ధిక్కార కేసు నమోదు చేయాలని హైకోర్టు రిజిస్ట్రీకి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. బసవ శ్రీనివాస్ అనే వ్యక్తికి కారుణ్య నియామకం చేసేందుకు గుల్జార్ నిరాకరిస్తూ ప్రొసీడింగ్ ఇస్తే వాటిని హైకోర్టు రద్దు చేసింది. రెండేళ్ల నాటి శ్రీనివాస్ పిటిషన్‌పై తగిన నిర్ణయం తీసుకోవాలని తీర్పు చెప్పారు.

సరస్వతీదేవి వాణిజ్య పన్నులశాఖలో పనిచేస్తూ మరణించారు. ఆమె భర్త పెన్షన్ పొందుతున్నందున వారి కుమారుడు శ్రీనివాస్ కారుణ్య నియామకానికి అర్హులు కాదని అధికారులు తేల్చారు. దీంతో శ్రీనివాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన దరఖాస్తుపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలన్న కోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదని శ్రీనివాస్ కోర్టు ధిక్కార పిటిషన్ వేశారు. ఈ కేసులో ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో హైకోర్టు, గుల్జార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణను మే ఒకటికి వాయిదా వేసింది.

ఇళ్ల వద్దకే పింఛన్లు

- రాష్ట్రప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వండి
- కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పింఛన్లను ఇళ్ల వద్దనే పంపిణీ చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కోరారు. ఈ మేరకు బుధవారం రాసిన లేఖలో గ్రామస్థాయి ఉద్యోగుల ద్వారా మే 1వ తేది ఇంటివద్దే పంపిణీ చేసేలా రాష్ట్రప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున ఇంటింటికీ పెన్షన్ పంపిణీని రెండు రోజుల్లో పూర్తిచేసే అవకాశం ఉందని సూచించారు. ఇంటివద్దనే పెన్షన్ పంపిణీ జరుగుతుందన్న సమాచారాన్ని లబ్దిదారులకు చేరవేయాలని కోరారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వానికి తగు ఆదేశాలు ఇచ్చి అమలు అయ్యేలా చూడాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో ఇంటింటికీ అందించడం సాధ్యమవుతుందని కలెక్టర్లు ఇదివరకే చెప్పారని తెలిపారు. వాలంటీర్లు లేని రాష్ట్రాల్లో కూడా ఇంటింటికీ పంపిణీ జరుగుతుందని గతంలో హైకోర్టు కూడా వ్యాఖ్యానించిందని పేర్కొన్నారు. ఇంటివద్దే అందించాలని గతంలో తాము చేసిన విన్నపాన్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టిందని పేర్కొన్నారు. మార్చి నెలకు సంబంధించిన పెన్షన్ నగదు ఈ నెల 1వ తేదిన రావాల్సి ఉన్నా 3వ తేదీ వరకు ప్రభుత్వం విడుదల చేయలేదని వివరించారు. మూడు రోజుల పాటు సచివాలయాల చుట్టూ తిరిగి ఎండదెబ్బకు 33 మంది వృద్ధులు మరణించారని తెలిపారు. రాజకీయ లబ్ధికోసం ప్రభుత్వం వారి మరణాలను ప్రతిపక్ష పార్టీలకు ఆపాదించిందని తెలిపారు.

भारतीय सेना / INDIAN ARMY
पशु चिकित्सा कोर में अल्प सेवा कमीशन
భారతీయ సైన్యం
రీమౌంట్ వెటర్నరీ కార్ప్స్‌లో షార్ట్ సర్వీస్ కమిషన్

भारतीय सेना के पशु चिकित्सा कोर में अल्प सेवा कमीशन हेतु पुरुष/ महिला पशु चिकित्सा स्नातकों से आवेदन पत्र आमंत्रित किये जाते हैं। आवेदन पत्र प्राप्त होने की अंतिम तिथि 20 मई 2024 है।
विस्तृत नोटिफिकेशन वेबसाईट www.joinindianarmy.nic.in पर उपलब्ध है।
यदि कोई पूछताछ करनी हो तो, महानिदेशालय पशु चिकित्सा सेवाएं, क्वार्टर मास्टर जनरल शाखा, एकीकृत मुख्यालय, रक्षा मंत्रालय (थल सेना), पश्चिमी खण्ड-3, आर के पुरम, नई दिल्ली-110066 से लिखित अथवा ई-मेल आई डी: persvet-1779@nic.in में संपर्क किया जा सकता है।

భారతీయ సైన్యం యొక్క రీమౌంట్ వెటర్నరీ కార్ప్స్‌లో షార్ట్ సర్వీస్ కమిషన్ కొరకు స్త్రీ/పురుషులు వెటర్నరీ గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తులను ఆహ్వానించడమైనది. దరఖాస్తు ఫారం సమర్పించడానికి చివరి తేది 20 మే, 2024.
వివరణాత్మక నోటిఫికేషన్ : www.joindlanarmy.nic.in లో అందుబాటులో ఉన్నాయి. ఏవైనా ప్రశ్నలకు కొరకు డిటిఇ జెన్ ఆర్‌విఎస్, క్యూఎమ్‌జి శాఖ, ఎమ్ఓడి (ఆర్మీ) యొక్క ఐహెచ్‌క్యూ, పశ్చిమ బ్లాక్-3, ఆర్‌కె పురం, న్యూ ఢిల్లీ-110066 లో లేదా ఇ మెయిల్ ఐడి : persvet-1779@nic.in ద్వారా రాయవచ్చును.

1. सेना में भर्ती पूर्णतया पारदर्शी और मुफ्त है। दलालों से सावधान रहें।
2. विस्तृत नोटिफिकेशन और जानकारी के लिए कृपया www.joinindianarmy.nic.in पर जाएं।

1. సైన్యంలోని నియామకం పూర్తిగా పారదర్శకం మరియు ఉచితం, దళారిల పట్ల జాగ్రత్త వహించండి.
2. వివరణాత్మక నోటిఫికేషన్ కొరకు, దయచేసి www.joindlanarmy.nic.in సందర్శించండి.

CBC 10601/11/0004/2425

यूनियन बैंक ऑफ इंडिया | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
నందిగామ మెయిన్ బ్రాంచి : డి.నెం. 18-13 (పాత) కొత్త : 18-36 ఆర్.ఎస్.నెం. 522/3ఎ, శివాలయం వీధి, నందిగామ

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నందిగామ శాఖ ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్మటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నందిగామ శాఖ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 14-05-2024**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు రిజర్వు ధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1) ఋణగ్రహీతలు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ గణేష్ ఏజెన్సీస్, రిజిస్టర్ / అడ్మిన్ ఆఫీస్ : 3-115, పాత విజిటెబుల్ మార్కెట్ రోడ్డు, ముక్త్యాల మెయిన్ రోడ్డు, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా, ఎపి - 521175. **2) శ్రీ గుండా సాంబశివరావు,** మేనేజింగ్ పార్ట్‌నర్ : మెస్సర్స్ : శ్రీ గణేష్ ఏజెన్సీస్, పాత విజిటెబుల్ మార్కెట్ రోడ్డు, ముక్త్యాల మెయిన్ రోడ్డు, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా, ఎపి - 521175. **3) శ్రీ గుండా రమేష్,** పార్ట్‌నర్ : మెస్సర్స్ : శ్రీ గణేష్ ఏజెన్సీస్, పాత విజిటెబుల్ మార్కెట్ రోడ్డు, ముక్త్యాల మెయిన్ రోడ్డు, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా, ఎపి - 521175.
బకాయి మొత్తం : బకాయి **రూ. 20,10,812.41/-** (అక్షరాలా ఇరవై లక్షల పది వేల ఎనిమిది వందల పన్నెండు రూపాయల నలభై ఒక్క పైసా మాత్రమే) మరియు ది. 30-04-2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీ గుండా సాంబశివరావు గారి పేరిట కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట, పాత విజిటెబుల్ మార్కెట్, డి.నెం. 12-241/1 వద్ద 64.0 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి మరియు అందలి గల బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** శ్రీమతి ఎన్. లక్ష్మీ కాంతమ్మ గారి జాయింట్ కాంపౌండ్ గోడ, ఇల్లు, **దక్షిణం :** రాజవీధి / వీధి, **పడమర :** శ్రీ ఎన్. సత్యనారాయణ గారి జాయింట్ గోడ, ఇల్లు, **ఉత్తరం :** శ్రీ కురివెళ్ళ మారుతి వాసుదేవరావు గారి షాపు.

రిజర్వు ధర : రూ. 22,17,000/- ధరావత్తు : రూ. 2,21,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 2 : శ్రీ గుండా సాంబశివరావు గారి పేరిట కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట, పాత విజిటెబుల్ మార్కెట్, డి.నెం. 12-247/1 వద్ద 14.77 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి మరియు అందలి గల కమర్షియల్ షాపు. **హద్దులు : తూర్పు :** శ్రీ జనిమియ & శ్రీ నాగూల్ మీరా గార్ల జాయింట్ కాంపౌండ్ గోడ, ఇల్లు, షాపు. **దక్షిణం :** రోడ్డు / బజారు, **పడమర :** శ్రీ షేక్ ఆలీ సాహెబ్ గారి జాయింట్ గోడ, ఇల్లు, షాపు, **ఉత్తరం :** శ్రీ భోజనపల్లి మోహన్‌రావు గారి జాయింట్ కాంపౌండ్ గోడ, షాపు.

రిజర్వు ధర : రూ. 10,29,000/- ధరావత్తు : రూ. 1,02,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. **అధీకృత అధికారి** / చీఫ్ మేనేజర్ గారు అయిన శ్రీమతి షేక్ రెహమతూన్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు **మొబైల్ నెం. 9441909987, MailID: ubin0803944@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

చట్టబద్ధమైన ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6) /రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 20-04-2024 | సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : నందిగామ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నందిగామ బ్రాంచి

यूनियन बैंक ऑफ इंडिया | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
భారతీనగర్ బ్రాంచి : డోర్ నెం. 54-15-9/1, సర్వీస్ రోడ్డు, భారతీనగర్, రింగ్ రోడ్, విజయవాడ - 520008. ఎన్‌టిఆర్ జిల్లా.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారతీనగర్ బ్రాంచి,** డి.నెం. 54-15-9/1, సర్వీస్ రోడ్డు, విజయవాడ, ఎపి. యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) శ్రీ దివ్వెల పవన్ ప్రవీణ్** మరియు **2) వెలుగూరి జ్ఞాన అలేఖ్య,** ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-3, ఫస్ట్ ఫ్లోర్, బాలాజీ రెసిడెన్సీ, ఉండవల్లి గ్రామ పంచాయితీ, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522501 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 29,56,632.31/- (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల యాభై ఆరు వేల ఆరు వందల ముప్పై రెండు రూపాయల ముప్పై ఒక్క పైసా మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 30-12-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 23-04-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 29,56,632.31/- (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల యాభై ఆరు వేల ఆరు వందల ముప్పై రెండు రూపాయల ముప్పై ఒక్క పైసా మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ -ఎ : గుంటూరు జిల్లా, ఉండవల్లి గ్రామం & పంచాయితీ, బ్లాక్ నెం. 3, డీమార్కేషన్ నెం. 136/1ఎ, దగ్గరి డి.నెం. 3-497 వద్ద 495.2 చ॥గ॥లవిస్తీర్ణంలోని స్థలము నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 35.37 చ॥గ॥ ఇంటి స్థలము . **హద్దులు : తూర్పు :** నీలం సుబ్బారాయుడు గారి ఆస్తి, **దక్షిణం :** పంచాయితీ రోడ్డు, **పడమర :** మైలా చిన్నయ్య గారి ఆస్తి, **ఉత్తరం :** వాడపల్లి మాధవరావు మరియు ఇతరులు విక్రయించిన ఆస్తి.
షెడ్యూల్ -బి : పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి నందు నిర్మించిన గ్రూప్ హౌస్ 'బాలాజీ రెసిడెన్సీ' నందు ప్లింత్ ఏరియా 868.0 చ॥అ॥లు, కామన్ ఏరియా 70.0 చ॥అ॥లు, కార్ పార్కింగ్ ఏరియా 100.0 చ॥అ॥ల విస్తీర్ణంతో ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-3కి చెందిన నివాస ఫ్లాట్ మరియు దానికి చెందిన అన్ని సౌలభ్య హక్కులు, వాటర్, డ్రైనేజీ, పాసేజ్‌లు మరియు మెట్లు మొ॥వాటితో సహా. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-4, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** లిఫ్ట్, మెట్లు మరియు కారిడార్.

తేది : 23-04-2024 | సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

AXIS BANK LIMITED — రిటైల్ లెండింగ్& పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచి): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిపిసి-నెల్లూరు, 22/1223/ఎ-1, 1వ అంతస్తు, జిటి రోడ్, నెల్లూరు-524003.

స్వాధీనతా ప్రకటన రూల్8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్** (గతంలో యుటిఐ బ్యాంక్ లిమిటెడ్‌గా పేరుగలది) దీని రిజిస్టర్డు ఆఫీసు: "త్రిషఉల్" సమర్తేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006 వద్ద మరియు మరో ప్రదేశంలో దీని బ్రాంచి ఆఫీసు: **రిటైల్ లెండింగ్& పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచి): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిపిసి-నెల్లూరు, 22/1223/ఎ-1, 1వ అంతస్తు, జిటి రోడ్, నెల్లూరు-524003** వద్ద కలిగియుండి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **డిమాండ్ నోటీసు** జారీచేసి, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత/ హామీదారులు/ తాకట్టుదారులను ఆహ్వానింపబడుచున్నది.

క్ర సం.	దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారు/ హామీదారులు పేరు చిరునామా	బకాయి రూ.లలో	ఆఫర్‌చేసిన ఈక్విటేబుల్ తాకట్టుపెట్టిన ఆస్తి & స్వాధీనతా తేది
1.	**1. శ్రీ సుకవాసి పార్థాసారధి** తండ్రి సుకవాసి రుద్రయ్య, డోర్ నం.8-51, వేమూరి గ్రామం& మండలం, వేమూరి- గుంటూరు-522261. **2. శ్రీమతి సుకవాసి శివ లక్ష్మి** భర్త సుకవాసి రుద్రయ్య, డోర్ నం.8-51, వేమూరి గ్రామం& మండలం, వేమూరి- గుంటూరు-522261. **డిమాండ్ నోటీసు తేది:** 25.08.2023 **ఖాతా నం.: 915030010845031.**	రూ. **8,01,651/-** (రూపాయలు ఎనిమిది లక్షల ఒక వెయ్యి ఆరు వందల యాభై ఒకటి మాత్రమే)	కల్లూరు ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నం.1458/2014 తేది: 13.11.2014 ఆధారంగా శ్రీ సుఖ వాసి పార్థాసారధి పేరున గల ఖాళీ సైటు 222.2చ.గ.లు లేదా 185.75చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంలో సర్వే నం.లు250/1, 251/1 ఆధారంగా వేమూరు గ్రామం, వేమూరు గ్రామపంచాయతి ఏరియా, వేమూరు మండలం, కొల్లూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు జిల్లా వద్దగల ఆస్తి మొత్తం మరియు **సరిహద్దులు: ఆస్తికి సరిహద్దులు: తూర్పు:** ఎగ్జిక్యూటెంట్ సైటు-50"అ.లు, **దక్షిణం:** ఎగ్జిక్యూటెంట్ సైటు-40"అ.లు, **పడమర:** 30అ.ల వెడల్పు బజార్, ఎగ్జిక్యూటెంట్‌చే వదిలిన-50"అ.లు, **ఉత్తరం:** 18అ.ల బజార్, ఎగ్జిక్యూటెంట్‌చే వదిలిన-40"అ.లు. పై సరిహద్దుల్లో విస్తీర్ణం 222.2చ.గ.లు లేదా 185.75చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ సైటు లోగా. **స్వాధీనతా తేది: 20.04.2024**

తేది: 25.04.2024, | సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఆం.ప్ర. | యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank — **శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఏదైతే
దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది.
ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	నిశాంత్ ఫార్మా, రాధాకృష్ణ సిరిపురపు, మందపల్లి రాజ్యలక్ష్మి మరియు సిరిపురపు రాజశ్రీ/వార్డు నం.2, డో.నం.2-96, దొరకుంట, కోదాడ మండలం, నల్గొండ-508206/ 438005500164.	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం నల్గొండ జిల్లా, కోదాడ మండలం, దొరకుంట గ్రామ పంచాయతీ యొక్క వార్డు నం.2 (ట్యాక్స్ రసీదు ప్రకారం డో.నం.2-96) ఆర్.ఎస్.నం.95 లో ప్రస్తుతం మందపల్లి రాజ్యలక్ష్మి, భర్త. హరి ప్రసాద్ స్వాధీనంలో క్రింద ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌తో డో.నం.2-96 కవర్‌చేయబడిన ఆర్‌సిసి భవనం విస్తీర్ణం 363 చ.గ.లు. లేదా 303.515 చ.మీ.లు. మరియు సేల్ డీడ్ నం.13520/2019లో ఉన్న హద్దులు : (కొలిచే ఏరియా 303.515 చ.మీ.లు. హద్దులు : ఉత్తరం : గ్రామ పంచాయతీ బజారు, దక్షిణం : కొమ్మగాని లక్ష్మి సైట్, తూర్పు : గ్రామ పంచాయతీ బజారు, పడమర : సత్తు ఏడుకొండలు సైట్. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 19 ఏప్రిల్, 2024	October 16, 2023 Rs. 25,82,933.00/-	నల్గొండ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 25 ఏప్రిల్, 2024 | అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ | ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

AXIS BANK LIMITED — రిటైల్ లెండింగ్& పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచి): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారాంపురం సర్కిల్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 3తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే. మీ, దిగువ పేర్కొన్న వ్యక్తుల అభ్యర్థన పై, బ్యాంకు పేరున వివిధ ఆస్తులను తాకట్టుపెట్టి ఆర్థిక సహాయం రూపేనా సమయానుసారం వివిధ రుణ సదుపాయాల మంజూరు పొందియున్నారు. బ్యాంకు పేరున టైటిల్ [illegible]

క్ర. సం.	దరఖాస్తుదారు /సహ-దరఖాస్తుదారు/ హామీదారుల పేరు/ఖాతా నెం.	బకాయి రూ.లలో	ఈక్విటేబుల్ తాకట్టు ఆఫర్‌చేసిన ఆస్తులు
1	[illegible]	[illegible]	[illegible]
2	[illegible]	[illegible]	[illegible]

[illegible]

తేది: 25-04-2024, ప్రదేశం: ఆం.ప్ర. | సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

IN THE DEBTS RECOVERY TRIBUNAL
AT VISAKHAPATNAM
Gr & 1st Floor, Sri. Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-20

O.A.No.1015 of 2023

Bank of Maharashtra, Vijayawada Branch, Vijayawada
Rep. by its Chief Manager ...Applicant
Versus
1. Sri Nallapati Tanay 2. Sri Nallapati Rajasekhar Rao
3. Smt. Sanaka Damayanthi ... Defendants
To
D1:: **Sri Nallapati Tanay S/o. Rajasekhar Rao,** Aged 30 years, R/at Flat No.101, Kanchanmala Towers, D.No.1-43-10, Nazerpet, Tenali, Guntur District, Andhra Pradesh Pin-522201 (And) H.No. 3-3, Kuchinapudi Village, Nizampatnam Mandal, Guntur Dist - 522262
D2:: **Sri Nallapati Rajasekhar Rao S/o Chinnathataiah** Aged 58 years, R/at Flat No.101, Kanchanmala Towers, D.No.1-43-10, Nazerpet, Tenali, Guntur District, Andhra Pradesh, Pin - 522201 (And) H.No.3-3, Kuchinapudi Village, Nizampathnam Mandal, Guntur District - 522262

SUBSTITUTE SERVICE OF SUMMONS BY WAY OF PAPER PUBLICATION

1. Whereas the applicant has instituted the above application u/s 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act., 1993 against you for the recovery of a sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10:30 a.m. or at such time immediately thereafter according to the covenience of Tribunal on 07-05-2024 to answer the claim.
2. A copy of the application and annexure are to be collected on your appearance before the Tribunal.
3. If you intended to file any documents, you file the same with a list along with the Written Statement.
4. You should file your registered address and a memo of appearance when you nter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed .
5. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Given under my hand and the seal of the Tribunal on this the 12th day of April, 2024
Signature of the Officer
Authorized to Issue Summons

ORIX — **ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్**
(గతంలో ఒయాస్ ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పేరుగలది)
(ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ప్రత్యామ్నాయం)
రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400 059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1))

ఏదైతే, క్రింది సంతకందారు **ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **22.06.2023** నాటి నోటీసు జారీచేసి, రుణగ్రహీత **చినబాబా వలి తమ్మ, తుమ్మ వేంకటేశ్వర్లు, తమ్మ చిన బాబా వలి ఫిష్ కంపెనీ, తమ్మ జాలమ్మ& అంక నాగ రాజు తమ్మ** తాకట్టుదారులు లను సదరు నోటీసు స్వీకరణ 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **రూ.53,29,370.26 పై.లు (రూపాయలు యాభై మూడు లక్షల ఇరువై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై మరియు ఇరువై ఆరు పైసలు మాత్రమే)**లను డిమాండ్ నోటీసు తేది నుండి చెల్లించు/ రియలైజేషన్ తేదీ వరకు తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

1. రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలుకు సదరు నోటీసుతో తెలియజేయబడినది మరియు వారు తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోపాటు నోటీసులో పేర్కొనబడిన పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నారు, అందుకుగాను ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **22 ఏప్రిల్ 2024న భౌతిక స్వాధీనంచేసుకున్నారు.**
2. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, డిమాండ్ నోటీసు తేది నుండి చెల్లించు/ రియలైజేషన్ తేదీ వరకు తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోసహా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **రూ.53,29,370.26 పై.లు (రూపాయలు యాభై మూడు లక్షల ఇరువై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై మరియు ఇరువై ఆరు పైసలు మాత్రమే)**లను చెల్లించుటకులోబడి ఉంటుంది.
3. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ఆస్తి వివరణ

శారద హాస్పిటల్ దగ్గర, తెనాలి మున్సిపాలిటీ, తెనాలి, జిల్లా: గుంటూరు, ఆం.ప్ర.-522201 వద్ద వార్డు నం.4, బ్లాక్ నం.3, అసెస్మెంట్ నం.6943, ఎన్.టి.ఎస్.నం.201, 89చ.గ.లు లేదా 74.41చ.మీ.ల విస్తీర్ణపుంతో డోర్ నం.15-9-40 గల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు: షేక్ కరీం& షేక్ సలీమ్ గోడ-26'6", పడమర: మున్సిపల్ రోడ్ 26'6", దక్షిణం: డోర్ నం.15-9-41గల ఆస్తి-30'6", ఉత్తరం: షేక్ రహిమాన్ గోడ-30'6".**

తేది: 22.04.2024
ప్రదేశం: గుంటూరు
లోన్ ఖాతా నం.: ఎల్ఎన్0000000016134.
మీ విధేయుడు,
అధీకృత అధికారి,
ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్.

డిమాండ్ నోటీసు

ఈడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ మరియు నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీజ్ హౌజ్, ఓఫ్‌ఎఫ్ సిఎస్‌టి రోడ్డు, కలిన, ముంబాయి 400098.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 (1)తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.

[illegible]

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ లోను ఖాతా నంబర్	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ట్రస్ట్ వివరాలు
[illegible]	[illegible]	10.04.2024 and Rs. 68,69,974.51	[illegible]
10	[illegible]	10.04.2024 and Rs. 68,80,199.49	[illegible]

[illegible]

తేది: 25.04.2024 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: [illegible] | ఈడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

Edelweiss
Asset Reconstruction

బిజెపికి బిగ్ షాక్!

- ఆ పార్టీకి 219 సీట్లే
- మొత్తం ఎన్‌డిఎకి 259
- సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు సరిపడ మెజార్టీ రాదు
- ఇండియా బ్లాక్‌కు 268 స్థానాలు
- కేంద్రంలో ఈ తడవ హంగ్
- పోటాపోటీగా ఎన్‌డిఎ, ఇండియా
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న యాక్సిస్ మై ఇండియా సర్వే
- ఫేక్ అని ఆ ఏజెన్సీ ఎమ్‌డి అన్నట్లు ప్రచారం

2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ కి 400 పైచిలుకు లోక్‌సభ స్థానాలొస్తాయని ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఇత్యాది బిజెపి అగ్రనేతలు డబ్బా కొడుతుండగా, అంత సీన్ లేదని పలు సర్వేలు కుండబద్దలు కొడుతున్నాయి. 'యాక్సిస్ మై ఇండియా' అనే సర్వే సంస్థ దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో బిజెపికి ఈమారు 208-219 సీట్లొస్తాయని అంచనా వేసింది. బిజెపి మినహా ఎన్‌డిఎ పార్టీలకు 40 వరకు సీట్లొచ్చే అవకాశాలున్నాయని పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతోపాటు ప్రీపోల్, ఎగ్జిట్ పోల్ సర్వేలన్నింటినీ ఏడవ దశ పోలింగ్ ముగిసే వరకు నిషేధించడంతో 'యాక్సిస్ మై ఇండియా' సర్వే ఫలితాలు బయట పెట్టలేదు. కానీ ఆ సర్వేలోని వివరాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కాగా ఈ సర్వే ఫేక్ అని సదరు సర్వే సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ గుప్తా ప్రకటన చేసినట్లు కూడా సోషల్ మీడియాలో ప్రచారం అయింది. ఇప్పటికే యోగేంద్ర యాదవ్, వంటి స్వతంత్ర జర్నలిస్టులు, మేధావులు, నిపుణులు పలువురు ఈ తడవ బిజెపికి 220 సీట్లు దాటబోవని బల్లగుద్ది చెబుతున్న తరుణంలో 'యాక్సిస్ మై ఇండియా' సర్వే కూడా అందుకు తగ్గట్టు రావడంతో అటువైపు ప్రజలకు ఆసక్తి పెరిగింది.

ఎన్‌డిఎకి మెజార్టీ రాదు

ఈ ఎన్నికల్లో బిజెపికి 208–219 సీట్లొస్తాయని సర్వే అంచనా వేసింది. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి 303 సీట్లొచ్చాయి. బిజెపి మినహా ఎన్‌డిఎ పార్టీలకు ఈ ఎన్నికల్లో గరిష్టంగా 40 సీట్ల వరకు రానున్నాయి. ఎన్‌డిఎకి గరిష్టంగా 259 సీట్లొస్తాయి. గత ఎన్నికల్లో ఎన్‌డిఎ మొత్తానికీ కలిపి 353 సీట్లొచ్చాయి. లోక్‌సభలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కనీస మెజార్టీ 273 సీట్లు ఉండాలి. ఈ సర్వే ప్రకారం ఎన్‌డిఎకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు. బిజెపి ఆశించినట్లు 400 సీట్లు రావడం అసాధ్యమని కూడా సర్వే విశ్లేషించింది. గత ఎన్నికల్లో బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, గోవా.. ఈ 13 రాష్ట్రాల్లో బిజెపికి గరిష్టంగా 93 శాతం సీట్లొచ్చాయి. ఈ రాష్ట్రాల్లో మొత్తం 256 సీట్లు ఉండగా 238 వచ్చాయి. ఇక ఈ రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు పెరిగే అవకాశం లేదు. ఇక గత ఎన్నికల్లో సగటున 60 శాతం వరకు సీట్లొచ్చిన ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, తెలంగాణ, అసోం, మిగిలిన ఏడు ఈశాన్య రాష్ట్రాలు. వీటిల్లో బిజెపికి సీట్లు పెరిగితేనే 400 టార్గెట్ సాధ్యమవుతుంది. కానీ ఇక్కడ గతం కంటే బిజెపికి సీట్లు తగ్గే అవకాశాలే కనిపిస్తున్నాయని సర్వే వెల్లడించింది. గత ఎన్నికలతో పోల్చితే ఢిల్లీ 4, బీహార్ 10, హర్యానా 6, రాజస్థాన్ 9, కర్ణాటక 14, జార్ఖండ్ 5, పశ్చిమబెంగాల్ 7, మహారాష్ట్ర 13, యుపి 8, మధ్యప్రదేశ్ 5 సీట్ల చొప్పున బిజెపి, ఎన్‌డిఎ కి తగ్గనున్నాయి.



ఇండియా, ఎన్‌డిఎ మధ్య నువ్వా నేనా

ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 115–120 సీట్లొస్తాయని 'యాక్సిస్ మై ఇండియా' సర్వే అంచనా వేసింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 52 సీట్లే వచ్చాయి. ఈ తడవ ఆ పార్టీ సీట్లు రెట్టింపు కానున్నాయి. కాంగ్రెస్‌ను మినహాయించి ఇండియా బ్లాక్‌లోని పార్టీలకు 120–148 సీట్లొస్తాయని సర్వే తెలిపింది. ఎన్‌డిఎ కి గరిష్టంగా 259 సీట్లొస్తుండగా, ఇండియా బ్లాక్‌కు 268 సీట్లు రావొచ్చని తెలిపింది. కనిష్టంగా చూసుకుంటే ఎన్‌డిఎకు 243, ఇండియాకు 242 సీట్లు రావొచ్చని తెలిపింది. అలాగే బిజెపికి 208, కాంగ్రెస్‌కు 123 వస్తాయి. మొత్తం సీట్లలో 44 శాతం ఎన్‌డిఎ కి, 43 శాతం ఇండియాకి, 13 శాతం ఇతరులకు రానున్నాయి. ఈ తడవ లోక్‌సభలో హంగ్ వచ్చే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా దక్షిణాదిలో బిజెపికి కొత్తగా వచ్చేదేమీ లేదు. ఎన్నికలు ముగిసిన తమిళనాడులో బిజెపికి ఒక్క సీటు కూడా రాదు. కర్ణాటక, తెలంగాణాలో స్వల్పంగానే ఆ పార్టీకి సీట్లొస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి–జనసేన కూటమిలో బిజెపి ఉన్నప్పటికీ బిజెపికి ఒక్క సీటు కూడా రాదని సర్వే అంచనా వేసింది.



యువజన నేత వాసిఫ్

- నిత్యం ప్రజల్లోనే
- మలప్పురం నుంచి సిపిఎం అభ్యర్థిగా పోటీ

జె.జగదీష్

కేరళలోని మలప్పురం లోక్‌సభకు సిపిఎం నుంచి పోటీ చేస్తున్న యువ అభ్యర్థి వి.వాసిఫ్ నిరంతరం ప్రజల్లోనే ఉంటారు. విపత్తుల సమయంలో ప్రజల వెన్నంటే ఉండి, సామాజిక సేవలందించారు. దేశం కరోనా భయాందోళనలో ఉన్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడ్డారు. కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో అత్యవసర శస్త్ర చికిత్సలకు కూడా రక్తం దొరకడం లేదు. ఈ విషయాన్ని కలెక్టర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అప్పట్లో డివైఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్‌గా వి.వాసిఫ్ ఉన్నారు. వెంటనే తోటి డివైఎఫ్ఐ నేతలు, కార్యకర్తలతో కలిసి వైద్య కళాశాలకు చేరుకుని రక్తదానం చేశారు. మెడికల్ కాలేజీలో డివైఎఫ్ఐ ప్రారంభించిన రక్తదానం ఇప్పటికీ 'స్నేహదామణి' పేరుతో కొనసాగుతోంది. వసీఫ్ నేతృత్వంలో వైద్య కళాశాలలో 'హృదయపూర్వం' ప్రాజెక్టును కూడా ప్రారంభించారు. ఇది ప్రతిరోజూ సుమారు 5,000 మందికి ఆహారాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. ఏ సంక్షోభంలోనైనా ప్రజలతోనే ఉంటారు.

యూత్ లీడర్‌గా

డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షునిగా, అఖిల భారత ఉపాధ్యక్షునిగా వాసిఫ్ అంటే యువతకు ప్రాణం. ఆయన సిపిఎం కోజికోడ్ జిల్లా కమిటీ సభ్యుడుగా ఉన్నారు. బాలల సంఘం ద్వారా ప్రజా కార్యకలాపాల రంగంలోకి ప్రవేశించారు. ఎస్ఎఫ్ఐ యూనిట్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వ బాధ్యతలు నిర్వహించారు.

రెండు నెలల జైలు

ప్రభుత్వ విద్యా పరిరక్షణ ఆందోళనలో భాగంగా రెండు నెలల పాటు జైలు జీవితం గడిపారు. తొలిసారి ఎన్నికల బరిలో దిగుతున్నారు. చెలన్నూరు ఎస్ఎన్ కళాశాలలో ఎండి విద్యార్థిగా ఉండగానే కాలికట్ యూనివర్శిటీ యూనియన్ చైర్మన్ అయ్యారు. వాసిఫ్ చైర్మన్ కాగానే లక్షద్వీప్ విద్యార్థులకు ఇ జోన్ కళోత్సవం ప్రారంభమైంది.

ఉద్యోగానికి రాజీనామా

ఆయన కోజికోడ్‌లోని కూంబారాలోని ఫాతిమాబీ మెమోరియల్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో ఉపాధ్యాయుడుగా పని చేశారు. సమగ్ర శిక్ష కేరళ (ఎస్ఎస్ కె) జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా నాలుగేళ్లు పని చేశారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడైన తరువాత ఉద్యోగానికి రాజీనామా చేశారు.

ఒంటెపై వెళ్లి నామినేషన్

ఔరంగాబాద్ : లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రకరకాల పద్ధతుల్లో నామినేషన్లు వేస్తుంటారు. అవి సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతుంటాయి. తాజాగా మహారాష్ట్రలోని ఔరంగబాద్‌లో ఓ ఇండిపెండెంట్ అభ్యర్థి ఒంటెపై వెళ్లి నామినేషన్ వేశారు. ఆ అభ్యర్థి పేరు సాహెబ్ ఖాన్ పఠాన్. ఆయన నగరంలో రద్దీగా ఉండే వీధుల్లో సైతం ఒంటెపై తిరిగి రిటర్నింగ్ ఆఫీస్‌కు వెళ్లి నామినేషన్ వేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

ఎర్నాకులం కదనరంగంలో టీచర్

- ఉపాధ్యాయ ఉద్యమంలో చురుకైన పాత్ర
- మూడు సార్లు కౌన్సిలర్‌గా గెలుపు
- సిపిఎం అభ్యర్థి కెజె షైన్

బోధనారంగంలో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న కెజె షైన్ ఒక్క ఉపాధ్యాయ వృత్తికే పరిమితం కాలేదు. ఉపాధ్యాయ సంఘాల రంగంలో చురుకైన కార్యకర్తగా, జిల్లా కళా, సాంస్కృతిక రంగంలో ఆమె చురుకైన పాత్ర పోషించారు. విద్యార్థి దశ నుంచి ప్రజాసేవలో ఉన్నారు. ఉన్నారు. యుడిఎఫ్ కంచుకోటలను షేక్ చేస్తూ ప్రస్తుతం పరవూరు మున్సిపల్ కౌన్సిలర్ కెజె షైన్ వరుసగా మూడోసారి విద్య, కళలు, క్రీడల స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గా కొనసాగుతున్నారు.

బోధనలో నైపుణ్యం

కొత్తాపురం డియోసెస్ కెసిఎస్ఎల్, కెసివైఎంలో పనిచేస్తున్నప్పుడు ఉత్తమ క్యాంపర్ అవార్డులను గెలుచుకున్న కెజె షైన్, తరువాత తన రంగంలో నిష్ణాతులకు పర్యాయపదంగా మారారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ సభ్యురాలిగా ఉంటూనే ప్రచార కార్యక్రమాలతో జిల్లాను హోరెత్తించారు. ఈఎంఎస్ లెర్నింగ్ సెంటర్‌కు ఉపన్యాసకులుగా ఉంటూ అర్థవంతమైన చర్చల వేదికలను సుసంపన్నం చేశారు. యుడిఎఫ్ ఆధిపత్యంలో ఉన్న పరవూరు మున్సిపాలిటీలోని రెండో వార్డు నుంచి వరుసగా మూడు పర్యాయాలు కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. సిపిఎం పరవూరు టౌన్ ఈస్ట్ లోకల్ కమిటీ సభ్యులుగా కూడా ఉన్నారు. ఆమె కొత్తపురం డియోసెస్ పరిధిలోని పల్లిపురం సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో ఉపాధ్యాయురాలు, సమగ్ర శిక్ష కేరళలో శిక్షకురాలుగా ఉన్నారు. 2014–2017 కెఎస్టిఎ ఎర్నాకులం జిల్లా అధ్యక్షురాలిగా, 2018 నుండి రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. ఆమె ఎఫ్ఎస్ఈటిఓ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

పలు పట్టాలు

పాఠశాల, కళాశాల విద్య గోతురుత్ సెయింట్ సెబాస్టియన్స్ హైస్కూల్, కొడంగల్లూర్ సెయింట్ థామస్ కళాశాల, కొడంగల్లూర్ కెకెఎంటిలో పని చేశారు. పనంగాడ్ కృష్ణా టిటిఐ నుండి టిటిసి, మధురకామరాజ్ విశ్వవిద్యాలయం నుండి రాజకీయ శాస్త్రంలో పట్టభద్రురాలయ్యారు

అధికారంలోకి వస్తే అగ్నివీర్ స్కీమ్ రద్దు

తేజస్వి యాదవ్

పాట్నా : లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' అధికారంలోకి వస్తే అగ్నివీర్ స్కీమ్‌ను రద్దు చేస్తామని ఆర్జేడి నేత తేజస్వియాదవ్ స్పష్టం చేశారు.



మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నివీర్ స్కీమ్‌లో పెన్షన్ సదుపాయం లేదు. అమరవీరుల హోదా లేదు. క్యాంటిన్ సదుపాయం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సైనికులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చని ఈ స్కీమ్‌ని 'ఇండియా' అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని హామీనిచ్చారు. అలాగే సైనిక నియామకాల్లో కూడా పాత పద్ధతినే అవలంబించనున్నట్లు తేజస్వియాదవ్ తెలిపారు. అగ్నివీర్ స్కీమ్ రద్దు గురించి సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సైతం ఇటీవల హామీ ఇచ్చారు.

కలం బాణాలు

హనుమాన్ చాలీసా విన్నా నేరమేనా? : మోడీ

హఠాత్తుగా ఎందుకంట
హనుమాన్ చాలీసా
మోడీ పేరుతో భజన
రాయించిరి హైలేసా

నమో పోయి నోమో గా
నాల్గొందల పాట
మతములు దేవుళ్ళతో
బతుకుల చెలగాట?

ఒక టివి ఛానెల్‌లో కెసిఆర్ సుదీర్ఘ ఇంటర్వ్యూ

గంటలకొద్దీ మళ్ళీ
కెసిఆర్ ముఖాముఖి
అంతా ఒప్పేనంటూ
దబాయించె చంద్రముఖీ

ఓడించిన ప్రజలదే
ఎప్పుడైనా తప్పు
ఎపిలో జగనంటూ
జోస్యాలను చెప్పు

వీవీపాట్లపై సుప్రీం నిస్సహాయం

అత్యున్నతమే గానీ
గౌరవ న్యాయస్థానం
కీలకసందర్భాల్లో
మీమాంసకు స్థానం

వేసిన ఓటుకు సాక్ష్యం
ప్రజాస్వామ్య సూత్రం
దశలు గడిచిపోతుంటే
వాయిదాల మంత్రం

- తె.ర

ఆదివాసీ ఉద్యమకారుడు.. లోతా రామారావు

- సిపిఎం రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ

ప్రజాశక్తి - రాజవొమ్మంగి (అల్లూరి సీతారామరాజు)

రంపచోడవరం నియోజకవర్గం నుంచి సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న యువకుడు లోతా రామారావు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ, వామపక్షాలు, ఆదివాసీ సంఘాలు బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థిగా ఆయన ఇప్పటికే ప్రచారం జోరుగా చేస్తున్నారు. ఆదివాసీ ఉద్యమకారునిగా ఆయన అందరికీ సుపరిచితుడు. రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ కేశవరం గ్రామానికి చెందిన రామారావు 1991లో జన్మించారు. తల్లిదండ్రులు బాలరాజు, గౌరమ్మ. వీరిది వ్యవసాయ కూలీ కుటుంబం. రామారావు 2005లో సిపిఎంలో చేరారు. ఆ తరువాత పలు పోరాటాలు సాగించారు. ప్రస్తుతం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా పనిచేస్తున్నారు. 2006 నుంచి ఆదివాసీ గిరిజన సంఘంలో పనిచేస్తూ నేడు ఆ సంఘానికి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నారు. ఏజెన్సీలో యువజన, విద్యార్థి సంఘాల్లో ఆయన పనిచేశారు. 2018 నుంచి 2021 వరకూ సిఐటియు జిల్లా కార్యదర్శిగా కొనసాగారు. లోదొడ్డి పంచాయతీ సర్పంచుగా రెండుసార్లు రామారావు ఘన విజయం సాధించారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ముఖ్యంగా లోదొడ్డి గ్రామానికి సుమారు 14 కిలోమీటర్ల రోడ్డును సాధించారు. దీని నిర్మాణానికి ఫారెస్ట్ అధికారులు నిరాకరించడంతో పోరాటాలు చేసి ఫారెస్ట్ క్లియరెన్స్ కూడా పొందారు. పంచాయతీలోని కొండమీద ఉన్న కిండంగి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఉద్యమించి విజయం సాధించారు. ఆ గ్రామంలోని కొండపోడు భూములకు పట్టాలు ఇప్పించారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం గ్రామ సచివాలయం ఏర్పాటు చేయాలంటే రెండు వేల మంది జనాభా ఉండాలి. అయితే లోదొడ్డి పంచాయతీలో 1,050 మంది మాత్రమే ఉన్నారు. దీంతో ఆ పంచాయతీకి సచివాలయం రాలేదు. అయితే అక్కడి పరిస్థితులను రామారావు అప్పటి జిల్లా కలెక్టరుకు తెలియజేసి సచివాలయం ఏర్పాటు చేయించారు. 2006లో పోడు భూముల కోసం జరిపిన పోరాటాల్లో ఆయన కీలకపాత్ర పోషించారు. పోలవరం నిర్వాసితుల పక్షాన పోరాడుతున్నారు.

ఆదివాసీల గొంతునవుతా : రామారావు

'గత టిడిపి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వాల హయాంలో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆదివాసీల హక్కులు, చట్టాలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నా వైసిపి, టిడిపి కిమ్మనలేదు. జిఓ 3 రద్దుపైనా మాట్లాడలేదు. పోలవరం నిర్వాసితులను ఏమాత్రమూ పట్టించుకోలేదు. నేను గెలిస్తే ఆదివాసీల గొంతునవుతా. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. జిఓ 3 పునరుద్ధరణ కోసం కృషి చేసి శతశాతం ఉద్యోగాలు ఆదివాసీలకు దక్కేలా చూస్తాను' అని రామారావు అన్నారు.



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. వైసిపి, టిడిపి అభ్యర్థులతోపాటు ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి సిహెచ్ బాబూరావు రంగంలో ఉన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాల గురించి ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు.

'మార్పు కోసం సిపిఎం'తో ప్రజల వద్దకు

ప్రశ్న : మీరు ఓటర్లలోకి ఎన్నికల ప్రచారాన్ని ఎలా తీసుకెళ్తున్నారు?

జవాబు : కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ ఎంఎల్, ఆమ్ ఆద్మీ తదితర ఇండియా వేదిక పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా బరిలో దిగిన నేను ఆయా పార్టీల శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాం. నామినేషన్ ప్రక్రియకు నెల రోజుల ముందు నుంచే 'ఇంటింటికీ సిపిఎం' నినాదంతో ప్రతి ఇంటికీ వెళ్లాం. ప్రజల సమస్యలు తెలుసుకున్నాం. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం. నియోజకవర్గంలో పలు ప్రధాన సమస్యలపై సుదీర్ఘకాలంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాం. మధ్యలోనే నిలిచిపోయిన గుణదల ఫ్లైఓవర్, సింగ్‌నగర్‌కు అదనపు ఫ్లైఓవర్ ఆవశ్యకత, రైల్వే ట్రాక్‌ల కారణంగా ఇబ్బంది పడుతున్న వేలాది మందికి అవసరమైన ఆర్‌యుబిల నిర్మాణం, వాంబేకాలనీ డిస్నీలాండ్ ఖాళీ స్థలాన్ని నగర ప్రజలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని, ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సమస్య తదితర అంశాలపై ప్రజలతో కలిసి ఉద్యమిస్తూనే ఉన్నాం. రెండో విడత ప్రచారంలో 'మార్పు కోసం సిపిఎం' నినాదంతో ప్రతి వీధికీ వెళ్లి అసెంబ్లీలో కమ్యూనిస్టుల ఆవశ్యకత గురించి ప్రజలకు వివరిస్తున్నాం.

ప్రశ్న : రెండు ప్రధాన పార్టీలతో మీరెలా పోటీపడగలుగుతున్నారు?

జ : ఇప్పటి వరకు ఈ నియోజవర్గం నుండి గెలిచిన ప్రజాప్రతినిధులెవరూ ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించలేదు. గుణదల ఫ్లైఓవర్ సమస్యను ఎవరూ పరిష్కరించలేదు. ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులతో సతమతమవుతూనే ఉన్నారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు భూ కబ్జాలకు, భూ దందాలకు పాల్పడుతున్నారు. చివరికి ఓ స్వాతంత్ర్య సమరయోధుని భూమిని కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. ఈ వ్యవహారంలో అధికారులు జైలుకు వెళ్లినా ప్రధాన నిందితులు మాత్రం స్వేచ్ఛగా బయటే తిరుగుతున్నారు. సిపిఎంగా మేము నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నాం. ఇప్పటికే వైసిపి, టిడిపి అభ్యర్థులు ప్రజలను ప్రలోభపెట్టేందుకు వివిధ రకాలుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. మేము కేవలం ప్రజా బలాన్ని మాత్రమే నమ్ముకుని ముందుకు వెళుతున్నాం.

(ప్రజాశక్తి - విజయవాడ)

ఎన్నికల్లో మాజీ సిఎంలు

- చంద్రబాబు అసెంబ్లీకి.. నల్లారి పార్లమెంటుకు..!
- ఇద్దరూ ఒకే కూటమి నుంచే



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఈసారి ఎన్నికల బరిలో నిలిచారు. ఇద్దరూ ఒకే కూటమి నుంచి పోటీ చేస్తుండటం గమనార్హం. చంద్రబాబు 1978లో సొంతూరైన నారావారిపల్లి నియోజకవర్గం చంద్రగిరి నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983 వరకూ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆ తర్వాత సామాన్య రైతు మీసాల వెంకట్రామనాయుడు చంద్రబాబుపై గెలుపొందారు. రాష్ట్రంలోనే చివరి నియోజకవర్గమైన కుప్పంను అభివృద్ధి చేస్తానంటూ చంద్రగిరి వదిలి 1985లో కుప్పంకు వలసెళ్లారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1996-99, 1999-2004 వరకూ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎన్‌టిఆర్ కేబినెట్‌లో ఆర్థికశాఖ మంత్రిగా ఉన్నారు. ప్రతిపక్ష నేతగా 14 ఏళ్లు ఉన్నారు. నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా 2014-19 వరకూ ఉన్నారు. ప్రస్తుతం ఎనిమిదోసారి కుప్పం నుంచి టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఆయనకు పోటీగా వైసిపి నుంచి ఎమ్మెల్సీ భరత్, కాంగ్రెస్ నుంచి ఆవుల గోపీ పోటీ చేస్తున్నారు.

నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పీలేరు నియోజకవర్గం కలికిరి వాస్తవ్యుడు. (ప్రస్తుతం అన్నమయ్య జిల్లా పరిధి) తండ్రి నల్లారి అమరనాథరెడ్డి 1972, 1978, 1985లో ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ ఉన్నారు. 1989, 1999, 2004, 2009లో ఆయన పోటీ చేశారు. ప్రభుత్వ విప్‌గా, స్పీకరుగా,

ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ఆఖరి ముఖ్యమంత్రి అని చెప్పొచ్చు. 2014లో జై సమైక్యాంధ్ర పార్టీ పెట్టి రాష్ట్రంలో పలుచోట్ల పోటీచేసినా డిపాజిట్లు దక్కలేదు. పార్టీని రద్దు చేసి రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. మళ్లీ 2018, జులైలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం రాజంపేట బిజెపి ఎంపి అభ్యర్థిగా టిడిపి-జనసేన-బిజెపి కూటమి నుంచి పోటీ చేస్తున్నారు. ఇక్కడ రెండు సార్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఎంపిగా గెలుపొంది ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా చిన్నారెడ్డి బరిలో ఉన్నారు. పుంగనూరు, మదనపల్లి, పీలేరు, రాయచోటి నియోజకవర్గాల్లో ముస్లిం మైనార్టీల ఓట్ల శాతం ఎక్కువగా ఉంది. 11 సార్లు కాంగ్రెస్, రెండు సార్లు టిడిపి, ఒక్కసారి స్వతంత్రులు, రెండుసార్లు వైసిపి గెలుపొందింది.

కడప పార్లమెంటులో కాం'గ్రేస్'!

- వైఎస్ అవినాష్‌రెడ్డి గుండెల్లో గుబులు
- సెంటిమెంటు రాజకీయంతో కలవరం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప పార్లమెంటు ఎన్నిక ప్రకంపనం సృష్టిస్తోంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల కాంగ్రెస్ తరపున, వైఎస్ కుటుంబ సభ్యుల్లో మరొకరైన వైఎస్ అవినాష్‌రెడ్డి వైసిపి తరపున ప్రత్యర్థులుగా బరిలో నిలవడంపై అందరి దృష్టి నిలిచింది. ప్రతిపక్ష టిడిపి తరపున చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కడప పార్లమెంటు ఎన్నిక కాంగ్రెస్, వైసిపి, టిడిపి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఐదేళ్ల కిందటి ఓ హత్యా సంఘటనను అజెండాగా చేసుకుని ప్రచారం పతాకస్థాయిలో నడుస్తోంది. పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల, వైఎస్ వివేకా కుమార్తె సునీత న్యాయం చేయాలని కోరుతూ.. కొంగు జాపి ఓటర్లను అభ్యర్థిస్తున్న తీరు మహిళా ఓటర్లను గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం కనిపిస్తోంది.

షర్మిల పోటీతో వైసిపి, టిడిపిలో కలవరం

కడప పార్లమెంటు పరిధిలో కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ నియోజకవర్గాలు ఉన్నాయి. 16 లక్షల మంది ఓటర్లున్నారు. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల, వైసిపి తరపున వైఎస్ అవినాష్‌రెడ్డి, టిడిపి తరపున చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి బరిలో నిలిచారు. 2019 ఎన్నికల్లో వైఎస్ అవినాష్‌రెడ్డికి సుమారు మూడు లక్షల ఓట్ల మెజార్టీ లభించింది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను వైసిపి క్లీన్‌స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో కడప పార్లమెంటు బరిలో వైఎస్ కుటుంబీకులు ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్న నేపథ్యంలో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది.

సెంటిమెంట్ అజెండాతోనే ప్రచారం

వైఎస్ షర్మిల బస్సుయాత్ర పేరుతో ఏకైక అజెండాతోనే ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఇటీవల కడప, పులివెందుల పట్టణాల్లో సాగిన ప్రచారంలో ఐదేళ్ల కిందట తన సోదరి వైఎస్ సునీతకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, సోదరుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి న్యాయం జరగనీయకుండా అడ్డుకుంటున్నారని, ప్రజా బ్యాలెట్ పోరులోనైనా న్యాయం చేయాలని కొంగు జాపి ఓటర్లను అభ్యర్థిస్తున్న అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

క్రాస్ ఓటింగ్ కలవరం

పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల, సోదరి సునీత సెంటిమెంట్ ప్రచారం ధాటికి వైసిపిలో కలవరం రేగింది. కడప, పులివెందుల, మైదుకూరు నియోజకవర్గాల్లోని వైఎస్ వివేకా సన్నిహితులను కలిసి మద్దతును అభ్యర్థిస్తున్నారు. కడప పార్లమెంటు పరిధిలోని పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌కు ఒక ఓటు, వైఎస్ షర్మిలకు మరొక ఓటు చొప్పున వేయాలనే ధోరణి కనిపిస్తోంది. కడప, మైదుకూరు, బద్వేల్, తదితర మిగిలిన నియోజకవర్గాల్లో వైఎస్ షర్మిలకు సెంటిమెంటు ఓట్లు పడే అవకాశాలు ఉన్నాయనే విశ్లేషణ వినిపిస్తోంది. ఇదే జరిగితే వైఎస్ అవినాష్‌రెడ్డి గెలుపును, మెజార్టీని గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని చెప్పొచ్చు.

వైసిపి ప్రచార వేడి

వైఎస్ షర్మిల సోదరీమణుల ప్రచారం ధాటికి వైసిపి నాయకత్వం అప్రమత్తమైంది. పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు, వేముల, వేంపల్లి, చక్రాయపేట మండలాల వారీ ఇన్‌ఛార్జులను నియమించుకుని ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. వైసిపి మద్దతుదారులుగా పేరు కలిగిన నాయకులు అంతగా ఆసక్తి చూపడం లేదనే వాదన వినిపిస్తోంది. వైసిపి ఐదేళ్ల పాలనలో తమకు గుర్తింపు, గౌరవం లభించలేదని కినుక వహించినట్లు తెలుస్తోంది.

అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో పోలీసులు బుధవారం పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో వాహన తనిఖీలు చేపట్టారు. అధిక మొత్తంలో తరలిస్తున్న నగదు, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు చూపకపోవడంతో వాటిని సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా గణపవరం మండలంలో ఎఫ్ఎస్‌టి అధికారులు వాహన తనిఖీలు చేపట్టి రూ.70 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. పాలకొల్లుకు చెందిన ముదునూరి కృష్ణంరాజు తన వాహనంలో ఎటువంటి పత్రాలు లేకుండా నగదు తరలిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన నగదును సీజ్ చేసినట్లు ఎఫ్ఎస్‌టి అధికారి లక్ష్మీ సరస్వతి తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో సుమారు రూ.6.50 లక్షల విలువైన వంద కేసుల మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు మైలవరం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సి.భార్గవ్ తెలిపారు. మద్యాన్ని ఆటోలో తరలిస్తుండగా తక్కెళ్ళపాడు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఆటో డ్రైవర్‌ను విచారించగా తెలంగాణ నుండి ఇబ్రహీంపట్నం వరకు కిరాయికి ఎవరో చెప్తే తీసుకెళ్తున్నట్లు డ్రైవర్ చెప్పాడని భార్గవ్ తెలిపారు. నందిగామలో 306 మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నందిగామకు చెందిన మాడుగుల శాంసన్, షేక్ గౌస్.. మద్యం బాటిళ్లను తెలంగాణ రాష్ట్రం నుంచి అక్రమంగా అశోక్ లేలాండ్ వాహనంలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేశారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

నందిగామలో పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

సిఎం రమేష్ దంపతుల ఆస్తి రూ.395.98 కోట్లు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

అనకాపల్లి లోక్‌సభ బిజెపి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్, ఆయన భార్య శ్రీదేవి ఉమ్మడి ఆస్తి రూ.395.98 కోట్లు. అనకాపల్లి కలెక్టరేట్‌లో బుధవారం నామినేషన్ పత్రంతో పాటు రమేష్ సమర్పించిన అఫిడవిట్ ప్రకారం ఆయన పేర స్థిర, చరాస్తులు రూ.292.05 కోట్లు వున్నాయి. ఇందులో స్థిరాస్తి రూ.252.66 కోట్లు, చరాస్తి రూ.39.39 కోట్లు. అప్పు రూ.71.71 కోట్లు. నికర ఆస్తి రూ.220.33 కోట్లుగా వుంది. భార్య శ్రీదేవి పేర స్థిర, చరాస్తుల మొత్తం రూ.205.54 కోట్లు. దీంట్లో స్థిరాస్తి రూ.193.01 కోట్లు, చరాస్తి రూ.12.53 కోట్లు. అప్పు రూ.29.89 కోట్లు, నికర ఆస్తి రూ.175.64 కోట్లు. సిఎం రమేష్ పేరున రెండు వాహనాలు ఉన్నాయి. ఆయనపై ఏడు కేసులున్నాయి.

నేడు సిఎం జగన్ నామినేషన్

- ముగిసిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల నుంచి వైసిపి అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సాధారణ ఎన్నికలకు ప్రచారంలో భాగంగా కడప జిల్లా నుంచి మేమంతా సిద్ధం పేరుతో సిఎం చేపట్టిన బస్సు యాత్ర బుధవారం శ్రీకాకుళం జిల్లాలో ముగిసింది. గతనెల 27న మొదలైన బస్సు యాత్ర రాష్ట్రంలోని 23 జిల్లాల్లో 86 అసెంబ్లీ నియోజకవర్గాల గుండా 2,100 కిలోమీటర్లు సాగింది. ఈ సందర్భంగా 16 భారీ బహిరంగ సభల్లో జగన్ మాట్లాడారు. అలాగే 9 ప్రాంతాల్లో రోడ్‌షోలను, ఆరు ప్రాంతాల్లో ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. బుధవారం బస్సు యాత్ర ముగించుకున్న సిఎం గురువారం పులివెందులకు వెళ్లి అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాడేపల్లి నుంచి ఉదయం పులివెందులకు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మొదట మాట్లాడనున్నారు. అనంతరం నామినేషన్ వేసి తిరిగి సాయంత్రానికి తాడేపల్లికి చేరుకుంటారు.

టిప్పర్‌పై వచ్చి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-శింగనమల

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం వైసిపి అభ్యర్థి వీరాంజినేయులు టిప్పర్‌పై వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఇటీవల టిడిపి అధినేత టిప్పర్ డ్రైవర్‌కు టికెట్ ఇచ్చారంటూ ఆయనపై మాట్లాడడంతో పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో తాను టిప్పర్ డ్రైవర్‌నే అంటూ వీరాంజినేయులు నామినేషన్ కార్యక్రమానికి ఆ వాహంలో వచ్చి నామినేషన్ వేశారు.

సంపాదకీయం

మరో ఆశాకిరణం

టోరంటోలో జరిగిన క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో మన దేశానికి చెందిన దొమ్మరాజు గుకేష్ సాధించిన విజయం అపూర్వం. క్రీడల్లో భారతదేశం సాధించిన గొప్ప విజయాల్లో ఇది ఒకటిగా నిలిచింది. 17 ఏళ్ల అతి చిన్న వయసులోనే ఈ విజయం సాధించడం ద్వారా చెస్ చరిత్రను తిరగరాసిన గుకేష్, ఈ సంవత్సరం చివర్లో ప్రపంచ ఛాంపియన్ షిప్ కోసం చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో తలపడనున్నాడు. చెస్ దిగ్గజంగా గుర్తింపు పొందిన విశ్వనాధన్ ఆనంద్ తరువాత ఛాలెంజర్‌గా నిలిచిన తొలి భారతీయుడు గుకేష్ కావడం ఈ విజయం యొక్క ప్రాధాన్యతను తెలుపుతోంది.

అతి చిన్న వయసులోనే సాధించిన భారీ విజయం కావడంతో గుకేష్ గెలుపుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. భారత చెస్‌కు ఆశాకిరణంగా, బూస్టర్ షాట్‌గా దిగ్గజ క్రీడాకారులు గుకేష్‌ను అభివర్ణిస్తున్నారు. విశ్వనాధన్ ఆనంద్ తరువాత ఆ స్థాయిలో జాతీయ జెండాను అంతర్జాతీయ వేదికలపై రెపరెపలాడించగల సత్తా ఉన్న క్రీడాకారుడిగా పేర్కొంటున్నారు. ఐదు సార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన విశ్వనాధన్ ఆనంద్ ప్రస్తుతం తన వారసులను తయారు చేసే కృషిలో నిమగ్నమై ఉన్నారు. ఆ కృషి ఫలితమే గుకేష్, ప్రజ్ఞానంద వంటి యువతరం చెస్ ఆటగాళ్ల ఆవిర్భావం! ఆనంద్ స్వస్థలమైన చెన్నైలో తెలుగు కుటుంబంలో జన్మించిన గుకేష్ అండర్ -8 ఛాంపియన్ షిప్‌ను ప్రజ్ఞానంద గెలుచుకున్నప్పుడు చెస్ ఆడటం ప్రారంభించాడు.

గుకేష్ పన్నెండేళ్ల వయసులో గ్రాండ్‌మాస్టర్ హోదాను దక్కించుకున్నాడు. రష్యాకు చెందిన సెర్గి కర్జాకిన్‌కు మాత్రమే అంతకన్న తక్కువ వయసులో ఆ ర్యాంకుకు చేరుకున్న ఘనత ఉంది. 2020లో గుకేష్ చెన్నైలోని అనంద్ వెస్ట్ బ్రిడ్జి అకాడమీలో చేరాడు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన చెస్ క్రీడాకారుడు మాగ్నస్ కార్లసన్‌తో పాటు పలువురిని ఓడించిన ప్రజ్ఞానంద కూడా అక్కడే శిక్షణ పొందుతుండటం గమనార్హం. 2022లో మహాబలిపురంలో జరిగిన ప్రపంచ చెస్ ఒలింపియాడ్‌లో వరుసగా ఎనిమిది విజయాలతో స్వర్ణపతకం సాధించడం ద్వారా గుకేష్ ఫైడ్ ర్యాంకింగ్‌లో దూసుకుపోయాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చెస్ ప్రియులకు తన ఆగమనాన్ని తెలియచేశాడు. క్యాండిడేట్స్ టోర్నీకి ఎంపికైనప్పుడు గుకేష్ టైటిల్ గెలుస్తాడని ఎవ్వరూ ఊహించలేదు. 17 ఏళ్ల ఈ 'పిల్లవాడి' కన్నా నెపోమ్నియాచి, హికారు నకమురా, షాబియానో కరువానా, ప్రజ్ఞానంద వంటి హేమాహేమీలు ఉండటమే దీనికి కారణం.

ఈ ప్రతికూలతలను సైతం అనుకూలంగా మార్చుకున్న గుకేష్ క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో చెలరేగాడు. రెండో రౌండ్‌లో ప్రజ్ఞానందను ఓడించాడు. ఏడో రౌండ్‌లో అలీరెజా ఫిరౌజ్జా చేతిలో ఓటమి పాలయినప్పటికీ నిరాశ చెందకుండా పుంజుకున్నాడు,. 12వ రౌండ్ వరకు గట్టి పోటీ ఇచ్చి పాయింట్ల పట్టికలో నెపోమ్నియాచితో కలిసి ఉమ్మడిగా పాయింట్ల పట్టికలో ఆధిక్యంలో నిలిచాడు. 13వ రౌండ్‌లో అలీరెజా ఫిరౌజ్జాను ఓడించి ప్రతీకారం తీర్చుకున్నాడు. నకుమురాతో జరిగిన చివరి రౌండ్ మ్యాచ్‌ను డ్రాగా ముగించాడు. టైటిల్ కోసం పోటీపడిన మరో జంట నెపోమ్నియాచి, కరువానా కూడా తమ మ్యాచ్‌ను డ్రాగా ముగించడంతో గుకేష్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించాడు. దీంతో దేశమంతా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విజయం ద్వారా ప్రపంచ ఛాంపియన్‌ను ఛాలెంజ్ చేసే అవకాశాన్ని దక్కించుకున్న గుకేష్ ఆ దిశగా దృష్టి పెడుతున్నట్లు ప్రకటించాడు. ప్రస్తుత ఛాంపియన్ డింగ్ లిరెన్, గుకేష్ మధ్య పోటీ ఈ ఏడాది చివర్లో జరగనుంది. ఈ పోటీలో విజయం సాధిస్తే 22 ఏళ్ల వయసులో ప్రపంచ ఛాంపియన్‌గా ఆవిర్భవించిన గ్యారీ కాస్పరోవ్ రికార్డును బద్దలు కొట్టే అవకాశం గుకేష్‌కు లభిస్తుంది. అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో ఓటు వేయడానికి కూడా తగినంత వయసు రాకముందే ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఘనతను దక్కించుకునే అవకాశం ఉంది. ఆ అపురూపమైన క్షణం కోసం భారతదేశంతో పాటు, ప్రపంచమంతా ఎదురుచూస్తోంది. ఇటువంటి అసాధారణ ప్రతిభ ఉన్న క్రీడాకారులకు దేశంలో కొదువ లేదు. గత డిసెంబర్‌లో చెన్నైలో జరిగిన సూపర్ గ్రాండ్ మాస్టర్ టోర్నమెంట్ ద్వారా గుకేష్ క్యాండిడేట్స్ టోర్నీ తలుపు తట్టగలిగాడు. మన దేశం నిర్వహించిన మొట్టమొదటి టోర్నీ ఇదే కావడం గమనార్హం. ఈ టోర్నీ జరగకుంటే గుకేష్ టోరంటోకు వెళ్లగలిగే వాడే కాదు! కేంద్ర ప్రభుత్వమూ, చెస్ ఫెడరేషన్ ఈ విషయంపై ఇప్పటికైనా దృష్టి సారించాలి. దేశ వ్యాప్తంగా మరిన్ని ఎలైట్ టోర్నీలు నిర్వహించాలి. మట్టిలోని మాణిక్యాలను వెలికితీయాలి!

మంచిమాట

ఆరోగ్యాన్ని ఎప్పుడూ ఆదాయ వనరుగా చూడరాదు. అది ప్రాథమిక మానవ హక్కు

- నెల్సన్ మండేలా

వృద్ధిరేటు ఆరాధన నిరర్థకం

ప్రపంచంలోనే అతి వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఉందని చెప్పుకుంటున్నాం. కాని అదే సమయంలో మన దేశంలో పేదరికంలో మగ్గిపోతున్న వారి సంఖ్య కూడా పెరిగిపోతోంది. మరీ ముఖ్యంగా, మోడీ హయాంలో పేదరికం మరింత ఎక్కువగా పెరిగిపోతోంది. మోడీ అనుసరించే విధానాలకి నయా ఉదారవాద విధానాలే మొత్తంగా సంక్షోభంలో పడడం తోడైంది. ఇటువంటి సమయంలో కూడా ప్రభుత్వాలు ఇంకా వృద్ధిరేటు పెంచడం గురించే ఎందుకు పాకులాడుతున్నాయి? సంపద వ్యత్యాసాలను తగ్గించడం గురించి, వేతనాల వాటా పెంచడం గురించి మిల్ వంటి ఆర్థికవేత్తలు సూచించినదానిని ఎందుకు పట్టించుకోవడం లేదు? ఇది మొదటి ప్రశ్న. పేదరికం పెరుగుతున్నకొద్దీ దేశంలో స్థూల డిమాండ్ తగ్గిపోతుంది. అటువంటప్పుడు వృద్ధిరేటును కొనసాగించడం ఏవిధంగా సాధ్యపడుతుంది? ఇది రెండో ప్రశ్న.

ప్రజాప్రభాతం



ప్రభాత్ పట్నాయక్

ఆధునిక కాలంలోని ఉదారవాద మేథావులలో అగ్రగణ్యులలో జాన్ స్టువర్ట్ మిల్ ఒకరు. ఆర్థికశాస్త్రం గురించి, తత్వశాస్త్రం గురించి ఆయన చాలా ఎక్కువగా రచనలు చేశాడు. జీవితపు చివరి దశలో తన భార్య హారియట్ టైలర్ మిల్ ప్రభావంతో సోషలిజం వైపు దగ్గరయ్యారు. ఐతే అతడిని ఎక్కువగా ఆకర్షించింది సహకార సోషలిజం. ఏదేమైనా, ఉదారవాద మేథావులలో అగ్రగణ్యుడిగా అతడిని పరిగణిస్తారు. మిల్ కాలం నాటి ఆర్థికవేత్తలను ఒక భయం వెంటాడుతూ వుండేది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒక దశలో అనివార్యంగా ఉత్పత్తిలో వృద్ధి నిలిచిపోయి, అదే స్థాయిలో ఉత్పత్తి కొనసాగుతుంది అన్నదే వారి భయం. దానివలన అదనంగా పెట్టుబడి పోగుబడదు. ఐతే మిల్ మాత్రం అటువంటి ఎదుగూ బొదుగూ లేని దశ గురించి పెద్ద ఆసక్తి చూపలేదు. దానికన్నా ఆర్థికవేత్తలు పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆదాయాలను మరింత మెరుగుగా పంపిణీ చేయడం మీద, కార్మికులకు ముట్టే ప్రతిఫలాన్ని అంతకంతకూ పెంచడం మీద దృష్టి పెట్టడం ప్రయోజనకరం అని అతడు సూచించాడు. దానిని పక్కనబెట్టి నిరంతరం ఉత్పత్తిలో వృద్ధి కొనసాగించడం మీదనే కేంద్రీకరించడం వలన ఉపయోగం ఉండదని భావించాడు.

ఆనాటి ఉదారవాద ఆర్థికవేత్తల వైఖరితో పోల్చితే అందుకు పూర్తి భిన్నంగా నేటి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలు, భారతదేశంతో సహా వివిధ జాతీయ ప్రభుత్వాలు జిడిపి వృద్ధి రేటు మీదనే దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. ఒకపక్క పేదరికం వేగంగా పెరుగుతోందని అనుభవాలు తెలుపుతున్నా, ఆదాయాల పున:పంపిణీ గురించి కాని, వేతనాల పెంపుదల గురించి కాని ఆనాటి ఉదారవాద ఆర్థికవేత్తలు చేసిన సూచనలను కూడా ఏమాత్రమూ పట్టించుకోడం లేదు.

ఒకప్పుడు మన వంటి దేశాలలో నిరుద్యోగాన్ని, పేదరికాన్ని తగ్గించడానికి అధిక వృద్ధిరేటు సాధించడం అవసరం అన్న అభిప్రాయం ఉండేది. ఉత్పత్తిలో పెరుగుదల సాధించడానికి, కార్మికుల వేతనాలను పెంచడానికి నడుమ ఎటువంటి ఘర్షణా లేదని భావించేవారు. అధిక వృద్ధిరేటు సాధిస్తే, అది ఉపాధి అవకాశాలు పెరగడానికి దారి తీస్తుందని, దానివలన నిరుద్యోగ సైన్యం తగ్గడమే గాక, కార్మికుల అవసరం పెరుగుతుందని, దాని ఫలితంగా కార్మికుల వేతనాలను కూడా పెంచవలసి వస్తుందని భావించేవారు.

ఐతే ఈ అభిప్రాయంలో పస లేదు. ఉత్పత్తి వృద్ధిరేటు పెరడం అనేది మాత్రమే చూస్తే సరిపోదు. ఆ వృద్ధి స్వభావం ఏమిటన్నది కూడా చూడాలి. ఏ సరుకుల ఉత్పత్తిలో వృద్ధి ఉంది, ఏ రంగాలలో వృద్ధి ఉంది, ఏ వర్గాల డిమాండ్‌కు అనుగుణంగా ఆ వృద్ధి ఉంది అన్నది కూడా చూడాలి. ఒకవేళ వ్యవసాయం, చిన్న ఉత్పత్తుల రంగం వంటి రంగాలలో వృద్ధి గనుక జరిగితే అది గణనీయంగా ఉపాధి అవకాశాలను పెంచుతుంది. కాని నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం, చిన్న ఉత్పత్తుల రంగం నిరంతరం సంక్షోభంలోనే కొట్టుమిట్టాడుతూ వుంటాయి. అంతే కాదు. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా, దేశంలో ఆర్థిక మిగులు మీద బతికేవారి (సంపన్నులు) వినిమయ అవసరాలకు అనుగుణంగా వృద్ధి ఎక్కువగా ఉంటుంది. ఈ రంగాలలో ఉపాధి కల్పనకు అవకాశాలు తక్కువగా ఉంటాయి. పైగా నిరంతరం కొత్త కొత్త మోడల్స్ మార్కెట్ లోకి దిగుతూ, కొత్త టెక్నాలజీని వాడుతున్నందు వలన ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుతూపోతాయి. అంటే నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థలో జిడిపి వృద్ధిరేటు అధికంగా ఉన్నా, ఉపాధి అవకాశాలలో పెరుగుదల స్వల్పంగానే ఉంటుంది. ఒక్కోసారి ఉత్పత్తి పెరుగుదలలో స్వల్ప శాతం మేరకు కూడా ఉపాధి అవకాశాలు పెరగవు. దీనినే మనం ఉపాధి రహిత అభివృద్ధి అంటాం. ఇంకోవైపు జనాభా పెరుగుతూ వుంటుంది. దానితోబాటు కార్మికజనం సంఖ్య పెరిగిపోతూ వుంటుంది. అందుచేత నయా ఉదారవాద వ్యవస్థలో వృద్ధి రేటు ఎక్కువగా ఉన్నా, దానివలన కలిగే అదనపు ఉపాధి అవకాశాలు అత్యల్పంగా ఉండడంతో ఉన్న ఉద్యోగాల సంఖ్యతో పోల్చినప్పుడు నిరుద్యోగుల సంఖ్య సాపేక్షంగా తగ్గకపోగా మరింత పెరిగిపోతుంది. దాని ఫలితంగా పని చేస్తున్న కార్మికుల వేతనాలు సైతం పెరగకపోగా తగ్గడం మొదలౌతుంది. ఆ విధంగా కార్మికవర్గం మరింత పేదరికంలోకి దిగజారిపోతుంది.

ప్రస్తుతం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో జరుగుతున్నదిదే. ప్రపంచంలోనే అతి వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఉందని చెప్పుకుంటున్నాం. కాని అదే సమయంలో మన దేశంలో పేదరికంలో మగ్గిపోతున్న వారి సంఖ్య కూడా పెరిగిపోతోంది. మరీ ముఖ్యంగా, మోడీ హయాంలో పేదరికం మరింత ఎక్కువగా పెరిగిపోతోంది. మోడీ అనుసరించే విధానాలకి నయా ఉదారవాద విధానాలే మొత్తంగా సంక్షోభంలో పడడం తోడైంది. ఇటువంటి సమయంలో కూడా ప్రభుత్వాలు ఇంకా వృద్ధిరేటు పెంచడం గురించే ఎందుకు పాకులాడుతున్నాయి? సంపద వ్యత్యాసాలను తగ్గించడం గురించి, వేతనాల వాటా పెంచడం గురించి మిల్ వంటి ఆర్థికవేత్తలు సూచించినదానిని ఎందుకు పట్టించుకోవడం లేదు? ఇది మొదటి ప్రశ్న. పేదరికం పెరుగుతున్నకొద్దీ దేశంలో స్థూల డిమాండ్ తగ్గిపోతుంది. అటువంటప్పుడు వృద్ధిరేటును కొనసాగించడం ఏవిధంగా సాధ్యపడుతుంది? ఇది రెండో ప్రశ్న.



మొదటి ప్రశ్నకు సమాధానం తేలికే. నయా ఉదారవాదం మిల్ వంటి ఆర్థికవేత్తలు చెప్పిన సూచనలను అంగీకరించదు. నయా ఉదారవాద వ్యవస్థలో సరుకుల, సేవల సంచారం, పెట్టుబడి సంచారం ఎటువంటి ఆంక్షలూ లేకుండా దేశాల ఎల్లలు దాటి యథేచ్ఛగా సాగిపోతూ వుంటాయి. దీని పర్యవసానంగా ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం జోక్యం చేసుకునే తీరులో మార్పు వస్తుంది. అంతవరకూ ప్రభుత్వ జోక్యంతో కార్మికులకు ఆదాయాలు వున్న దాంట్లో కాస్త మెరుగ్గా పొందే అవకాశం ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం కార్మికుల తరఫున ఏవిధంగా జోక్యం కల్పించుకున్నా దానిని నయా ఉదారవాదం అంగీకరించదు. అందుచేత ప్రభుత్వం ఇప్పుడు వృద్ధిరేటును పెంచడం గురించే మాట్లాడుతూ వుంటుంది. ఆ సాకుతో కార్పొరేట్ల ప్రయోజనాలను నెరవేర్చే తన చర్యలను సమర్ధించుకోవచ్చు. మరోపక్క వృద్ధిరేటు పెరిగితే ఆటోమేటిక్‌గా ఉపాధి అవకాశాలు పెరిగిపోతాయన్న భ్రమను కూడా ప్రచారంలో పెడుతుంది. ఈ వాదన వాస్తవమా కాదా అన్నది నయా ఉదారవాద వ్యవస్థకు అనవసరం. దానితో నిమిత్తం లేకుండా ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్, మన ప్రభుత్వం వంటి నయా ఉదారవాద ప్రభుత్వాలు ప్రచారం చేసే ఆర్థిక సిద్ధాంతం ఇది.

ఇక రెండో ప్రశ్న: అసమానతలు, పేదరికం పెరిగిపోతే దాని ప్రభావం తప్పకుండా జిడిపి వృద్ధిరేటు మీద పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా నేడు నయా ఉదారవాదం సంక్షోభంలో పడింది ఇందుకే. దీని వల్లనే ఇప్పుడు వాళ్ళకి దిక్కు తోచడం లేదు. ఎలా బైటపడాలో తెలియడం లేదు. డిమాండ్‌లో పెరుగుదల నిలిచిపోవడంతో అది అధికోత్పత్తికి దారితీసింది. ఇదే పరిస్థితి భారతదేశంలో కూడా నెలకొని వుంది.

అనేకమంది నిపుణులు మన దేశ వృద్ధిరేటును అతిగా అంచనా వేస్తున్నారన్న సంగతిని అంగీకరిస్తున్నారు. ఎందుకు ఆ విధంగా అతి అంచనాలు వేయడం జరుగుతోందన్న విషయంపై వీరంతా తలా ఒక కారణం చూపిస్తున్నారు. వాటి మాటెలాగున్నా, అతి అంచనా వేయడం జరుగుతోందని మాత్రం అందరూ అంగీకరిస్తున్నారు. ఉన్న వృద్ధి రేటు కన్నా ఎంత ఎక్కువగా ఈ అంచనాలు ఉంటున్నాయి అన్నది ఇక్కడ ప్రశ్న. వీరిలో కొందరు వున్న వృద్ధి కన్నా సుమారు 2 శాతం అదనంగా వృద్ధి వున్నట్టు చూపిస్తున్నారంటూ చెప్తున్నారు. వీరంటున్నదానిని బట్టి చూసినా ఇప్పటి వృద్ధిరేటు నయా ఉదారవాద పూర్వపు దశ లోని వృద్ధిరేటు కన్నా పెద్ద ఎక్కువేమీ కాదు. దాని గురించి చెప్పుకోడానికేమీ లేదు.

మాజీ ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్. అశోకా మోడీ, ప్రణబ్ సేన్ (ఇతడు మాజీ ప్రధాన గణాంకాధికారి) వంటి అనేకమంది నిపుణులు మన దేశ వృద్ధిరేటును అతిగా అంచనా వేస్తున్నారన్న సంగతిని అంగీకరిస్తున్నారు. ఎందుకు ఆ విధంగా అతి అంచనాలు వేయడం జరుగుతోందన్న విషయంపై వీరంతా తలా ఒక కారణం చూపిస్తున్నారు. వాటి మాటెలాగున్నా, అతి అంచనా వేయడం జరుగుతోందని మాత్రం అందరూ అంగీకరిస్తున్నారు. ఉన్న వృద్ధి రేటు కన్నా ఎంత ఎక్కువగా ఈ అంచనాలు ఉంటున్నాయి అన్నది ఇక్కడ ప్రశ్న. వీరిలో కొందరు వున్న వృద్ధి కన్నా సుమారు 2 శాతం అదనంగా వృద్ధి ఉన్నట్టు చూపిస్తున్నారంటూ చెప్తున్నారు. వీరంటున్నదానిని బట్టి చూసినా ఇప్పటి వృద్ధిరేటు నయా ఉదారవాద పూర్వపు దశ లోని వృద్ధిరేటు కన్నా పెద్ద ఎక్కువేమీ కాదు. దాని గురించి చెప్పుకోడానికేమీ లేదు.

ఇక్కడ ఏ స్థాయిలో వృద్ధిరేటు ఉంది అన్న అంశం కన్నా, వృద్ధిరేటు పెరుగుదల వేగం తగ్గుతున్నది ఏ రేటులో ఉంది అన్నదే ప్రధానాంశం. అధికారిక గణాంకాలను బట్టి చూద్దాం. 2001-2012 మధ్య కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ స్థూల విలువ ఏడాదికి 6.7 శాతం చొప్పున పెరుగుదల నమోదు చేసింది. 2012-2019 మధ్య కాలంలో (అంటే కోవిడ్ మహమ్మారి ప్రభావం పడే ముందు వరకూ) ఈ పెరుగుదల రేటు 5.4కి పడిపోయింది. కోవిడ్ ప్రభావం నుండి ఆర్థిక వ్యవస్థ కోలుకున్న అనంతరం, అంటే 2022-23 నాటికి ఈ వృద్ధిరేటు ఇంకా 5.4 శాతమే వుంది. అంటే ఆర్థిక వ్యవస్థ మందగిస్తోంది.

ఈ మాంద్యం ఆశ్చర్యం కలిగించేదేమీ కాదు. ఆదాయాల అసమానతలు పెరిగిపోతూ, మిగులులో కార్మికుల వాటా తగ్గిపోతూ వున్నప్పుడు దేశంలో స్థూల డిమాండ్ పడిపోతుంది. పెట్టుబడిదారుల దగ్గరకు చేరిన అదనపు సంపదను వాళ్ళు మళ్ళీ పెట్టుబడి పెట్టి సంపద వృద్ధికి తోడ్పడతారు అని ఆశించడం ఇప్పటి పరిస్థితుల్లో అవాస్తవికమే ఔతుంది. సరుకులకు డిమాండ్ తగినంత పెరుగుతూన్నప్పుడే ఏ పెట్టుబడిదారుడైనా అదనంగా పెట్టుబడులు పెట్టడానికి సిద్ధపడతాడు. లేదా ప్రభుత్వం జోక్యం కల్పించుకుని అదనంగా వ్యయం చేయడానికి సిద్ధపడాలి. నయా ఉదారవాద వ్యవస్థ ప్రభుత్వ జోక్యాన్ని అనుమతించదు. పేదరికం పెరుగుతున్నకొద్దీ అదనపు డిమాండ్ తగ్గుతుందే తప్ప పెరగదు. అందుచేత కార్పొరేట్లు దేశ ఆర్థిక వృద్ధిరేటు వేగాన్ని పెంచే సాధనాలుగా వ్యవహరిస్తారు అని చేసే వాదన కొరగానిది.

అందుచేత జిడిపి వృద్ధిరేటు పట్ల ఆరాధన కలిగివుండడం వలన అది నయా ఉదారవాద వ్యవస్థలో పేదరికం పెరుగుదలనేమీ అరికట్టలేదు. కనీసం వున్న వృద్ధి రేటునైనా పడిపోకుండా నిలబెట్టనూ లేదు.

(స్వేచ్ఛానుసరణ)

ఈ పోరాటం మహిళల భద్రత కోసం

బిజెపి చెప్తున్న మహిళా భద్రత ఒక జుమ్లా మాత్రమే. బిజెపి పాలనలో గత పదేళ్లలో దేశంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయంటున్నారు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణీ అలీ. దేశానికి పతకాలు తెచ్చిపెట్టిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీపై ఫిర్యాదులు చేసినా, నిరసన తెలుపుతున్నా ఇటు బిజెపి, అటు ప్రధాని మోడీ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మహిళలపై వేధింపులకు పాల్పడిన నిందితులకు అనుకూలంగా మాట్లాడుతున్నారు. దేశాన్ని రక్షించుకోవడానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కీలకమైన ఈ ఎన్నికలలో... ప్రజలకు అండగా నిలుస్తున్న, పోరాడుతున్న వామపక్షాలను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా వుందంటున్న మాజీ ఎంపీ, 'ఐద్వా' పూర్వ జాతీయ అధ్యక్షురాలు సుభాషిణీ అలీ 'దేశాభిమాని' ప్రతినిధితో ముచ్చటించారు. ఆ వివరాలు...

ఇంటర్వ్యూ

మోడీ నేతృత్వంలోని బిజెపి పాలనలో మహిళల భద్రతపై మీరేం అనుకుంటున్నారు?

బిజెపి చెప్తున్న మహిళా భద్రత అనేది అబద్ధం. గత పదేళ్లలో భారతదేశంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి. నిందితుల్లో చాలా మంది బిజెపి వారేనన్న విషయాన్ని గమనించాలి. మహిళలపై దాడులు చేసేవారికి, మహిళలను చిత్రహింసలకు గురిచేసే వారికి రక్షణ కల్పించడమే బిజెపి వైఖరి. మణిపూర్‌లో మహిళలపై చోటుచేసుకున్న హింసను చూశాం. ప్రభుత్వం నుంచి అవసరమైన సాయం అందక వారు నేటికీ శిబిరాల్లోనే తల దాచుకుంటున్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై మహిళా రెజ్లర్లు నిరసన తెలుపుతున్నప్పటికి బిజెపి, ప్రధాని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

మోడీ నియోజకవర్గమైన వారణాసిలో బిజెపి మహానగర్ ఐటీ సెల్ కన్వీనర్, అతని గ్యాంగ్ కలిసి ఓ ఐఐటీ విద్యార్థినిపై వేధింపులకు పాల్పడ్డారు. కేసు పెట్టకుండా ఫిర్యాదును వెనక్కి తీసుకోవాల్సిందిగా వారు ఆమెను ఒత్తిడి చేశారు. ఎట్టకేలకు విద్యార్థుల నిరసనలతో నిందితులను అరెస్టు చేశారు. హత్రాస్‌లో 19 ఏళ్ల దళిత యువతిపై నలుగురు అగ్రవర్ణాల వారు అత్యాచారానికి తెగబడడమేగాక, ఆమెను హత్య చేశారు. అయితే ఆ యువతి అబద్ధం చెప్పిందంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి నిందితులకు అనుకూలంగా మాట్లాడారు.

బిజెపి ప్రభుత్వంలో మహిళలకు న్యాయం జరుగుతుందన్న, రక్షణ లభిస్తుందన్న విశ్వాసం లేదు. వారు మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు జీవిత భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛ, వారసత్వ ఆస్తి హక్కును సైతం నిరాకరిస్తారు. మా పోరాటం మహిళల భద్రత కోసమే.

న్యాయం కోసం మహిళలు చేస్తున్న పోరాటంలో వామపక్షాల పాత్ర ఏమిటి?

మహిళల సమస్యలపై నిలబడేందుకు, అవసరమైన సహాయం అందించడానికి వామపక్షాలు ఎప్పుడూ సిద్ధంగా వున్నాయి. గుజరాత్ మారణహోమ సమయంలో సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్ బానో గురించి అందరికీ తెలిసిందే. ఈ దారుణం జరిగాక నిందితులను పట్టుకునేందుకు ఎనిమిదేళ్లు పట్టింది. ఘటన జరిగిన రెండో రోజున బృందా కరత్, మరియం ధావలే బిల్కిస్ బానోను కలిశారు. కేసు విచారణకు అన్ని విధాలా సహకరిస్తామని వారామెకు భరోసా ఇచ్చారు. అప్పటికి బిల్కిస్ బానోకు 21 ఏళ్ల. అయితే, నిందితులు 15 ఏళ్లుగా జైల్లో ఉన్నారని, వారు 'సంస్కారీ బ్రాహ్మణులు' అని పేర్కొంటూ గుజరాత్ ప్రభుత్వం వారిని నిర్దోషులుగా విడుదల చేసింది. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎర్రకోట బురుజు నుంచి ప్రసంగిస్తూ బిజెపి పాలనలో మహిళలు సురక్షితంగా వున్నారని చెప్పుకున్నారు. కాగా, ఇది జరిగిన ఏడాదిన్నర తర్వాత నిందితులకు మళ్లీ జైలుశిక్ష విధించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

దేశంలో మైనారిటీలపై జరుగుతున్న హింసకు సంబంధించి...

మైనారిటీల పట్ల మోడీ, బిజెపి అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను మనం అర్థం చేసుకోవాలి. కేరళకు వచ్చి తమకు నచ్చిన ఆహారం తినొచ్చని చెబుతున్న బిజెపి నేతలు ఉత్తరాదిలో మాత్రం అందుకు అనుమతించరు. ఇంట్లో గొడ్డు మాంసం వుందన్న సాకుతో మైనారిటీలను కొట్టి చంపిన ఘటనలు ఎన్నో వున్నాయి.

మతం వారికి ఓట్లు రాబట్టే సాధనం. అంతేగాక, వారు చెప్తున్న అందరికీ న్యాయం అనేది ఒక హామీ మాత్రమే. మోడీ ముఖ్యమంత్రిగా వున్న సమయంలో గుజరాత్‌లో అల్లర్లు జరిగాయి. ఆయన ప్రధానమంత్రిగా వున్న సమయంలో మణిపూర్‌లో మైనారిటీ మహిళలను నగ్నంగా వీధుల్లో ఊరేగించిన సంగతి కూడా గుర్తుంచుకోవాలి.

బిజెపి మళ్లీ వస్తుందన్న ప్రచారం జరుగుతోంది....

ప్రధాన మీడియా బిజెపి గుప్పెట్లో వున్నందున మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తుందనే ప్రచారం జాతీయ మీడియాలో జరుగుతోంది. కాని వాస్తవం అది కాదు. దేశంలో ఆకలి, నిరుద్యోగం, మహిళల అభద్రత, నియంతృత్వ భయం వంటి అంశాలపై చర్చిస్తున్నారు. అంతేగాక...రాజ్యాంగ హక్కుల నిరాకరణ, రాజ్యాంగ సంస్థల విధ్వంసాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు.

విపక్షాల ఐక్యత అసాధ్యమైన ఉత్తరప్రదేశ్‌లో కొంతమేర ఐక్యత కుదురుతుందన్నది విపక్షాల ఆశ. బీహార్ లోనూ విపక్షాల కూటమిపై ఆసక్తి పెరిగింది. తొలి దశలో ఎన్నికలు పూర్తయిన తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని కూటమి గతం కంటే బలపడింది. ఈసారి బిజెపికి సీట్లు తగ్గుతాయనడంలో సందేహం లేదు.

బిజెపికి వామపక్షాలు ఎలా ప్రత్యామ్నాయం కాగలవు?

బిజెపికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో సిపిఎం ఎప్పుడూ ముందుంటుంది. ఉదాహరణకు, సిఎఎ ని అమలు చేయబోమని కేరళ ముఖ్యమంత్రి మొదట ప్రకటించారు. సిఎఎ కి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రైతుల పోరాటంలో కిసాన్ సభ చురుకైన పాత్ర పోషిస్తోంది. కార్మికుల సమస్యలపై సిఐటియు సమరశీలంగా పోరాడుతోంది. ఇది ప్రజలు గమనిస్తూనే వున్నారు.

దేశాన్ని రక్షించుకోవడానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఈ ఎన్నికలు కీలకమైనవి. ఈ సమయంలో... ప్రజలకు అండగా నిలుస్తున్న వామపక్షాలను శాసనసభలకు, లోక్‌సభకు పంపించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

మలేరియా కట్టడిలో మనం

సందర్భం

ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు ఏప్రిల్ 25న 'ప్రపంచ మలేరియా దినం' నిర్వహిస్తున్నాయి. ప్రపంచ దేశాలు 2000 సంవత్సరం నుంచి మలేరియా నిర్మూలన, రోగ నిర్ధారణ, వైద్య రంగాల్లో గుణాత్మక ఫలితాలను సాధించి పిల్లలతో పాటు పెద్దలనూ మలేరియా నుంచి కాపాడుకుంటున్నాయి. ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 106 దేశాల్లో 330 కోట్ల మంది మలేరియా అంచున ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. 2021లో విశ్వవ్యాప్తంగా 6.27 లక్షల మలేరియా కారణ మరణాలు సంభవించడం విచారకరం.

ప్రపంచ దేశాలు మలేరియా నిర్మూలనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని, కొన్ని దేశాలు 'మలేరియా రహిత దేశాలు'గా ప్రకటించబడ్డాయని ఐక్యరాజ్యసమితి అభినందన పూర్వకంగా హర్షాన్ని వ్యక్తం చేసింది. వరుసగా మూడేళ్ల పాటు మలేరియా కేసులు నమోదుకాని దేశాలను 'మలేరియా రహిత దేశాలు'గా ఐరాస ప్రకటిస్తున్నది. 2007లో యూఏఈ, 2016లో శ్రీలంక లాంటి 9 దేశాలు, నేడు 43 దేశాలను ఐరాస జీరో మలేరియా దేశాలుగా ప్రకటించింది. 2025 నాటికి మరి కొన్ని దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు పరుస్తున్నాయి. 2019లో మలేరియా కేసులు బయటపడుతున్న 87 దేశాల్లో 46 దేశాలు 10 వేల కన్నా తక్కువ కేసులను నమోదు చేశాయని, 2000లో 26 దేశాలు మాత్రమే ఉన్నాయని ఐరాస గుర్తుచేసింది. 2020 నాటికి మరో 24 దేశాలు గత మూడేళ్లుగా మలేరియా కేసులు నమోదు కాలేదని, వీటిలో 11 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరాయని వివరించింది. చైనా, ఇరాన్, మలేషియా లాంటి మరో 8 దేశాలు 2020 నాటికి 'జీరో మలేరియా' దేశాలుగా గుర్తింపు పొందాయి. భూటాన్, కోస్టారికా, నేపాల్‌లు ఏడాదికి 100 లోపు కేసుల నమోదుతో మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి.

2027 నాటికి ఇండియా 'మలేరియా రహిత దేశం'గా వుండాలన్నది మన లక్ష్యం. మలేరియాకు కారణమైన దోమ కాటును నివారించడం ప్రథమ కర్తవ్యంగా బావించాలి. దోమ కాటు నివారణకు దోమ తెరలు, దోమలను వికర్షించే క్రీమ్‌లు/ద్రవాలు/కాయిల్స్/మ్యాట్స్ వాడటం, శరీరాన్ని కప్పేలా దుస్తులు ధరించడం, తలుపులు కిటికీలకు ఇనుప నెట్లు అమర్చుకోవడం లాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మురికి నీటి నిల్వలు లేకుండా స్వచ్ఛ భారత్ నిర్వహించడం లాంటివి మలేరియా నిర్మూలనకు దోహదపడతాయి.

మలేరియా నివారించదగిన వ్యాధి. సరైన అవగాహనతో అడ్డుకట్ట వేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. మలేరియా సోకినా భయపడకుండా అందుబాటులో ఉన్న సరైన చికిత్సతో సకాలంలో వైద్య సలహాలు తీసుకుంటే ప్రాణాపాయం తప్పుతుంది. కరోనా విపత్తు విజృంభణతో మలేరియా లాంటి వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి రావచ్చని మరువరాదు. మలేరియాను సమర్థవంతంగా కట్టడి చేయడానికి దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిర్ధారణ, సరైన చికిత్సల పట్ల ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవడంతో పాటుగా అవసర నిధుల కేటాయింపు సమయానుకూలంగా జరగాలి. మలేరియాకు చికిత్స కన్న నివారణే సులభమని గమనిస్తూ, మలేరియా రహిత భారతదేశ నిర్మాణంలో మనందరం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని సుసాధ్యం చేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, సెల్ : 9949700037

మీ రచనలను పంపాల్సిన మెయిల్ : editpageps@ gmail.com

తారకరామ నిర్వాసితులపై నిర్లక్ష్యం

- పరిహారం, పునరావాసానికి రూ.193.21కోట్లు అవసరం
- అదిగో.. ఇదిగో అంటూనే వైసిపి ఐదేళ్లు కాలక్షేపం
- అంతకు ముందు బాబు వైఖరీ అంతే
- ఎన్నికల వేళ నిలదీతలు

పూర్తికాని 'తారకరామ' ప్రాజెక్టు నిర్మాణం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లాలోని తారకరామ తీర్థసాగర్ నిర్వాసితులపై నాడు చంద్రబాబు, నేడు జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించాయి. ఐదేళ్లుగా అదిగో ఇదిగో అంటూ కాలక్షేపం చేసుకొచ్చిన వైసిపి ప్రభుత్వం ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనే అభివృద్ధి చెందాయంటూ కితాబిచ్చేస్తోంది. ఇవన్నీ వట్టిమాటలు కావడంతో నిర్వాసితులు... అధికార పార్టీ నాయకులపై అగ్గిమీద గుగ్గిలమౌతున్నారు. రెండు నెలల క్రితం తారకరామతీర్థసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులు స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలను చుట్టుముట్టి ప్రశ్నించడమే ఇందుకు తార్కాణంగా. పదేళ్లు అధికారంలో ఉండి పట్టించుకోని చంద్రబాబు తాజాగా ఎన్నికల ప్రచారంలో తారకరామ ప్రాజెక్టు నిర్మాణ పనులు, నిర్వాసిత సమస్యలపై మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఎన్నికల వేళ ప్రాజెక్టు పూర్తిచేయకపోవడంపై రాజకీయ చర్చనడుస్తోంది.

జిల్లాలో నాలుగు మండలాల పరిధిలో 24 వేల ఎకరాలకు సాగునీరు, విజయనగరం వాసులకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు 2004లో రామతీర్థసాగర్ నిర్మాణం చేపట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా అప్పట్లోనే నెల్లిమర్ల మండలం కోరాడపేట, పడాలపేట, ఆత్మారాముని అగ్రహారం గ్రామాలను పూర్తిగా ముంపు ప్రాంతాలుగా గుర్తించారు. సారిపల్లి వాసులు పూర్తిగా భూములు కోల్పోతారని ఆ రిపోర్టులో పేర్కొన్నారు. భూములన్నీ పోయాక ఊళ్లో ఉండి తామేం చేస్తామన్నది సారిపల్లి వాసుల వాదన. ఈ నేపథ్యంలో తమను ప్రత్యేకంగా ఆదుకోవాలంటూ ఆ గ్రామస్తులు కోరారు. ఇందుకు నాటి టిడిపి, అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాలతోపాటు వైసిపి కూడా అంగీకరించినప్పటికీ ఆచరణలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. అటు పూర్తి ముంపు గ్రామాల గురించి కూడా పట్టించుకోలేదు. ప్రభుత్వం గుర్తించిన మూడు ముంపు గ్రామాల నిర్మాణ విలువ (స్ట్రక్చరల్ వేల్యూ) రూ.34.46 కోట్లుగా అప్పట్లో లెక్కించారు. ప్రస్తుతం దీని విలువ సుమారు నాలుగు రెట్లు పెరిగి ఉంటుంది. కోరాడపేటలోని 171 కుటుంబాలవారికి పునరావాస కాలనీ నిర్మించేందుకు చాలా ఏళ్ల క్రితమే 19.6 ఎకరాల భూమిని గుర్తించారు. ఇంటి నిర్మాణానికి రూ.2.84 లక్షల చొప్పున మంజూరు చేస్తామంటూ అప్పట్లో ఇచ్చిన హామీ గాలికి వదిలేశారు. ఇక పడాలపేట, ఎటి అగ్రహారం గ్రామాల నిర్వాసితులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద కుటుంబానికి రూ.6.75లక్షల చొప్పున చెల్లించేందుకు 2012 నాటి ప్రభుత్వం ప్రతిపాదించగా నిర్వాసితులు ఇందుకు సమ్మతించారు. ఈ లెక్కన రెండు గ్రామాల్లోని 648 కుటుంబాలకు మొత్తం రూ.43.74 కోట్ల మేర విడుదల చేయాలి. అది కూడా అమలుకు నోచుకోలేదు. సారిపల్లిలోని ప్రజలంతా ఇళ్లు తప్ప సర్వం కోల్పోతున్నందుకు ప్రత్యేక ఆర్థిక సాయం చేస్తామంటూ గతంలో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ లెక్కన మొత్తం 1450 కుటుంబాలకు రూ.75.69 కోట్లు అవసర మౌతుందని అధికారులు అంచనా రూపొందించి ఏళ్లు గడుస్తున్నాయి. ఈ నాలుగు గ్రామాల వారికి వివిధ రూపాల్లో ప్రభుత్వం సుమారు రూ.193.21 కోట్ల మేర విడుదల చేయాల్సి ఉండగా, ఇందుకు జగన్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కించింది ఫిబ్రవరి లో నిర్వహించిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో స్పష్టత ఇవ్వలేదు. ఏళ్ల తరబడి ఎదురు చూసిన సారిపల్లి నిర్వాసితులు మార్చి 6వ తేదీన ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ గ్రామానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌లను నిలదీశారు. ఎప్పుడూ హామీలు తప్ప అమలు చేయడం కనిపించడం లేదంటూ మండిపడ్డారు. మరోవైపు టిడిపి కూడా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించింది. వాస్తవానికి టిడిపి హయాంలో ఈ సమస్యకు పరిష్కారం చూపి ఉంటే నిర్వాసితులకు న్యాయం జరిగేది. తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు... అన్నట్టుగా బాబు తాను చేసిన తప్పులను నిర్లక్ష్యాన్ని పక్కనబెట్టి వైసిపిపై విమర్శలు చేయడం వల్ల ఉపయోగ మేముంటుందని జనం చర్చించుకుంటున్నారు. ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలనే చర్చ కూడా నడుస్తోంది.

కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కామ్ ప్రణాళిక బద్ధంగా జరిగిందని ఇడి ఆరోపించింది. కవితకు వ్యతిరేకంగా బలమైన ఆధారాలు ఉన్నాయని, ఆ ఆధారాలను కోర్టుకు సమర్పించినట్లు తెలిపింది. అందువల్ల ఆమెకు బెయిల్ ఇవ్వొద్దని రౌస్ అవెన్యూ కోర్టును కోరింది. ఇడి కేసులో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మూడో రోజు బుధవారం ఇడి తరపున జోహెబ్ హుస్సేన్ దాదాపు గంటన్నర పాటు సుదీర్ఘ వాదనలు వినిపించారు. కవిత తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. దాదాపు మూడు రోజులుగా ఇడి వాదనలు కొనసాగించడంపై అభ్యంతరం తెలిపారు. తాము వాదనలను లిఖితపూర్వకంగా రిజాయిండర్ రూపంలో కోర్టుకు సమర్పిస్తామని చెప్పారు. దీంతో ఇరువైపు వాదనలు ముగిస్తున్నట్లు స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా వెల్లడించారు. ఈ బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6కు రిజర్వు చేశారు.

విదేశాలకు వెళ్లేందుకు అనుమతివ్వండి

ఢిల్లీ లిక్కర్ కేసులో అప్రూవర్‌గా మారిన కవిత మాజీ సిఎ గోరంట్ల బుచ్చిబాబు ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. తాను విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో అప్లికేషన్ దాఖలు చేశారు. దీనిపై తర్వలో న్యాయస్థానం ఉత్తర్వులు వెలువరించనుంది.

ఎస్‌వి అన్నదానం ట్రస్టుకు రూ .10 లక్షల విరాళం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తిరుమల ఎస్‌వి అన్నదానం ట్రస్టుకు బుధవారం పది లక్షల వెయ్యి రూపాయల విరాళం అందింది. కోల్‌కత్తాకు చెందిన యాత్రికుడు రాచిత్ పోద్దార్ తిరుపతికి చెందిన తన ప్రతినిధి రాఘవేంద్ర ద్వారా టిటిడి పరిపాలన భవనంలో ఇఒ ఎవి ధర్మారెడ్డికి డిడిని అందజేశారు.

నీటి సమస్య జటిలం

- నెలలో 20 రోజులైనా అందని నీరు
- ఆస్పరిలో నీటి కోసం పుట్టెడు కష్టాలు
- ఫిల్టర్ వాటర్, ట్యాంకర్లతో కొనుక్కుని తాగుతున్న ప్రజలు
- అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోని వైనం

ప్రజాశక్తి - ఆస్పరి (కర్నూలు)

కర్నూలు జిల్లా మేజర్ పంచాయతీ ఆస్పరిలో తాగునీటి సమస్య జఠిలంగా మారింది. నీటి కోసం ప్రజలు పుట్టెడు కష్టాలు పడుతున్నారు. గత మూడు నెలలుగా నీటి సమస్య తీవ్రం కావడంతో ప్రజలు పడుతున్న తిప్పలు వర్ణణాతీతం. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. ఫిల్టర్ వాటర్, ట్యాంకర్లతో కొనుక్కుని నీటిని తాగుతున్న పరిస్థితి నెలకొంది.

ఆస్పరిలో మేజర్ పంచాయతీలో 15, 20 రోజులకోసారి నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో ఎద్దుల బండ్లు, మోటార్ బైక్, సైకిల్, ఆటో ఉన్న వారు స్థానిక గాంధీ పార్కు వద్ద గుమ్మిల దగ్గరకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. గత్యంతరం లేక ప్రజలు ఫిల్టర్ వాటర్ ఒక్క బిందె రూ.7, ట్యాంకర్ రూ.800 వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడింది.గ్రామంలో 11 చేతి పంపులు ఉన్నాయి. ఇందులో రెండు వర్షాకాలం మాత్రమే పని చేస్తున్నాయి. రెండు పంపులను వాడకంలోకి తీసుకొచ్చారు. ఐదు చేతిపంపులు ఎండిపోయాయి. గ్రామంలో ఏడవ వార్డు పోలీసు క్వార్టర్స్ కాలనీకి నెలరోజులైనా నీళ్లు రాక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ వార్డుకు చొక్కనహళ్లి రోడ్డులోని శ్మశాన వాటిక దగ్గర ఉన్న బోరు నుంచి నీరు వచ్చేవి. ఆ బోరు నుంచి ఇటీవల సరఫరా చేయగా పూడు, దుర్వాసనతో నీరు రావడంతో ఆ నీటిని వినియోగించలేకపోయారు. పంచాయతీ అధికారులు, సర్పంచి దృష్టికి తీసుకెళ్లినా 'చూద్దాం.. చేద్దాం' అని అంటారే తప్ప తమ సమస్యను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని, తాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని పాలకులు ఆర్భాటంగా హామీలు ఇచ్చినప్పటికీ ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. ఆస్పరిలో దాదాపు రెండు వేల కుటుంబాలు ఉన్నాయి. 2011 లెక్కల ప్రకారం 7,263 మంది జనాభా నివసిస్తున్నారు. 5,765 మంది ఓటర్లు ఉన్నారు.

ఈ గ్రామానికి ప్రధానంగా ఆదోని మండలం నాగనాథనహళ్లి గ్రామం నుంచి ఉమ్మడి రాష్ట్రాల భూగర్భ జలాల శాఖ మాజీ మంత్రి మూలింటి మారెప్ప తెచ్చిన పైపులైన్ ద్వారా ఆదోని మండలంలోని ఆరు గ్రామాలు, ఆస్పరి మండలంలోని తొమ్మిది గ్రామాలకు నీళు వస్తున్నాయి. ఆయన నాగనాథనహళ్లి నుంచి తెచ్చిన నీరే ఆస్పరి మండలానికి తాగునీరు.

ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి
సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు

గ్రామంలో నీటి ఎద్దడిని నివారించేందుకు పంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలి. రాబోయే రెండు నెలలు నీటి కష్టాలు ఎక్కువగా ఉంటాయి. సంబంధిత అధికారులు గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.

15 రోజులైనా నీరు రావడం లేదు
కొల్లు జయలక్ష్మి, ఆస్పరి గ్రామం.

గ్రామంలో 15 రోజులైనా కుళాయిలకు నీరు రావడం లేదు. గుక్కెడు నీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నాం. కుళాయిలకు నీరు రాక ఫిల్టర్ నీరు బిందె రూ.ఏడులకు కొనుక్కొని తాగుతున్నాం.



ఆ మూడు దేశాలకు 9,500 కోట్ల డాలర్లు

అమెరికా సెనేట్ ఆమోదం

వాషింగ్టన్ : ఉక్రెయిన్, ఇజ్రాయిల్, తైవాన్‌లకు పెద్ద మొత్తంలో ఆర్థిక సాయాన్ని అందించే బిల్లుకు అమెరికా సెనెట్ ఆమోద ముద్ర వేసింది. విదేశీ యుద్ధాల్లో అమెరికా ఎలా జోక్యం చేసుకుంటున్నదీ సెనేట్‌లో చర్చకు వచ్చింది. చివరికి ఈ మూడు దేశాలకు కలిపి మొత్తంగా 9500కోట్ల డాలర్ల సాయానికి పచ్చజెండా ఊపింది. మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ బిల్లును సెనెట్‌లో ఓటింగ్‌కు పెట్టగా 79-18ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. ఈ నెల 20నే ప్రతినిధుల సభ ప్యాకేజీని ఆమోదించింది. బైడెన్ వెంటనే ఈ బిల్లుపై సంతకం పెట్టి ఉక్రెయిన్‌కు ఆయుధాలు పంపించే ప్రక్రియను వేగవంతం చేస్తారని భావిస్తున్నారు. గాజాలో ఇజ్రాయిల్ మానవతా సాయానికి సహాయం చేసే పద్దు కింద అంటే యుద్ధ సాయం కింద 2600కోట్ల డాలర్లను అందచేస్తుంది. తైవాన్‌కు 800కోట్ల డాలర్లను అందచేయనుంది. ఇప్పటికే వంద కోట్ల మేర సాయం పంపడం జరిగిందని, మిగిలింది రాబోయే వారాల్లో అందుతుందని అమెరికా అధికారులు తెలిపారు.

గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ అదృశ్యం

మధురవాడ (విశాఖ) :విశాఖలోని పోతిన మల్లయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ అదృశ్యమైనట్లు సిఐ వై.రామకృష్ణ తెలిపారు. సిఐ కథనం ప్రకారం... నెల్లూరు జిల్లాకు చెందిన ఆర్.మధుబాబు కొమ్మాది వికలాంగుల కాలనీలో ఉంటూ 14వ బెటాలియన్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 21న విధులు ముగించుకొని వెళ్లిన మధుబాబు తిరిగి 22న విధులకు హాజరు కాలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. మధుబాబు సోదరుడు హరిబాబు పరిసర ప్రాంతాల్లో వెతికాడు. ఎక్కడా ఆచూకీ కానరాలేదు. ఆన్‌లైన్ బెట్టింగ్‌ల కోసం లోన్ యాప్‌ల నుంచి భారీ మొత్తంలో రుణాలు పొందినట్లు లేఖ ద్వారా తెలిసింది. ఈ మేరకు హరిబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank — బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెూసర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే,
క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	దిరిసాల వెంకట్రావు/ దిరిసాల ఏడుకొండలు/ దిరిసాల పద్మావతి/ LBGTR00005229069	గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ ఉప-జిల్లా, ఇది వినుకొండ (మం), బ్రాహ్మణపల్లి(గ్రా), ఫేజ్-2, గాయత్రినగర్ యొక్క ప్లాట్ నెం.3 మరియు 4 కింద కవర్ చేసిన 409.46చ.గ.ల స్థలంలో 209.28చ.గ.ల విస్తీర్ణంలో ఉంది. నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు దాబా ఇల్లు, బ్రాహ్మణపల్లి, జలాలపాలెం పంచాయతీలోని క్యూ నెం. 6/1లో కలదు. ఈ సరిహద్దుల పరిధిలో 209.28చ.గ.లు లేదా 174.98చ.మీ.ల మరియు ఆర్‌సిసి గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు దాబా ఇల్లు నిర్మాణంలో ఉంది. ఉత్తరం: రోడ్డు: 30.04చ.అ.లు, దక్షిణం: ప్లాట్ నెం.5 స్థలం: 30.04 చ.అ.లు, తూర్పు: ప్లాట్ నెం. 9 & 10 స్థలం,: 62.01/2 చ.అ.లు, పడమర: పొందుగుల ఆది నారాయణ రెడ్డి సైట్: 62.01/2 చ.అ.లు. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 19.04.2024	20.04.2023 Rs. 46,78,132.00/-	గుంటూరు

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: ఏప్రిల్ 25, 2024
ప్రదేశం: గుంటూరు

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

UCO BANK
(A Govt. of India Undertaking)
హనుమాన్ జంక్షన్ బ్రాంచి, జిఎన్‌టి రోడ్, హనుమాన్ జంక్షన్, కృష్ణా జిల్లా-521105.

ఇ-వేలం అమ్మకం (స్థిరాస్తుల కొరకు)

(ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ సార్ఫసీ యాక్ట్ 2002 యొక్క నియమాలలో) ఏదైతే, బ్యాంకు యొక్క అధీకృత అధికారి, సార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి మరియు ఇందు తదుపరి సార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద బ్యాంకుకు తాకట్టుపెట్టిన ఆస్తులను **స్వాధీనంచేసుకున్నారు.** అధీకృత అధికారి సామర్ధ్యం మేరకు క్రింది సంతకందారు ఇందు దిగువ పేర్కొన్న స్థిరాస్తుల కొనదలచిన ఆసక్తిగల కొనుగోలుదారుల నుండి బిడ్స్ స్వీకరించి మరియు ఇ-వేలం ద్వారా బహిరంగంగా **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించుటకు నిర్ణయించారు.

క్ర సం.	రుణగ్రహీతలు/ హామీదారు పేరు& చిరునామా	ఎ) డిమాండ్ నోటీసు తేది, బి) స్వాధీనతా తేది, సి) ప్రస్తుత బకాయి మొత్తాలు	ఎ) ఆస్తి పరిశీలన తేది& సమయం, బి) బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది, సి) ఇ-వేలం తేది& సమయం
1	**శ్రీ పరుచూరి రామకృష్ణ** తండ్రి పి. శేషయ్య, **ప్రొప్రైటర్: మెసర్స్ వైష్ణవి ఎలక్ట్రానిక్స్& హెూమ్ అప్లైన్సెస్ & శ్రీమతి పరుచూరి సుకన్య** భర్త పి. రామకృష్ణ, ఇరువురి నివాసం: డోర్ నం.1-32, రంగయ్య అప్పారావుపేట్ గ్రామం, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.	ఎ) 02.03.2017 బి) 26.10.2017 సి) 01.04.2017 నుండి ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు, మొ॥వాటితోపాటు పై చెప్పిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటను తదుపరి వడ్డీతో 31.03.2017 నాటికి **రూ.8,38,320.22 పై.లు**	a) **30-04-2024** between 1.00 PM to 5.00 P.M. b) **08.05.2024** by 5 PM c) **10-05-2024** between 11.00 A.M to 4.00 P.M

స్థిరాస్తి వివరణ: శ్రీ పరుచూరి రామకృష్ణ తండ్రి పి. శేషయ్య పేరున డాక్యుమెంట్ నం.288/2006, తేది: 14.02.2006గల ఎస్ఆర్ఓ కనుమోలు యొక్క బాపులపాడు మండలం, రంగయ్య అప్పారావుపేట్ గ్రామం హెచ్/ఓ కాకులపాడు యొక్క 581చ.గ.ల విస్తీర్ణంతో డోర్ నం.1-32లో ఆర్.ఎస్.నం.616/1లోగల ఆర్‌సిసి భవనము & ఖాళీ సైటు యొక్క ఈక్విటేబుల్ తాకట్టు. సరిహద్దులు: తూర్పు: స్వంత బజార్, దక్షిణం: దోడపనేని వేంకటేశ్వర రావుకు చెందిన సైటు, పడమర: పంట బావి, ఉత్తరం: పరుచూరి వెంకట సుబ్బమ్మకు చెందిన సైటు.

రిజర్వు ధర: రూ.7,55,000/- ధరావత్తు డిపాజిట్: రూ.75,500/- బిడ్ పెంపుదల: రూ.10,000/-

తెలిసిన రుణభారాల వివరాలు: నిల్
నియమాలు& నిబంధనలు: **1)** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో సిఫారసుచేసిన నియమాలు& నిబంధనల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది. అమ్మకం యొక్క నియమాలు& నిబంధనల వివరాలు దిగువ వెబ్‌సైట్స్/వెబ్ పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయి/ప్రచురించబడినవి: **1)** https://ibapi.in/ 2) https://www.ucobank.com / అధీకృత అధికారి/ బ్రాంచి ముఖ్యుల ఫోన్ నం.: **8247763782. 2)** ఆస్తులు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, & అక్కడ అది అలాగే ఉంటుంది ప్రాతిపదికన" & "రికోర్స్ బేసిస్ లేకుండా" విక్రయించబడుతాయి. **3)** ఇందు పై షెడ్యూలులో సూచించిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు అధీకృత అధికారికి సమాచారం ఉన్నంత వరకు చూపబడినవి, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పు ఒప్పులు కు అధీకృత అధికారి జవాబుదారు కారు. **4)** అమ్మకం అనునది క్రింది సంతకందారుచేత యుఆర్ఎల్‌తో వెబ్‌సైట్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp. తో వెబ్‌సైట్ వద్ద సమకూర్చబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా **10.05.2024**న ఉ॥ 11:00గం.లకు ప్రారంభమై నిర్వహించబడుతుంది (సంప్రదించాల్సిన నంబరు: 079-69066600 మరియు ఇమెయిల్: helpdesk@mstcindia.co.in).
5) బ్యాంకు ఒక ప్రతినిధిని నియమిస్తుంది మరియు అది సెల్ఫ్ బిడ్ కూడా వేయవచ్చును మరియు వేలంలో పాల్గొనును.

ప్రదేశం: హనుమాన్ జంక్షన్, తేది: 24.04.2024. **సం/- అధీకృత అధికారి, యూకొ బ్యాంక్**

మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MOTILAL OSWAL HOME LOANS
రిజిస్టర్డు ఆఫీసు: మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమతుల్లా సయాని రోడ్, ప్యారెల్ ఎస్‌టి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400 025, సిఎస్: 8291889898.
వెబ్‌సైట్: www.motilaloswalhf.com, ఇ-మెయిల్: hfquery@motilaloswal.com

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క నియమాల క్రింద.

మోతిలాల్ ఓస్వాల్ హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎంఓహెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీచేసి, దిగువ రుణగ్రహీత(లు)ను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసులో పేర్కొబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసును స్వీకరించుటను నివారిస్తున్నారని క్రింది సంతకందారు భావిస్తున్నారు, అందుకుగాను రూల్స్ ప్రకారం నోటీసు అందించుటలో ఆవరణలో అతికించుట మరియు ప్రచురణ చేయుట జరుగుతుంది. డిమాండ్ నోటీసులోని విషయాలు ఇందు దిగువ ఇవ్వబడుచున్నది:

క్ర సం.	రుణ అగ్రిమెంట్ నం./ రుణగ్రహీత(ల)/ సహ-రుణగ్రహీత(ల) పేరు/ సహ-అభ్యర్థి పేరు/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేది& బకాయి మొత్తాలు	స్థిరాస్తి వివరణ
1.	ఎల్‌యక్స్ఎంఓవిజెఎవైడబ్ల్యు 5222-230669308/ అనుపమ వనమ / వెంకట అన్వేష్ గలిముటి/ సందీప్ వనమ	12.04.2024/ రూ.19,96,691/- (రూపాయలు పందొమ్మిది లక్షల తొంబై ఆరు వేల ఆరు వందల తొంబై ఒకటి మాత్రమే)	డోర్ నం.: 20-3/2-35/1హెచ్, రెండవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1, "శ్రీ సత్యసాయి నిలయం" మెయిన్ రోడ్, అయోధ్య నగర్, ఆర్.ఎస్.నం.109, ప్లాట్ నం.67, రెవెన్యూ వార్డు నం.51, ఖెంధు మెడికల్ షాప్ దగ్గర, కృష్ణా, ఆం.ప్ర.-520003.

రుణగ్రహీతలు డిమాండ్ నోటీసుతో పాటించవలసిందిగా మరియు మొత్తాల రియలైజేషన్ తేది వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, ఖర్చులు& వ్యయాలతోపాటు ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా ఇందు పై పేర్కొన్న మరియు దానిలో పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. రుణగ్రహీతలు ఎంఓహెచ్ఎఫ్ఎల్ సెక్యూర్డ్ క్రెడిటర్ అని గమనించి మరియు రుణగ్రహీతచేత సెక్యూర్డ్ అసెట్స్‌ను తాకట్టుపెట్టుట ద్వారా స్థిరాస్తి/ఆస్తుల పై రుణగ్రహీత(లు) చేత సెక్యూర్డ్ డెట్ రుణ సదుపాయం పొందియున్నారు.
నిర్ణీత సమయంలోగా పూర్తిగా వారి బకాయిలను చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలం చెందినందున, ఎంఓహెచ్ఎఫ్ఎల్ సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొనుటకు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటతోపాటు చట్టం క్రింద అందుబాటులోగల ఏవేని ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని లేదా అమ్మకం ద్వారా దానిని బదిలీచేయుటకు అనుమతించబడరు మరియు దాని క్రింద రూల్స్ మరియు చెల్లింపులు రియలైజ్ చేయుటకు హక్కును వినియోగించుటకు ముందు సెక్యూర్డ్ అసెట్స్‌ను అటాచ్ మరియు/లేదా సీలు కు ఎంఓహెచ్ఎఫ్ఎల్ సాధికారత కూడా కలిగియుంది. సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకంకు తగినట్లుగా, ఎంఓహెచ్ఎఫ్ఎల్ కు చెల్లించు బకాయిలకు తాకట్టుపెట్టిన ఆస్తులచే రాబట్టిన మొత్తాలకు సరిపోని విషయంలో, మిగతా మొత్తాలను రికవర్‌చేయుటకు విడిగా చట్టబద్ధ ప్రక్రియలు ప్రారంభించుటకు ఎంఓహెచ్ఎఫ్ఎల్ అధికారాలు కలిగియుంటారు. ఈ అంశం అదనంగా మరియు ఏదేని ఇతర చట్టం క్రింద ఎంఓహెచ్ఎఫ్ఎల్‌కు అందుబాటులో అన్ని ఇతర అంశాలు స్వతంత్రంగా ఉంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13(8)కు మరియు చట్టం యొక్క సెక్షన్ 13(13)కు తదుపరిగా, రుణగ్రహీతలు శ్రద్దవహించవలసిందిగా రుణగ్రహీతలను కోరబడుచున్నది, ఏదైతే, రుణగ్రహీతలు ఎంఓహెచ్ఎఫ్ఎల్ నుండి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి తీసుకోకుండా, సెక్యూర్డ్ అసెట్స్ దేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాలు (వ్యాపారం యొక్క ఆర్డినరీ కోర్స్‌లో ఇతరత్రా) ద్వారా సెక్యూర్డ్ అసెట్స్‌తో లావాదేవీలు జరుపుట లేదా కూల్చుట లేదా బదిలీచేయుట నుండి రుణగ్రహీతలు నిషేదింపబడినారు, ఒకవేళ పై వాటిని పాటించకుంటే సదరు చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద శిక్షకు గురౌతారు. డిమాండ్ నోటీసు యొక్క కాపి క్రింది సంతకందారు వద్ద అందుబాటులో ఉంటుంది మరియు అవసరమనుకొంటే రుణగ్రహీత, దానిని క్రింది సంతకందారు నుండి ఏదేని పనిదినమున పనివేళల్లో సేకరించవచ్చును.

ప్రదేశం: అంధ్రప్రదేశ్
తేది: 25.04.2024
సం/-
అధీకృత అధికారి,
(మోతిలాల్ ఓస్వాల్ హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్)
*అనువాదంలో ఏవేని లోపాలు ఉంటే, ఇంగ్లీష్ వర్షన్ కు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 1924

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **భౌతిక స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే **''ఎక్కడ ఉన్నది అక్కడే'' ''ఉన్నది ఉన్నట్లే''** మరియు **''యదాతథం''** ప్రాతిపదికపై **29.05.2024 తేదీన** విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారుల నుండి** బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి. ఫోన్: 0863-2222444 (G), 9985202444 (BM), 9676444469 (ABM)

వ.నెం.1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేర్లు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు: **(1) మెస్సర్స్ మద్దాల ఇండస్ట్రీస్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్** (i) **శ్రీ వెంకట వీర రాఘవయ్య మద్దాల,** (ii) **శ్రీమతి విమల కుమారి మద్దాల,** చిరునామా: బ్లాక్ నెం.43, ప్లాట్ నెం.5, ఆటోనగర్, ఆంధ్రప్రదేశ్-522001. **(2) శ్రీ వెంకట వీర రాఘవయ్య మద్దాల, తండ్రి: శ్రీ యమ్.రామారావు,** చిరునామా: డి.నెం.5-21-137/2, 2/14వ లేన్, బ్రాడీపేట, గుంటూరు-522002. **(3) శ్రీమతి విమల కుమారి మద్దాల, భర్త: శ్రీ వెంకట వీర రాఘవయ్య,** చిరునామా: డి.నెం.5-21-137/2, 2/14వ లేన్, బ్రాడీపేట, గుంటూరు-522002. **(4) శ్రీ రామారావు మద్దాల, తండ్రి: శ్రీ వీర రాఘవయ్య మద్దాల,** చిరునామా: డి.నెం. 5-21-194/1, 2/4వ లేన్, బ్రాడీపేట, గుంటూరు-522002. **భౌతిక స్వాధీనత తేదీ:** 16.09.2023. **బకాయి మొత్తం:** I) **PS (SSI) OD A/C NO. 2557000700085501** క్రింద బకాయిపడిన మొత్తం అగు **రూ.2,96,85,752.13/- (అక్షరాల రెండు కోట్ల తొంభై ఆరు లక్షల ఎనభై ఐదు వేల ఏడు వందల యాభై రెండు రూపాయలు మరియు పదమూడు పైసలు మాత్రమే) + 01.04.2024 నుండి వడ్డీ** మరియు ఖర్చులు మరియు II) **PSTL A/C NO. 2557001801151901** క్రింద బకాయిపడిన మొత్తం అగు **రూ.42,28,597/- (అక్షరాల నలభై రెండు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే) + 01.04.2024 నుండి వడ్డీ** మరియు ఖర్చులు వెరశి మొత్తము **రూ.3,39,14,349.13/- (అక్షరాల మూడు కోట్ల ముప్పైతొమ్మిది లక్షల పద్నాలుగు వేల మూడు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు పదమూడు పైసలు మాత్రమే)** ప్లస్ వ్యయాలు.
ఆస్తి యొక్క వివరము: గుంటూరు, పెదకాకాని మండలం, అగతవరప్పాడు, ఆటోనగర్, ఫేజ్-4, లక్ష్మీ స్టీల్ & లారీ స్టాండ్ దగ్గర, అసెస్‌మెంట్ నెం.2542, బ్లాక్ నెం.42, సర్వే నెం.189 నందు **మెస్సర్స్ మద్దాల ఇండస్ట్రీస్ మరియు ఇతరులకు చెందిన** 872.94 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.5 ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో నిర్మించిన భవనము ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.21; **దక్షిణం:** ప్లాట్ నెం.6; **పడమర:** 60 అ॥ వెడల్పుగల గ్రావెల్ రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నెం.4. **అక్షాంశము: 16'10'50.07567"N మరియు రేఖాంశము: 80'28'57.48095"E.**

రిజర్వుధర: రూ.2,25,00,000/- (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఐదు లక్షల రూపాయలు) (టిడియస్ 1% కలుపుకొని)
చెల్లించవలసిన బయానా: రూ.22,50,000/- (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై వేల రూపాయలు)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale / Mega-E Auction"** హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము 29.05.2024 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు **www.auctionbazaar.com** పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **M/s.ARCA Emart Pvt. Ltd.** యొక్క వెబ్‌సైట్ **www.auctionbazaar.com** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 28.05.02024న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.ARCA Emart Pvt. Ltd.,** 7-1-28/1/A/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, సంప్రదించవలసిన నెం: **9603716999** (శ్రావణ్ జి), **9581498999** (హర్షిణి.ఎ), **8370969696** (బి.శివరామకృష్ణ), **Email-ID:- contact@auctionbazaar.com, support@auctionbazaar.com** నుండి పొందవచ్చును.

తేది: 23.04.2024, ప్రదేశం: హైదరాబాద్ **సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్**

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 1924

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **భౌతిక స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే **''ఎక్కడ ఉన్నది అక్కడే'' ''ఉన్నది ఉన్నట్లే''** మరియు **''యదాతథం''** ప్రాతిపదికపై **10.05.2024 తేదీన** విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారుల నుండి** బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి. ఫోన్: 0863-2222444 (G), 9985202444 (BM), 9676444469 (ABM)

వ.నెం.1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేర్లు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు: **(1) శ్రీ చేపూరి సుబ్బరాయుడు, (2) శ్రీ సుబ్బ నరసింహులు చేపూరి మరియు (3) శ్రీ శ్రీహరి చేపూరి, వ.నెం.**1, 2 & 3 చిరునామా: డోర్ నెం. 3-29-13/26, వైట్ హౌస్ దగ్గర, కృష్ణనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522006. **భౌతిక స్వాధీనత తేదీ:** 05.01.2023. **బకాయి మొత్తం: TERM LOANS A/c No. 2557001600312001** క్రింద **రూ.32,72,686.34/- (అక్షరాల ముప్పై రెండు లక్షల డెబ్భై రెండు వేల ఆరు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు ముప్పై నాలుగు పైసలు మాత్రమే)** + 14.04.2024 తేదీనుండి భవిష్యవడ్డీ ప్లస్ వ్యయాలు.
ఆస్తి యొక్క వివరము: ఆంధ్రప్రదేశ్-522003, గుంటూరు సిటీ మరియు జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, పెదపలకలూరు గ్రామము, తారకరామ నగర్, 10వ లేన్, డి.నెం. 280/F నందు మీనాక్షి పామ్స్ అపార్ట్‌మెంట్, మొదటి అంతస్తులో **శ్రీ చేపూరి సుబ్బరాయుడుకి చెందిన** 1050 చ॥అ॥ నిర్మాణపు ఏరియాలోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.103 మరియు అవిభాజ్యపు మరియు అనిర్ధష్టపు భాగమైన 46.59 చ॥గ॥ల స్థలముతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఇతరుల యొక్క ఆస్తి; **దక్షిణం:** మునిసిపల్ రోడ్డు; **పడమర:** ఇతరుల ఆస్తి మరియు **ఉత్తరం:** ఇతరుల ఆస్తి. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.32950147 N & 80.41183917 E.**

రిజర్వుధర : రూ.23,50,000/- (అక్షరాల ఇరవై మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.2,35,000/- (అక్షరాల రెండు లక్షల ముప్పైఐదు వేల రూపాయలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale / Mega-E Auction"** హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము 10.05.2024 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు **www.auctionbazaar.com** పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **M/s.ARCA Emart Pvt. Ltd.** యొక్క వెబ్‌సైట్ **www.auctionbazaar.com** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 09.05.2024న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.ARCA Emart Pvt. Ltd.,** 7-1-28/1/A/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, సంప్రదించవలసిన నెం: **9603716999** (శ్రావణ్ జి), **9581498999** (హర్షిణి.ఎ), **8370969696** (బి.శివరామకృష్ణ), **Email-ID:- contact@auctionbazaar.com, support@auctionbazaar.com** నుండి పొందవచ్చును.

తేది: 24.04.2024, ప్రదేశం: హైదరాబాద్ **సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్**

మీ కోసం

చెక్కతో చేసిన చెంచాలు, గరిటెలు వాసన వేస్తుంటే వాటిని వెనిగర్ కలిసిన నీటిలో కొద్దిసేపు ఉంచాలి.

జీవన సౌరభం

వ్యతిరేకత అనేది కార్యసాధకుడిలో పట్టుదలను పెంచుతుందే కానీ కార్య విరమణకు పురికొల్పదు.

బలపాలు తెచ్చిన చేటు

కోనాపూర్ అనే ఊళ్లో కనకవ్వ, లక్ష్మణ్ దంపతులు ఉన్నారు. వాళ్ళకి రమ, రమ్య అనే ఇద్దరు కూతుర్లు. రమ ఎనిమిదోవ తరగతి, రమ్య తొమ్మిదో తరగతి చదువుతున్నారు. రమ్యకి చిన్నప్పటి నుండి ఒక అలవాటు ఉంది. బలపాలు బాగా తినేది. అమ్మ ఎంత నచ్చజెప్పినా ఆ అలవాటు మానుకోలేదు. పెద్దయినా అదే కొనసాగిస్తోంది. రమ కూడా అక్క రమ్య లాగా బలపాలు తినడం ప్రారంభించింది. పిల్లలిద్దరూ చెప్పిన మాట వినడం లేదని కనకవ్వ ఎంతో బాధపడింది.

ఒక రోజు రమ్య, పాఠశాలలో కళ్ళు తిరిగి పడిపోయింది. వాళ్ల అమ్మ నాన్న, తనని దవాఖానాకు తీసుకెళ్లారు. 'బలపాలు తినడం వాళ్ల కడుపులో పురుగులు పట్టాయి. అందువల్ల మీ అమ్మాయికి ఆపరేషన్ చెయ్యాలి' అని వైద్యుడు చెప్పాడు. రమ్యకి ఆపరేషన్ చేశారు. ఇదంతా చూసిన రమకి భయం పట్టుకుంది. 'అమ్మో నేను కూడా అక్కలా బలపాలు తినడం మొదలుపెట్టాను. నాక్కూడా ఇలాగే జరుగుతుందేమో.. ఇక నుండి నేను ఈ అలవాటు ఎలాగైనా మానుకోవాలి' అని మనసులో బలంగా అనుకుంది.

రమ్యకి జరిగిన ఆపరేషన్ గురించి, ఉపాధ్యాయులు స్కూల్లో పిల్లలందరికీ చెప్పారు. బలపాలు తినే అలవాటు వల్ల ఆరోగ్యం ఎలా పాడవుతుందో వివరించి చెప్పారు. రమతో పాటు విద్యార్థులందరూ ఆ మాటలను శ్రద్ధగా విన్నారు. ఆ రోజు నుండి వాళ్లకి ఉన్న చెడ్డ అలవాట్లను విద్యార్థులు మానుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

నీతి : బలపాలు తినడం ఆరోగ్యానికి హానికరం.

- పి.లిఖిత,
8వ తరగతి, రాయిలాపూర్, మెదక్ జిల్లా.



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన చుక్కలను వరుస అంకెల గుండా కలపితే అందమైన బొమ్మ వస్తుంది. చూడండి.

నేను గీసిన బొమ్మ

కూరపాటి దీక్షిత,
7వ తరగతి,
తిరువూరు,
ఎన్‌టిఆర్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సంకల్పంతో సాధించాడు ...



సంకల్ప బలం ఉండాలేకాని, అసాధ్యాలను కూడా సుసాధ్యాలు చేయొచ్చని చాలామంది నిరూపించారు. గోవాకి చెందిన చైతన్య ముకుంద్ కూడా ఆ జాబితాలోని వాడే. అనారోగ్య కారణంగా చేతి రాత కూడా సరిగ్గా రాయలేని అతను, ఇప్పుడు ఏకంగా కథల పుస్తకాలే రాసేస్తున్నాడు. రచయితగానే కాదు, మోడల్‌గా కూడా రాణిస్తున్నాడు. తనలాంటి వాళ్ల హక్కుల కోసం పోరాడుతున్నాడు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తన వాణిని బలంగా వినిపిస్తున్నాడు.

బాల్యం నుండి సెరబ్రల్ పాలసీతో బాధపడ్డ చంద్రకాంత్‌కి, అతని తల్లిదండ్రులు ఎంతో అండగా నిలిచారు. అయితే, తమ అల్లారుముద్దు బిడ్డ అంగవైకల్యంతో బాధపడుతున్నాడని ఆ కన్న హృదయాలు మొదట్లో ఎంతో తల్లడిల్లాయి. అయినా వాళ్ల కొడుకు కష్టాన్ని చూసి ఏడ్వలేదు. అతనిలో ఆత్మవిశ్వాసం నింపేలా నడుచుకున్నారు. 'ఏడాది వయసు వచ్చేసరికి నాకు సెరబ్రల్ పాలసీ ఉందని అమ్మానాన్న గుర్తించారు. అయితే ప్రత్యేక అవసరాలు గల నేను వాళ్లకి సాధారణ బిడ్డలానే కనిపించాను. అందుకే వికలాంగుల స్కూల్లో చేర్పించమని ఎంతమంది చెప్పినా వినలేదు. సాధారణ స్కూలుకే పంపించారు. ఈ ప్రయత్నం వల్ల నేను ఎన్నో ఇబ్బందులు పడ్డాను. నా చుట్టూ వున్న వారంతా వేగంగా నోట్సు రాసుకుంటుంటే, నేను మాత్రం, వారిలా రాయలేకపోయేవాడ్ని. నోట్సులు కూడా ఇచ్చేవారు కాదు. టీచర్లు, ప్రధానోపాధ్యాయులు మాత్రం నాకు అండగా నిలిచారు' అంటున్న చంద్రకాంత్ తన ప్రయాణం గురించి ఇంకా ఇలా చెబుతున్నారు.

'తల్లిదండ్రులు, టీచర్లు ఇచ్చిన ప్రోత్సాహంతో నేను ఉన్నత విద్య అభ్యసించి ప్రముఖ కంపెనీలో ఉద్యోగం సాధించాను. అయితే సుదీర్ఘ పనిగంటలు, ఒత్తిడితో కూడిన రాత్రి పని నా అనారోగ్యాన్ని తీవ్రం చేసింది. విపరీతమైన వెన్నునొప్పితో బాధపడ్డాను. దీనంతటి కంటే నన్ను మరో విషయం చాలా బాధించింది. అంగవైకల్యం కారణంగా అందరూ నాపై జాలిపడేవారు. ఆ దయ, జాలి భరించలేకపోయేవాణ్ని. ఫలితంగా ఎక్కువ కాలం అక్కడ పనిచేయలేదు. అయితే, 2017 నుండి నా జీవితం కొత్త మలుపు తిరిగింది. ఉద్యోగం మానేసిన నేను ఫ్రీలాన్స్ రైటర్‌గా కొన్ని కంపెనీలకు పనిచేయడం ప్రారంభించాను.

2018లో అంగవైకల్యం గల వారితో నిర్వహించే అందాల పోటీలో పాల్గొన్నాను. అది ప్రపంచ ప్రసిద్ధి గాంచిన డిజైనర్లు రూపొందించిన సింగిల్ కంటిన్యూస్ ఫ్యాషన్ షో. ఆ ప్రదర్శన గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులోకెక్కింది. ఆ అనుభవం నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింది. ఆ ఆత్మవిశ్వాసంతోనే నాలో దాగున్న మరో కోణాన్ని ఆవిష్కరించుకున్నాను. రచనలపై నాకున్న ఆసక్తితో నా మొదటి పుస్తకాన్ని ప్రచురించాను. 'శివయ్' పేరుతో వచ్చిన ఆ పుస్తకంలో ఓ అద్భుత బాలుడిని పరిచయం చేశాను. భారత్‌లో ఆ అంశంతో వచ్చిన మొదటి పుస్తకం నాదే. నా హృదయం, నా ఆత్మ ఆ పుస్తకం ప్రతి పేజీలో కనిపిస్తుంది.

అప్పుడు మొదలుపెట్టిన నా ప్రయాణం, 2021కి వచ్చేసరికి టాప్ 25 పిడబ్ల్యుడిఎస్‌లలో నేనొకడిలా నిలబడేలా చేసింది. ఎన్‌సిపిఇడిపి జావేద్ అబిది ఫెలోషిప్‌కి ఎంపికై మరింత ఆత్మవిశ్వాసాన్ని తెచ్చిపెట్టింది.

నేనెప్పుడూ నా వైకల్యాన్ని భుజం మీద వేసుకుని తిరగలేదు. ప్రతి ఒక్కరూ తమ జీవితాలను తామే మార్చుకోగలరు. దృఢ సంకల్పం ఉంటే చాలు. నా కుటుంబం, స్నేహితులు ఈ ప్రయాణంలో ఎంతో సహకరించారు. వాళ్ల మద్దతుతోనే నేను ఇన్ని విజయాలు సాధించాను. సమాజం నాకు హద్దులు పెట్టాలని చూసినా వాటన్నింటినీ అధిగమించాను. ఇప్పుడు నా కథను నేనే రాస్తాను. భవిష్యత్తు గురించి ఎంతో ఆశగా ఉంది. ఎలాంటి సవాళ్లు వచ్చినా, నేను వెనక్కి తగ్గను. పట్టుదలతో వాటిని అధిగమిస్తాను' అంటున్న చంద్రకాంత్ లాంటి వారు మన చుట్టూ ఎంతోమంది. ఏ వైకల్యమూ ప్రతిభకు ఆటంకం కాదని నిరూపించే ప్రతిభావంతులు ఎందరో! అలాంటి వారే మనందరికీ స్ఫూర్తి.

వేసవి తాపానికి నిమ్మ రసాలు

వేసవి తాపం నుంచి ఉపశమనం పొందాలంటే - మన రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు తప్పనిసరిగా చేసుకోవాలి. అలాంటివాటిలో నిమ్మకాయ ఒకటి. ఇందులో సహజంగా ఉండే సి విటమిన్ మన శరీరాన్ని సంరక్షించడంలో గొప్ప మేలు చేస్తుంది. నిమ్మకాయతో చేసే వివిధ రకాల జ్యూసుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

పెప్పర్ లెమన్ వాటర్ : ఒక గ్లాసు నీటిలో రెండు స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూను చొప్పున ఉప్పు, మిరియాల పొడి, చాట్ మసాలా వేసి బాగా కలపాలి. ఇందులో రెండు ఐస్‌క్యూబ్స్ వేసి తీసుకుంటే చల్లగా ఉండడమే కాకుండా వేసవి తాపం నుండి ఉపశమనం ఇస్తుంది.

పుదీనా లెమన్ వాటర్ : ముందుగా పది నుంచి పన్నెండు పుదీనా ఆకులు, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూను ఉప్పు మిక్సీజార్‌లో వేసి రుబ్బుకోవాలి. లేదా దంచుకోవచ్చు. ఒక గ్లాసు మంచినీళ్లు తీసుకొని అందులో ఈ పేస్టు, రెండు టీ స్పూన్ల నిమ్మరసం, పావు టీ స్పూను జీలకర్ర పొడి కలిపాలి. రెండు ఐస్ క్యూబ్స్ వేస్తే చల్లగా తాగేయొచ్చు.

జింజర్ లెమన్ వాటర్ : కొద్దిగా పుదీనా, అల్లం తీసుకొని మెత్తని పేస్టు చేసి రసం పిండుకోవాలి. ఒక గ్లాసు మంచినీళ్లలో ఈ రసాన్ని కలిపేయాలి. అందులో సగం టీస్పూను ఉప్పు, రెండు టేబుల్ స్పూన్ల పంచదార వేసి బాగా కలపాలి. దీనిలో రెండు ఐస్ క్యూబ్స్ వేస్తే అల్లం లెమన్ వాటర్ రెడీ.

జీరా లెమన్ వాటర్ : ఒక గ్లాసు నీటిలో రెండు టీ స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూన్ చొప్పున ఉప్పు, జీలకర్ర పొడి వేసి బాగా కలపాలి. ఈ నీళ్లల్లో రెండు ఐస్‌క్యూబ్స్ వేసి తీసుకుంటే చల్లగా ఉంటుంది.

మే 1న 'పుష్ప 2' సాంగ్

ప్రస్తుతం 'పుష్ప 2 : ది రూల్' చిత్రం నిర్మాణంలో ఉంది. తాజాగా ఈ చిత్రం నుంచి కొత్త అప్‌డేట్ వచ్చింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న ఈ చిత్ర పాటల్లోంచి మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను మే 1న విడుదల చేస్తున్నట్లుగా చిత్రబృందం ప్రకటించింది. దీనికి సంబంధించిన 20 సెకండ్ల ప్రోమోను బుధవారం మేకర్స్ విడుదల చేశారు. 'పుష్ప పుష్ప పుష్ప పుష్పరాజ్..' అంటూ ఈ పాట నడిచింది. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇదివరకే ప్రకటించింది.



సూర్య 44లో కొత్త నటులకు అవకాశం

సూర్య, కార్తిక్ సుబ్బరాజు కాంబినేషన్లో తెరకెక్కబోయే 'సూర్య-44' చిత్రంలో నటించేందుకు నటీనటుల ఎంపిక చేపట్టారు. ఆసక్తిగల నటీనటులు దరఖాస్తు చేసుకోవచ్చని చిత్రయూనిట్ పేర్కొంది. తాజాగా కాస్టింగ్ కాల్ పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. భాషతో సంబంధం లేకుండా ఎనిమిదేళ్ళ నుంచి 80 యేళ్ళ వయస్సున్న స్త్రీ పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చని ఈ ప్రకటనలో తెలిపారు. అలాగే, ఒకటి నుంచి మూడు నిమిషాల నిడివి కలిగిన వీడియో కూడా పంపించాలని పేర్కొంది. పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్, లవ్ నేపథ్యంలో ఈ సినిమా కథ ఉంటుందని, సూర్య ద్విపాత్రాభినయం చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. జూన్ 17 నుంచి ప్రారంభమయ్యే ఈ చిత్రానికి తిరునావుక్కరసు ఛాయాగ్రహణం అందిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీత స్వరాలు సమకూర్చనున్నారు.

కొత్త రిలీజ్ డేట్‌తో 'లవ్ మీ'

ఆశిష్ హీరోగా, వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా వస్తున్న 'లవ్ మీ' చిత్రం విడుదల వాయిదా పడింది. అరుణ్ భీమవరపు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ సినిమాని విడుదల చేయబోతున్నట్లుగా గతంలో మేకర్స్ ప్రకటించారు. అయితే, ఆ తేదీని మార్చి, మే 25న ఈ సినిమా విడుదల కాబోతుందని మేకర్స్ ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.

'శబరి' అందరికీ నచ్చుతుంది!



వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'శబరి' చిత్రం మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల ఈ చిత్రాన్ని నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానున్న సందర్భంగా వరలక్ష్మీ తెలుగు మీడియాతో ముచ్చటించారు. 'క్రాక్'కు సంతకం చేయడానికి ముందు 'శబరి' కథ విన్నా. నాకు బాగా నచ్చింది. కథపై నమ్మకంతో ఈ సినిమా చేస్తానని చెప్పాను. అయితే, షూటింగ్ చాలా రోజుల తర్వాత స్టార్ట్ చేశా. టిపికల్ రెగ్యులర్ నెగిటివ్ షేడ్ రోల్ కాకుండా కొత్త పాత్ర చేశా. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. అందరికీ నచ్చుతుంది. ఓ సాధారణ అమ్మాయి. భర్తతో సమస్యల కారణంగా, అతని నుంచి వేరుపడి కుమార్తెను ఒంటరిగా పెంచుతుంది. ఆమెకు ఏమైంది? అనేది కథ' అని చిత్ర విశేషాలు చెప్పారు.

'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' టీజర్ 27న

విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. ఈ చిత్రానికి కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాను తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 27 సాయంత్రం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో అంజలి కీలక పాత్రలో నటిస్తున్నారు.

నేడు 'సత్యభామ' ఫస్ట్ సింగిల్ 'కళ్లారా'

కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటిస్తున్న 'సత్యభామ' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'కళ్లారా..'ను ఏప్రిల్ 25న (నేడు) రిలీజ్ చేస్తున్నారు. శ్రేయా ఘోషల్ ఈ పాట ఆలపించారు. ఈ సినిమాలో కాజల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు. నవీన్ చంద్ర, అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల ఈ చిత్రాన్ని రూపొందించారు. మే 17వ తేదీన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.

పంత్.. ఫటా ఫట్...

అక్షర్ పటేల్ అర్ధసెంచరీ
ఢిల్లీ క్యాపిటల్స్ 224/4

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-17లో తొలిసారి ఢిల్లీ బ్యాటర్లు కదం తొక్కారు. అరుణ్ జైట్లీ స్టేడియంలో బుధవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ ఢిల్లీ బౌలర్లు ధాటిగా ఆడారు. ముఖ్యంగా రిషబ్ పంత్, అక్షర్ పటేల్ చెరో అర్ధ సెంచరీతో చెలరేగారు. దీంతో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి నాలుగు వికెట్ల నష్టానికి 224 పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జేక్ ఫ్రేజర్, పృథ్వీ షా దూకుడుగా ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. కానీ నాలుగో ఓవర్‌కే ఇద్దరూ ఔటయ్యారు. పవర్ ప్లే ముగిసేలోపు పై హోప్ (5) రూపంలో మూడో వికెట్‌ను కోల్పోయింది. వరుసగా వికెట్లను కోల్పోవడంతో ఢిల్లీ బ్యాటర్లు ఆచి తూచి ఆడటం మొదలుపెట్టారు. 15ఓవర్ల తర్వాత రిషబ్ పంత్ (88), అక్షర్ పటేల్ (66) జోరుగా ఆడారు. ఇద్దరూ చెరో అర్ధ సెంచరీతో చెలరేగారు. అయితే 17వ ఓవర్‌లో సాయికిశోర్‌కు క్యాచ్ ఇచ్చి అక్షర్ పటేల్ ఔటయ్యాడు.

తర్వాత వచ్చిన స్టబ్స్(26నాటౌట్) కూడా రాణించాడు. గుజరాత్ బౌలర్లు వారియర్‌కు మూడు, నూర్ అహ్మద్‌కు ఒక వికెట్ దక్కాయి.

రిషబ్ పంత్ (88నాటౌట్)

పంత్ విధ్వంసం..

క్రీజులోకి వచ్చీ రావడంతోనే కెప్టెన్ రిషబ్ పంత్ ధాటిగా ఆడాడు. వరుస బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగెత్తించాడు. మరోవైపు స్టబ్స్‌కు ఫోర్లు, సిక్సర్లతో గుజరాత్ బౌలర్లకు చెమటలు పట్టించారు. సాయి కిశోర్ వేసిన 19వ ఓవర్‌లో స్టబ్స్ వరుసగా 4, 6, 4, 6 బాది 22 పరుగులు పిండుకున్నాడు. మోహిత్ శర్మ వేసిన ఆఖరి ఓవర్‌లో రిషబ్ పంత్ వరుసగా 2, 6, 4, 6, 6, 6 బాది 31 పరుగులు పిండుకున్నాడు. ఢిల్లీ జట్టు చివరి 30 బంతుల్లో 97పరుగులు చేసిందంటే వారిద్దరూ ఏ స్థాయిలో బ్యాట్ ఝుళిపించారో అర్థం చేసుకోవచ్చు. దీంతో ఢిల్లీ నిర్ణీత 20ఓవర్లు ముగిసరికి నాలుగు వికెట్ల నష్టానికి పరుగులు చేసింది.

స్కోర్‌బోర్డు...

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: పృథ్వీ షా (సి)నూర్ అహ్మద్ (బి)వారియర్ 11, ఫ్రేసర్ (సి)నూర్ అహ్మద్ (బి)వారియర్ 23, అక్షర్ పటేల్ (సి)సాయి కిశోర్ (బి)నూర్ అహ్మద్ 66, హోప్ (సి)రషీద్ ఖాన్ (బి)వారియర్ 5, రిషబ్ పంత్ (నాటౌట్) 88, స్టబ్స్ (నాటౌట్) 26, అదనం 6. (20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 224పరుగులు.

వికెట్ల పతనం: 1/35, 2/36, 3/44, 4/157

బౌలింగ్: అజ్మతుల్లా 4-0-33-0, వారియర్ 3-0-15-3, రషీద్ ఖాన్ 4-0-35-0, నూర్ అహ్మద్ 3-0-36-1, మోహిత్ శర్మ 4-0-73-0, షారుక్ ఖాన్ 1-0-8-0, సాయి కిశోర్ 1-0-22-0.

చైర్మన్‌గా నర్సింగ్ యాదవ్

ఏడుగురు సభ్యులతో డబ్ల్యుఎఫ్‌ఐ అథ్లెట్స్ కమిషన్ నూతన కమిటీ ఎన్నిక

న్యూఢిల్లీ: రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుఎఫ్‌ఐ) అథ్లెట్స్ కమిషన్ ఛైర్మన్‌గా కామన్వెల్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన మాజీ రెజ్లర్ నర్సింగ్ యాదవ్ ఎన్నికయ్యాడు. ఏడు స్థానాలకు ఎనిమిది అభ్యర్థులు బరిలో నిలువగా.. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఏడుగురు సభ్యులు ఎన్నికయ్యారు. సాహిల్(ఢిల్లీ), ఎఎస్ స్మిత(కేరళ), భారతీ భాఘే(యుపి), ఖుష్బూ ఎస్ పవార్(గుజరాత్), నిక్కి(హర్యానా), శ్వేతా దూబే(బెంగాల్) కమిషన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏడుగురు సభ్యుల కమిటీ ఛైర్మన్‌గా నర్సింగ్ యాదవ్‌ను ఎన్నుకుంది. ప్రతి ఫెడరేషన్‌లోనూ ఓ క్రీడాకారుడు తప్పనిసరిగా ఉండాలని గవర్నింగ్ బాడీ గతంలో నిబంధన విధించడంతో నర్సింగ్ యాదవ్ ఎన్నికల బరిలో నిలిచారు. నర్సింగ్ యాదవ్ 2016 రియో ఒలింపిక్స్‌కు ముందు గాయం కారణంగా క్వాలిఫికేషన్ పోటీలకు దూరం కాగా.. డబ్ల్యుఎఫ్‌ఐ అతడ్ని నేరుగా ఆ ఒలింపిక్స్‌కు ఎంపిక చేసింది. దీంతో స్టార్ రెజ్లర్ సుశీల్ కుమార్ అప్పట్లో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. ఆ అప్పీల్‌ను తిరస్కరించడంతో రియో ఒలింపిక్స్‌లో పాల్గొన్నాడు. ఆ తర్వాత డోప్‌టెస్ట్ పట్టుబడినా జాతీయ డోపింగ్ నిరోధక ఏజెన్సీ(నాడా) క్లియరెన్స్ ఇచ్చింది. అయినా అంతర్జాతీయ డోపిక్ నిరోధక మండలి(వాడా) నర్సింగ్ యాదవ్‌పై నాలుగేళ్ల నిషేధం విధించింది. 2020తో అతనిపై విధించిన నిషేధం ఎత్తివేశారు.

రితిక్‌కు రజతం

ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్



దుబాయ్: ఆసియా(అండర్-20) అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ డిస్కస్ త్రో విభాగంలో భారత యువ అథ్లెట్ రితిక్ రాథీ రజత పతకంతో సత్తా చాటాడు. దుబాయ్ వేదికగా బుధవారం జరిగిన పోటీల్లో రితిక్ డిస్కస్ త్రోలో 53.01మీ. విసిరి రెండోస్థానంలో నిలిచాడు. ఈ పోటీల్లో భారత్ నుంచి 60మంది అథ్లెట్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ఏడాది జరిగిన ఛాంపియన్‌షిప్‌లో భారత్ 6 స్వర్ణ పతకాలతో మూడోస్థానంలో నిలిచింది.

భారత ఫుట్‌బాల్ ఆటగాళ్లకు శిక్షణ

భువనేశ్వర్: ఫిఫా ప్రపంచకప్ క్వాలిఫయర్స్ రెండోరౌండ్‌లో పోరుకు భారత ఫుట్‌బాల్ ఆటగాళ్ల బృందం సిద్ధమౌతోంది. కువైట్‌తో మే 10న జరిగే కీలక పోరుకు ముందుకు భువనేశ్వర్‌లో ఆటగాళ్లు నాలుగు వారాల శిక్షణలో నిమగ్నమయ్యారు. ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్(ఎఐఎఫ్ఎఫ్) బుధవారం ట్విటర్(ఎక్స్)లో ఆటగాళ్ల ఫొటోను పోస్ట్ చేసింది. సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగే గ్రూప్ దశ చివరి మ్యాచ్ ఆడి తన తర్వాత ఆటగాళ్ల బృందం కోల్‌కతాకు బయల్దేరి వెళ్లనుంది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ అనూహ్యంగా 1-2గోల్స్ తేడాతో ఓటమిపాలైంది. కోచ్ ఇగోర్ స్టిమాక్, కెప్టెన్‌గా సునీల్ ఛెత్రీ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. గ్రూప్ దశలో భారత్ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లతో రెండోస్థానంలో నిలిచి రెండోరౌండ్‌కు అర్హత సాధించింది. గ్రూప్ దశలో నాల్గోస్థానంలో కువైట్‌పై భారత్ గెలుపొందితే గ్రూప్ టాపర్ ఖతార్‌తో తలపడాల్సి ఉంటుంది.

ఐపిఎల్‌లో నేడు

సన్‌రైజర్స్ × బెంగళూరు
వేదిక: హైదరాబాద్; రా.7.30గం||లకు

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	8	7	1	14	0.69
కోల్‌కతా	7	5	2	10	1.20
సన్‌రైజర్స్	7	5	2	10	0.91
లక్నో	8	5	3	10	0.14
చెన్నై	7	4	4	8	0.41
గుజరాత్	8	4	4	8	-1.05
ముంబయి	8	3	5	6	-0.22
ఢిల్లీ క్యాపిటల్స్	8	3	5	6	-0.47
పంజాబ్‌కింగ్స్	8	2	7	4	-0.29
బెంగళూరు	8	1	7	2	-1.04

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

పేలిన ఎకె 47

- సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ శేషగిరిరావు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

శేషగిరిరావు(ఫైల్)

ప్రమాదవశాత్తు ఎకె 47 గన్ పేలడంతో సిఆర్‌పిఎఫ్‌కు చెందిన అసిస్టెంట్ కమాండెంట్ మృతి చెందిన ఘటన తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూసుగుప్పలోని 81వ బెటాలియన్‌లో బుధవారం చోటు చేసుకుంది. సిఆర్‌పిఎఫ్ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లాకు చెందిన శేషగిరిరావు సిఆర్‌పిఎఫ్‌కు అసిస్టెంట్ కమాండెంట్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం విధుల్లో భాగంగా శేషగిరిరావు పర్సనల్ కిట్‌తో సమీపంలోని అడవిలో కూంబింగ్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా కాలుజారి కిందపడిపోయారు. ఈ క్రమంలో ఆయన వద్ద ఉన్న ఎకె 47 తుపాకీ పేలి ఛాతీ కింది భాగంలో తూటా దిగింది. భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆయన మృతి చెందారు. సిఆర్‌పిఎఫ్ అధికారులు అనంతపురంలోని శేషగిరిరావు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

లారీని ఢీ కొట్టిన కారు

- ముగ్గురి మృతి
- మరో ఇద్దరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి- కావలి రూరల్

నెల్లూరులో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని ఓవర్‌టేక్ చేయబోయి మరో లారీని కారు ఢీకొన్నది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన నెల్లూరు జిల్లా కావలి రూరల్ మండలం ముసునూరు టోల్‌ప్లాజా వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు జిల్లా కొయ్యల గూడెం అశోక్ నగర్‌కు చెందిన ఐదుగురు తమ సొంత పనుల నిమిత్తం చెన్నయ్‌కి కారులో వెళ్లారు. తిరిగి నెల్లూరు మీదుగా కొయ్యలగూడెంకు వస్తుండగా కావలి రూరల్ మండలం, ముసునూరు టోల్ ప్లాజా వద్ద ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసి మరో లారీని వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో కల్యాణి(21) సిరి (30) కుమార్ (53) అక్కడికక్కడే మరణించారు. డ్రైవర్ ఎస్‌కె జాలానీ, కుమారి తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను అతికష్టం మీద బయటకు తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరులోని జనార్ధన్‌రెడ్డి కాలనీలో ఓటరుతో మాట్లాడుతున్న మూలం రమేష్, ఎం.ఎ.గఫూర్

కృష్ణా జిల్లా గన్నవరంలో ప్రచారం నిర్వహిస్తున్న కళ్ళం వెంకటేశ్వరరావు

మతోన్మాద, అవకాశవాద పార్టీలను ఓడించండి

- రాజ్యాంగ పరిరక్షణ కోసం కమ్యూనిస్టులను గెలిపించండి
- సిపిఎం అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

అవకాశవాద, మతోన్మాద పార్టీలను ఓడిద్దాం... నిజాయితీ కలిగిన కమ్యూనిస్టులను ఆదరిద్దాం.. అని సిపిఎం అభ్యర్థులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి ఓడిపోతుందనే భయంతోనే ప్రధాని మోడీ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే ప్రభుత్వరంగ సంస్థలు ప్రయివేటుపరం అవుతాయని, అటవీ హక్కుల చట్టాలు నిర్వీర్యమవుతాయని తెలిపారు. రాష్టానికి ద్రోహం చేసిన బిజెపి, దానికి కొమ్ముకాస్తున్న టిడిపి, జనసేనలను, నిరంకుశ వైసిపిని ఓడించాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణకు సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు నగరంలోని జనార్ధన్‌రెడ్డి కాలనీ, సత్యనారాయణ పురం, జాకీర్ హుస్సేన్ నగర్ న్యూకాలనీ ప్రాంతాల్లో ఆ నియోజకవర్గం అభ్యర్థి మూలం రమేష్ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో మార్పు రావాలంటే.. ప్రభుత్వాన్ని నిలదీసేవారు కొంత మంది అయినా అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, పాల్గొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా మెంటాడలో అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్సను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ కోరారు. మండల పరిధిలోని జయితి, కొండలింగాలవలస, ఇప్పలవలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కార్మికులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం చొరవతో యుపిఎ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందని, దానివల్ల నేడు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు పనులు దొరకుతున్నాయని వివరించారు. అటువంటి చట్టానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని విమర్శించారు. బిజెపి దోపిడీకి, వైసిపి నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో ఇండియా వేదిక బలపరచిన సిపిఎం, సిపిఐ అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు. గ్రామంలో వీరికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. సిపిఎం మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి జొన్నా శివశంకరరావు, సిపిఐ పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌కు మహిళలు పూల వర్షం కురిపించి, హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని పుర వీధుల్లో అభ్యర్థులు ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తూ కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలను ప్రజలకు వివరించారు. ఎన్నో భూ పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీలదని, ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుండే ఎర్రజెండా పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లో పాణ్యం నియోజకవర్గం అభ్యర్థి డి.గౌస్ దేశాయి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దాదాపు 40 వేల జనాభా కలిగిన ఈ కాలనీల్లో కనీసం చనిపోతే పూడ్చడానికి స్మశాన వాటిక కూడా లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దమని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే స్మశాన వాటిక సమస్యలను పరిష్కరిస్తామని, ప్రతిరోజూ తాగునీరు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ సెంట్రల్ 64వ డివిజన్ బర్మా కాలనీ, ప్రజాశక్తి నగర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ తదితర ప్రాంతాల్లో సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఆయన మాట్లాడారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని సావరగూడెం, ముస్తాబాద్ రైల్వే కాలనీలో ఎమ్మెల్యే అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు జీపు ప్రచారం నిర్వహించారు. అల్లూరి జిల్లా రంపచోడవరం మండలంలోని రంప, చెరువు పాలెం, పందిరి వీధి, పందిరి మామిడి తదితర గ్రామాల్లో అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్స, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావులను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. పాలక పార్టీలు చేస్తున్న మోసాలపై కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కూనవరం మండలం బొజ్జరాయిగూడెం, తాళ్లగూడెం గ్రామంలో ఇంటింటికీ కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. వై.రామవరం, ముంచంగిపుట్టు మండలాల్లో సిపిఎం నేతలు ప్రచారం చేపట్టారు. విశాఖలోని జివిఎంసి 76వ వార్డు పరిధి స్వతంత్రనగర్, రామచంద్ర నగర్, రిక్షా కాలనీల్లో గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి మరడాన జగ్గునాయుడు ప్రచారం నిర్వహించారు. ఆయనకు ఎక్కడికక్కడ ప్రజలు ఘన స్వాగతం పలికారు. విశాఖలోని జివిఎంసి 76వ వార్డు పరిధి స్వతంత్రనగర్, రామచంద్ర నగర్, రిక్షా కాలనీల్లో జగ్గునాయుడు ప్రచారం నిర్వహించారు. ఆయనకు ఎక్కడికక్కడ ప్రజలు ఘన స్వాగతం పలికారు.

కాళీయమర్ధనాలంకారంలో శ్రీకోదండరాముడు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్టలోని శ్రీరామనవమి బ్రహోత్సవాల్లో భాగంగా 8వ రోజైన బుధవారం కాళీయమర్ధనాలంకారంలో శ్రీ కోదండరామస్వామి దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి వైభవంగా స్వామివారి వాహన సేవ జరిగింది. భజనలు, కోలాటాలతో పురవీధులలో స్వామివారిని ఊరేగించారు. వాహనసేవ అనంతరం స్నపన తిరుమంజనం వేడుకగా ప్రారంభమైంది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. రాత్రి 7 గంటల నుండి అశ్వవాహనంపై స్వామివారు దర్శనమిచ్చారు. ఆలయ నాలుగు మాడ వీధుల్లో యాత్రికులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, సందర్శకులు పాల్గొన్నారు. రాత్రి స్వామివారు అశ్వవాహనంపై యాత్రికులకు దర్శనమిచ్చారు.

26న తిరుపతికి ఉప రాష్ట్రపతి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

భారత ఉప రాష్ట్రపతి జగ్దీప్ దన్కర్ ఈ నెల 26న తిరుపతికి రానున్నారని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ 25, 26 తేదీల్లో ఇక్కడే ఉంటారని పేర్కొన్నారు. ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్‌తో కలిసి కలెక్టరేట్ నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత ఉప రాష్ట్రపతి తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా ఈ నెల 26న ఉదయం శ్రీవారిని దర్శించుకొని మధ్యాహ్నం 12.30కు సంస్కృత యూనివర్సిటీ చేరుకుని మూడో స్నాతకోత్సవంలో పాల్గొంటారు. అనంతరం తిరుగు ప్రయాణం కానున్నారు. రాష్ట్ర గవర్నర్ ఏప్రిల్ 25న సాయంత్రం తిరుపతిలో బస చేసి 26న ఉప రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. బర్డ్ ఆస్పత్రి, శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్‌లను సందర్శిస్తారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్‌పి వెంకట్రావు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎఎస్‌పిలు కులశేఖర్, డిసిహెచ్ఎస్ ఆనంద మూర్తి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, డిఇఒ శేఖర్ పాల్గొన్నారు.

కోటక్ మహీంద్రాకు భారీ షాక్

- క్రెడిట్ కార్డుల జారీ నిలిపివేత
- ఆన్‌లైన్‌లో సేవింగ్ ఖాతాలపై ఆంక్షలు
- ఆర్‌బిఐ ఆదేశాలు
- ఐటి నిర్వహణలో లోపాలపై చర్యలు

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని కొటాక్ మహీంద్రా బ్యాంక్‌కు రిజర్వ్ బ్యాంక్ భారీ షాక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డుల జారీని తక్షణం నిలిపి వేయాలని బుధవారం ఆదేశించింది. అదే విధంగా ఆన్‌లైన్, మొబైల్ బ్యాకింగ్ పద్దతుల్లో కొత్త ఖాతాదారులను చేర్చుకోవడానికి వీలు లేదని స్పష్టం చేసింది. కొటక్ మహీంద్రా బ్యాంక్ ఐటి రిస్క్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్‌లో లోపాలను గుర్తించడంతో ఆర్‌బిఐ చర్యల తీసుకుంది. ఆర్థిక సంవత్సరం 2022-23లో ఐటి ఆడిట్‌లో గుర్తించిన లోపాల ఆధారంగా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఆయా లోపాలు, సమస్యలను పరిష్కరించడంలో బ్యాంక్ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

బ్యాంక్ ఐటి ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్, ప్యాచ్ అండ్ ఛేంజ్ మేనేజ్‌మెంట్, యూజర్ యాక్సెస్ మేనేజ్‌మెంట్, వెండర్ రిస్క్ మేనేజ్‌మెంట్, డేటా సెక్యూరిటీ, డేటా లీక్‌లను ప్రివెన్షన్ ఎత్తుగడలు లోపభూయిష్టంగా ఉన్నాయని కేంద్ర బ్యాంక్ తెలిపింది. ముఖ్యంగా ఐటి రిస్క్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ గవర్నెన్స్ విషయంలో రెండు సంవత్సరాలుగా మార్గదర్శకాలు పాటించ లేదని గుర్తించినట్లు పేర్కొంది. ఇకపై బ్యాంకు ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ ఛానెల్స్ ద్వారా కొత్త ఖాతాదారులను చేర్చుకోవడంతో పాటు కొత్త క్రెడిట్ కార్డులను జారీ చేయడం నిలిపివేయాలని ఆదేశించినట్లు పేర్కొంది. కాగా.. ప్రస్తుతం ఉన్న క్రెడిట్ కార్డు వినియోగదారులతో పాటు ఇతర వినియోగదారులకు గతంలో మాదిరిగానే సేవలు అందించవచ్చని తెలిపింది. ఆర్‌బిఐ నుంచి ముందస్తు అనుమతితో కొటాక్ మహీంద్రా బ్యాంక్‌లో సమగ్ర ఆడిట్ నిర్వహించాల్సి ఉంటుంది. దాన్ని రిజర్వ్ బ్యాంక్ సమీక్షించి, ఆ బ్యాంకు చేపట్టిన చర్యలపై సంతృప్తి చెందితే ఆంక్షల ఎత్తివేతపై నిర్ణయం తీసుకుంటుంది. 2020లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌పైనా ఆర్‌బిఐ ఈతరహా ఆంక్షలనే విధించింది. క్రెడిట్ కార్డుల జారీని నిలిపివేసింది. 2021 ఆగస్టులో ఆంక్షలు ఎత్తి వేసింది.

టెస్లాలో ఆరు వేల మందిపై వేటు

న్యూయార్క్ : ఎలన్ మస్క్‌కు చెందిన టెస్లా తన టెక్సాస్, కాలిఫోర్నియాలోని సుమారు 6,020 మంది ఉద్యోగులను తొలగించనుంది. ఆర్థిక మాంద్యం భయాందోళనల నేపథ్యంలో పొదుపు చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. వాహన విక్రయాలు తగ్గుముఖం పడుతుండటం, ఎలక్ట్రిక్ వాహనాలకు మార్కెట్‌లో పెరిగిన పోటీ కారణంగా కంపెనీపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. జూన్ 14 నుంచి కాలిఫోర్నియాలో 3,332 మంది ఉద్యోగులను, టెక్సాస్‌లో 2,688 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు విశ్లేషించింది. టెస్లా ప్రపంచవ్యాప్తంగా 10 శాతానికి పైగా ఉద్యోగులపై వేటు వేయనుందని గత వారం రిపోర్టులు వచ్చిన విషయం తెలిసిందే.

SANSAAR™
A D'DECOR BRAND
LIVE CONSCIOUSLY

డీ డెకార్ కొత్త బ్రాండ్ సన్సార్

హైదరాబాద్ : సాఫ్ట్ ఫర్నీషింగ్ ఫ్యాబ్రిక్స్ తయారీదారు డీ డెకార్ కొత్తగా సన్సార్ బ్రాండ్‌ను ఆవిష్కరించినట్లు ఆ సంస్థ తెలిపింది. దీనికి బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌ను ప్రచారకర్తగా నియమించుకున్నట్లు వెల్లడించింది. ఈ కొత్త బ్రాండ్ ఇంటి అలంకరణలో ల్యాండ్ స్కేప్‌ను పూర్తిగా మార్చి వేసేందుకు ఆవిష్కరించినట్లు సన్సార్ బిజినెస్ హెడ్ సంజన అరోరా పేర్కొన్నారు. తాము ఆధునిక వినియోగదారునికి సరికొత్త జీవనశైలీ ఎంపికను అందిస్తున్నామన్నారు.

ఉద్యోగులకు స్పెషల్ సిఎల్ మంజూరు చేయాలి : బొప్పరాజు

అమరావతి బ్యూరో: ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునేందుకు తెలంగాణ తరహాలో ప్రత్యేకంగా ఒకరోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలని ఎపి జెఎసి అమరావతి, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సంఘం నేతలు పలిశెట్టి దామోదరరావు, టివి ఫణి పేర్రాజు, వివి మురళీ కృష్ణమనాయుడు, కె రమేష్‌కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది ఎవరూ ఓటు హక్కును వృథా చేసుకోకుండా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వారు కోరారు.

యాక్సిస్ బ్యాంక్‌కు రూ.7,130 కోట్ల లాభాలు

AXIS BANK

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జనవరి నుంచి మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో యాక్సిస్ బ్యాంక్ రూ.7,130 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.5,728.4 కోట్ల నష్టాలు చవి చూసింది. ప్రయివేటు రంగంలోని ఈ బ్యాంక్ గడిచిన క్యూ4లో 11.5 శాతం వృద్ధితో రూ.13,089 కోట్ల నికర వడ్డీపై ఆదాయం (ఎన్ఐఐ) నమోదు చేసింది. కొన్ని ప్రాధాన్యతల అంశాలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా 2023-24లో మెరుగైన ఫలితాలను సాధించామని యాక్సిస్ బ్యాంక్ ఎండి, సిఇఒ అమితాబ్ చౌదరీ పేర్కొన్నారు. మార్చి ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.58 శాతం నుంచి 1.43 శాతానికి.. నికర ఎన్‌పిఎలు 0.36 శాతం నుంచి 0.31 శాతానికి తగ్గాయి.

టెంప్టేషన్స్‌లో రోబోటిక్స్ వడ్డింపు

ప్రజాశక్తి - విజయవాడ

నగరంలోని ప్రముఖ రెస్టారెంట్ టెంప్టేషన్స్‌లో వినూత్నంగా రోటోటిక్స్ సేవలను ప్రవేశపెడుతున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. భోజనప్రియుల డైనింగ్ అనుభవాన్ని మరింత మెరుపర్చునున్నట్లు పేర్కొంది. రుచికరమైన వంటకాలు, చల్లని ఆతిథ్యం, ఆవిష్కరణ పట్ల తమ నిబద్ధతలో భాగంగా అత్యాధునిక రోబోటిక్స్‌ని పరిచయం చేస్తోన్నట్లు తెలిపింది. తమ ఈ రొబో ఫుడ్ సర్వీసుతో పాటు క్లీనింగ్, ఫీడ్‌బ్యాక్‌ను తీసుకుంటుందని నిర్వాహకులు వెల్లడించారు. తమ ఈ కొత్త రోబోటిక్ సేవలను పరిశీలనలో భాగంగా తొలుత ఏప్రిల్ 26 నుంచి అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు. విందులను సమర్ధవంతంగా అందించడంలో సాంప్రదాయ పద్దతులకు రోబోటిక్ ప్రత్యామ్నాయం కాదని.. కానీ భోజన ప్రియులకు మరింత మెరుగైన సేవల పెంపుదలకు దోహదం ఇది చేయనుందని నిర్వాహకులు తెలిపారు.

ఐటి కంపెనీల రెవెన్యూలో స్తబ్దత

న్యూఢిల్లీ : భారత ఐటి కంపెనీల రెవెన్యూలో స్తబ్దత చోటు చేసుకోనుందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. అమెరికా, యూరప్ లాంటి అంతర్జాతీయ సూక్ష్మ గణంకాల్లో నెలకొన్న ఒత్తిడి ఐటి కంపెనీలపై ప్రతికూల ప్రభావాన్ని చూపనుందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఏడాదికేడాదితో పోల్చితే రెవెన్యూలో 5-7 శాతం పెరుగుదల ఉండొచ్చని పేర్కొంది. గడిచిన 2023-24లో 6 శాతం లోపు వృద్ధి చోటు చేసుకుందని పేర్కొంది. గత దశాబ్ద కాలంలో సగటున 12 శాతం వృద్ధి నమోదయ్యింది. దీంతో పోల్చితే వరుసగా రెండేళ్ల పాటు ఐటి రంగం ఒత్తిడిని ఎదుర్కొనుందని క్రిసిల్ పేర్కొంది. అమెరికా, యూరప్ మార్కెట్లలో ఐటిపై వ్యయాలు తగ్గించుకోవడమే ప్రధాన కారణమని తెలిపింది.



ఇండస్ యాప్‌స్టోర్‌లో వాయిస్ సెర్చ్ ఫీచర్

బెంగళూరు : ఫోన్‌పేకు చెందిన ఇండస్ యాప్‌స్టోర్ ఇంగ్లీష్‌తో పాటు 10 భారతీయ భాషలలో వాయిస్ సెర్చ్ ఫీచర్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ వినూత్న ఫీచర్‌తో వినియోగదారులు తమకు నచ్చిన భాషలో వాయిస్ సెర్చ్ చేసి యాప్‌లను వెతికేందుకు వీలు కల్పిస్తుందని పేర్కొంది. వాయిస్ సెర్చ్ టెక్నాలజీ అనేది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్‌ల సహకారంతో పని చేస్తుందని ఇండస్ యాప్‌స్టోర్ సహ వ్యవస్థాపకుడు, సిపిఒ ఆకాష్ డోంగ్రే పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులపై ఇసి జోక్యం

- పరిష్కరించాలని ప్రభుత్వానికి లేఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఇన్నాళ్లూ న్యాయస్థానాలకే పరిమితమైన పెండింగ్ బిల్లుల అంశం ఇప్పుడు ఎన్నికల కమిషన్ వరకు చేరుకుంది. తమకు రావాల్సిన బిల్లులను చెల్లించేలా ఆర్థికశాఖను ఆదేశించాలని కోరుతూ పలువురు ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారు. వీటిపై స్పందించిన ఇసి కూడా వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను తక్షణమే తీసుకోవాలని ప్రభుత్వానికి లేఖలు రాస్తోంది. చాలా కాలంగా అనేక బిల్లులు చెల్లింపులకు నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఇలా వేల కోట్ల రూపాయల బిల్లులు ఆర్థికశాఖ వద్దనే పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. వీటిని ఇన్నాళ్లూ నిధుల లేమి కారణంగా చెల్లించకపోగా, ఇప్పుడు ఎన్నికల నియమావళిని కారణంగా చూపించి పక్కన పెడుతున్నారు. దీంతో పలువురు ఇసిని ఆశ్రయిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం భారత బిల్డర్స్ సంఘం ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించింది. సెంట్రల్ రోడ్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సిఆర్ఐఎఫ్) పనులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించామని, మొత్తం 495 కోట్లతో పనులు చేశామని ఈసీకి వివరించారు. ఇందులో 130 కోట్లు తమకు చెల్లించాల్సి ఉందని అసోసియేషన్ పేర్కొంది. ఈ నిధులు ఇప్పటివరకు రాలేదని, వాటిని ఇప్పించేలా చూడాలని కోరింది. దీనిని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం ఆ ఫిర్యాదును ఆర్థికశాఖకు పంపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇదే రీతిలో పలువురు ఇసిని ఆశ్రయిస్తున్నారు.

'సరెండర్లు' ఏవీ?

- వార్షిక లెక్కలపై వివరాలు కోరిన పిఎజి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆర్థిక సంవత్సరం ముగిసిన తరువాత వెల్లడించాల్సిన కొన్ని లావాదేవీలపై ప్రధాన అకౌంటెంట్ జనరల్ కార్యాలయం ఆరా తీస్తోంది. ప్రధానంగా మిగిలిపోయిన నిధులను సరెండర్ చేయడంతోపాటు, ద్రవ్య వినిమయ బిల్లుల వివరాలివ్వాలని రాష్ట్ర ఆర్థికశాఖకు సూచించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసి నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ఈ రెండు కోణాల్లో వివరాలు సమర్పించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 30లోగా సరెండర్లు, ద్రవ్య వినిమయ బిల్లుల వివరాలను తమకు పంపించాలని కూడా తేల్చి చెప్పింది. ఈ వివరాలు వస్తేనే తమ కార్యాలయంలో ఓచర్ లెవెల్ కంప్యూటరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం సాధ్యమవుతుందని ఆ లేఖలో పేర్కొంది. అలాగే రాష్ట్ర బడ్జెట్‌ను కూడా ఖరారు చేసేందుకు అవకాశాలు ఉంటాయని వివరించింది.

వెలువడింది

నయవంచన

10 సంవత్సరాల నిరంకుశ పాలన
10 దారుణ మోసాలు

వెల : రూ. 20



చరిత్రలో ఏ కేంద్ర ప్రభుత్వమూ చేయనంత ద్రోహాన్ని మన రాష్ట్రానికి బిజెపి పాలిత కేంద్ర ప్రభుత్వం చేసింది. అయినా మన రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన అధికార వైఎస్ఆర్‌సిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేనలతో సహా అంతటి ద్రోహానికి తలపడ్డ బిజెపితో అంటకాగుతున్నారు. ఈ పుస్తకం ఆ ద్రోహాల్ని శక్తివంతంగా వివరించింది.

ప్రతులకు : ప్రజాశక్తి బుక్ హౌస్ - 9490099057

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లోని సెక్షన్ 102 క్రింద)
వై.ఎస్.చౌధరి యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుటకు

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద ప్రచురణను ఇవ్వడమేమనగా మెసర్స్ స్ప్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (కార్పొరేట్ డేటార్)కు వ్యక్తిగత హామీదారు విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే దాఖలుచేసిన **సిపి (ఐబి)నెం.118/95/హెచ్‌డిబి/2021** తేది.18.04.2024నాటి ఉత్తర్వు (కాపీ 22.04.2024న అందుటులోకలదు) ఆధారంగా శ్రీ.వై.ఎస్.చౌధరి తండ్రి జనార్ధన్ రావు, ఇ.నెం.8-2-269/5/29, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 వారికి వ్యతిరేకంగా ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ విషయంలో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

శ్రీ.వై.ఎస్.చౌధరి యొక్క రుణదాతలను వారి క్లెయింలను రుజువు మరియు మద్దతు పత్రాలతో ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా కొరియర్, స్పీడ్ పోస్టు లేదా రిజిస్టర్డు లెటర్ ద్వారా **16.05.2024**న లేదా ముందుగా దిగువ ఇవ్వబడిన చిరునామాలో రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి దాఖలుచేయాలి.

క్ర. సం.	వ్యక్తిగత హామీదారు యొక్క వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ వై.ఎస్.చౌధరి
2.	వ్యక్తిగత హామీదార్ చిరునామా	ఇ.నెం.8-2-269/5/29, రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	18.04.2024 (కాపీ 22.04.2024న అందుబాటులో ఉంది)
4.	వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది	19-10-2024
5.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	16-05-2024
	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు	
6.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	మాగిలి మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA: AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోదు చేసినట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా & ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: rppgsplendid@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

మాలిగి మధుసూధన రెడ్డి
రిజొల్యూషన్ ప్రొఫెషనల్

తేది: 25-04-2024
ప్రదేశం: హైదరాబాద్
Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA: AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ శ్రీనివాస రాజు గొట్టుముక్కల యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుటకు

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద ప్రచురణను ఇవ్వడమేమనగా మెసర్స్ స్ప్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (కార్పొరేట్ డేటార్)కు వ్యక్తిగత హామీదారు విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే దాఖలుచేసిన **సిపి (ఐబి)నెం.119/95/హెచ్‌డిబి/2021** తేది.18.04.2024నాటి ఉత్తర్వు (కాపీ 22.04.2024న అందుటులోకలదు) ఆధారంగా శ్రీ.శ్రీనివాస్ రాజు గొట్టుముక్కల్, తండ్రి క్రిష్ణంరాజు, ఫ్లాట్ నెం.405, వైట్ హౌస్ 8-2-674/2ఎ, రోడ్ నెం.13, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 వారికి వ్యతిరేకంగా ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ విషయంలో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

శ్రీ.శ్రీనివాస్ రాజు గొట్టుముక్కల్ యొక్క రుణదాతలను వారి క్లెయింలను రుజువు మరియు మద్దతు పత్రాలతో ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా కొరియర్, స్పీడ్ పోస్టు లేదా రిజిస్టర్డు లెటర్ ద్వారా **16.05.2024**న లేదా ముందుగా దిగువ ఇవ్వబడిన చిరునామాలో రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి దాఖలుచేయాలి.

క్ర. సం.	వ్యక్తిగత హామీదారు యొక్క వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ శ్రీనివాస్ రాజు గొట్టుముక్కల
2.	వ్యక్తిగత హామీదార్ చిరునామా	ఫ్లాట్‌నెం.405, వైట్ హౌస్ 8-2-674/2ఎ, రోడ్ నెం.13, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	18.04.2024 (కాపీ 22.04.2024న అందుబాటులో ఉంది)
4.	వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది	19-10-2024
5.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	16-05-2024
	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు	
6.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	మాగిలి మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA: AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోదు చేసినట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా & ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: rppgsplendid@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

మాలిగి మధుసూధన రెడ్డి
రిజొల్యూషన్ ప్రొఫెషనల్

తేది: 25-04-2024
ప్రదేశం: హైదరాబాద్
Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA: AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024

మరోసారి 'పతంజలి' బహిరంగ క్షమాపణలు

ఢిల్లీ : ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు రామ్‌దేవ్ బాబా, ఆ సంస్థ ఎమ్‌డి ఆచార్య బాలకృష్ణ బుధవారం మరోసారి వార్తా పత్రికల్లో బహిరంగ క్షమాపణలు తెలియజేశారు. సుప్రీంకోర్టు ఆగ్రహం నేపథ్యంలో అంతకుముందుతో పోలిస్తే మరింత పెద్ద సైజులో ఈ ప్రకటనలు ఇచ్చింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలకు సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెబుతూ వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చామని పతంజలి గ్రూప్ మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కేసును మంగళవారం విచారించిన జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ ఎ.అమానుల్లా నేతృత్వంలోని బెంచ్ క్షమాపణలను ప్రముఖంగా ప్రచురించారా? అని ప్రశ్నించింది. మునుపటి ప్రకటనల ఫాంట్, సైజు అదేనా? అని జస్టిస్ కోహ్లీ ప్రశ్నించారు. రామ్‌దేవ్, బాలకృష్ణ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ క్షమాపణల ప్రకటనను 67 పత్రికల్లో రూ.10 లక్షల ఖర్చుతో ప్రచురించినట్లు చెప్పారు. స్పందించిన జస్టిస్ కోహ్లీ.. ప్రకటనలను కత్తిరించి తమకు సమర్పించాలని కోరారు. అవి వాస్తవ పరిమాణంలోనే ఉండాలని, ఈ క్రమంలో వాటిని పెద్దగా చూపించే ప్రయత్నం చేయవద్దని ఆదేశించారు. తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేస్తూ ఆ రోజున రామ్‌దేవ్ బాబా, బాలకృష్ణ కోర్టుకు హాజరు కావాలని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టును ఆశ్రయించిన హేమంత్ సోరెన్

న్యూఢిల్లీ : ఇడి తనను అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై జార్ఖండ్ హైకోర్టు తీర్పు వెల్లడించకపోవడంపై ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ బుధవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హేమంత్ సోరెన్ తరుపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ ఈ పిటీషన్ వేశారు. ఈ పిటీషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. సోరెన్ పిటీషన్‌పై విచారణను ముగించిన హైకోర్టు ఫిబ్రవరి 28న తీర్పును రిజర్వ్ చేసిందని, ఇప్పటికీ తీర్పును వెల్లడించలేదని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనానికి న్యాయవాది కపిల్ సిబాల్ తెలిపారు. జనవరి 31 రాత్రి సోరెన్‌ను ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. నకిలీ పత్రాలతో కోట్ల రూపాయల విలువైన భూమిని సోరెన్ స్వాధీనం చేసుకున్నారని ఇడి ఆరోపిస్తోంది.

ఇజ్రాయిల్ పట్ల పెరుగుతున్న ఆగ్రహావేశాలు

- సామూహిక సమాధులపై స్వతంత్ర దర్యాప్తునకు డిమాండ్

గాజా : గాజాలోని ఖాన్ యూనిస్ నగరం నుండి ఇజ్రాయిల్ బలగాలు వైదొలగిన తర్వాత నెమ్మదిగా ప్రజలు అక్కడకు తిరిగి వెళుతున్న నేపథ్యంలో ఇజ్రాయిల్ ఆర్మీ పాల్పడిన దురాగతాలు, అకృత్యాల గురించి బయటి ప్రపంచానికి తెలుస్తోంది. నాసర్ ఆస్పత్రిలో మూకుమ్మడి సమాధులు బయల్పడటం, వాటిని తవ్వి వందలాది మృతదేహాలను ఇంకా వెలికితీస్తూనే వుండడంతో సైన్యం అరాచకాలపై స్వతంత్రంగా దర్యాప్తు చేపట్టాలని అంతర్జాతీయ ఒత్తిడి పెరుగుతోంది. చేతులు వెనక్కి విరిచి కట్టేసి, కొంతమందికి బట్టలూడదీసి హింసించి చంపేసినట్లు ఆ మృతదేహాలను చూస్తే తెలుస్తోందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయ ప్రతినిధి రావినా షామ్‌దాసాని తెలిపారు. ఐక్యరాజ్య సమితి, యురోపియన్ యూనియన్ సహా పలు అంతర్జాతీయ సంస్థలు, ప్రముఖులు ఈ ఊచకోతఘటనలపై దర్యాప్తు జరిపించాలని కోరుతున్నారు.

మరోపక్క ఉత్తర గాజాలోని బెయిట్ లాహియా నగరంపై ఇజ్రాయిల్ బలగాలు దాడి చేసి, పాలస్తీనియన్లను అక్కడ నుండి తక్షణమే వెళ్లిపోవాలని ఆదేశించడంతో అక్కడ గల వేలాదిమంది పౌరుల భద్రతపై భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. . ఉత్తర ఇజ్రాయిల్ నుండి రెండు బ్రిగేడ్ల సైన్యాన్ని గాజాలో నిర్దిష్టంగా పేరు వెల్లడించని ఒక ప్రాంతానికి తరలించడంతో దక్షిణ రఫా నగరంపై భూతల దాడులు రేపోమాపో జరగవచ్చన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రఫాపై గత కొన్ని రోజులుగా ఇజ్రాయిల్ వైమానిక దాడులు జరుపుతూ భారీ విధ్వంసాన్ని సృష్టిస్తోంది. ఉత్తర గాజా నుండి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవడం మొదలుపెట్టారు. మరోవైపు దక్షిణ లెబనాన్‌లో 40 హిజ్బుల్లా లక్ష్యాలపై దాడి చేసినట్లు ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. వీటిలో ఆయుధ నిల్వల కేంద్రాలు, ఇతర మౌలిక సదుపాయాలు కూడా వున్నాయని తెలిపింది. ఇప్పటివరకు గాజా యుద్ధంలో 34,262మంది మరణించగా, 77,229మంది గాయపడ్డారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనా గ్రామాలపై ఇజ్రాయిల్ సెటిలర్ల దాడులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఇటువంటి దాడుల్లో 482మంది పాలస్తీనియన్లు మరణించారు. గాజావ్యాప్తంగా తీవ్రంగా ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తున్నాయని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. హెపటైటిస్, మెనింజైటిస్ వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయని తెలిపింది. పరిశుభ్రమైన తాగు నీరు కొరవడడంతో అనేక అంటువ్యాధులు చుట్టుముడుతున్నాయిని తెలిపింది.

నెతన్యాహు ప్రభుత్వంపై ఎర్డోగన్ ధ్వజం

మూకుమ్మడి ఊచకోతలను కప్పిపుచ్చడానికి ఇజ్రాయిల్ చేసే యత్నాలను అస్సలు సహించరాదని టర్కీ అధ్యక్షుడు రెసిప్ తైయిప్ ఎర్డోగన్ వ్యాఖ్యానించారు. తన పదవిని కాపాడుకోవడం కోసం ఇజ్రాయిల్ ప్రజలను, ఆ ప్రాంతాన్ని పణంగా పెడుతున్నారని టర్కీ నేత అన్నారు. పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్‌పై చర్య తీసుకోవాలని ఇరాన్, పాకిస్తాన్ భద్రతా మండలిని కోరాయి.

సందేహాలపై స్పష్టత ఇవ్వండి

- వివి ప్యాట్ క్రాస్ వెరిఫికేషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వివి ప్యాట్ క్రాస్ వెరిఫికేషన్‌కు సంబంధించి అయిదు అంశాలపై స్పష్టత ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని అత్యున్నత న్యాయస్థానం కోరింది. వివి ప్యాట్ సిస్టమ్ ద్వారా జనరేట్ అయ్యే అన్ని పేపర్ స్లిప్‌ల సహాయంతో ఇవిఎంలలో (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్) పోలైన అన్ని ఓట్లను క్షుణ్ణంగా క్రాస్ వెరిఫికేషన్ చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన మరో సంస్థ. ఆ సంస్థ పనితీరును తాము నియంత్రిం చలేమని చెప్పింది. కేవలం అనుమానాల ఆధారంగా వ్యవహరించలేమని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడా ధర్మాసనం పేర్కొంది.

వివిప్యాట్ క్రాస్ వెరిఫికేషన్‌పై నెలకొన్న సందేహాలపై స్పష్టత ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈ కేసులో తీర్పును సుప్రీం రిజర్వులో ఉంచింది.

ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి కోర్టు అయిదు ప్రశ్నలు సంధించింది. ఇవిఎంలో మైక్రో కంట్రోలర్ ఎక్కడ ఉంటుంది? కంట్రోలింగ్ యూనిట్ లోనా? లేదా వివిప్యాట్ లోనా? అని ప్రశ్నించింది. మైక్రో కంట్రోలర్ అనేది ఒకసారి రూపొందించిన ప్రోగ్రామా? కాదా? అన్నది నిర్ధారించాలని సూచించింది. కోర్టు ఆదేశాల మేరకు ఇసి అధికారులు న్యాయస్థానం ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. "మా సందేహాలను ఇసి నివృత్తి చేసింది. మీ (పిటిషనర్ల) ఆలోచనా ధోరణిని మేం మార్చలేం. కేవలం అనుమానాలను ఆధారం చేసుకుని ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేం అని వ్యాఖ్యానించింది. ఈ విచారణ సందర్భంగా ఇవిఎం సోర్స్ కోడ్‌కు సంబంధించిన అంశాలను పిటిషనర్లు లేవనెత్తారు. పారదర్శకత కోసం దాన్ని బయటపెట్టాలని కోరారు. దీన్ని ధర్మాసనం వ్యతిరేకించింది. "సోర్స్ కోడ్‌ను ఎప్పుడూ బహిర్గతం చేయకూడదు. అలా చేస్తే దాన్ని దుర్వినియోగం చేసే అవకాశముంది" అని వ్యాఖ్యానించింది. పిటిషనర్‌గా ఉన్న 'అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్' తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు.

కేంద్రం తీరుపై తమిళ రైతుల ఆగ్రహం

పంట ధరలపై ఢిల్లీలో ధర్నా

చనిపోయిన అన్నదాతల పుర్రెలు, ఎముకలతో నిరసన

డిమాండ్లు నెరవేర్చకపోతే వారణాసిలో మోడీపై పోటీ చేస్తామని హెచ్చరిక

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

న్యూఢిల్లీ : పంటల ధరలు, నదుల అనుసంధానంపై కేంద్రంలోని మోడీ సర్కారు వ్యతిరేకంగా తమిళనాడుకు చెందిన రైతులు దేశరాజధాని న్యూఢిల్లీలో ఆందోళన నిర్వహించారు. సుమారు 200 మంది రైతులు జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల పుర్రెలు, ఎముకలను తీసుకెళ్లి నిరసనలో ప్రదర్శించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని మోడీ సర్కారు హామీ ఇచ్చినా.. పంటలకు మాత్రం ధరలు పెంచటం లేదని రైతులు విమర్శించారు. 2019 ఎన్నికల సమయంలో పంటల లాభాలను రెట్టింపు చేస్తామని, నదులను అనుసంధానం చేస్తామని ప్రధాని ప్రకటించారని నేషనల్ సౌత్ ఇండియన్ రివర్ ఇంటర్‌లింకింగ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యకన్ను ఒక ఆంగ్ల వార్త సంస్థతో మాట్లాడుతూ చెప్పారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వినకుంటే వారణాసి వెళ్లి మోడీపై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆందోళనకారులు తెలిపారు.

తమ డిమాండ్ల కోసం తాము ఇంతకు ముందు కూడా నిరసన తెలిపామని గుర్తు చేశారు. "మేము ప్రధానికి వ్యతిరేకం కాదు. ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం కలిగి లేము. మాకు ప్రధాని సహాయం కావాలి" అని అయ్యకన్ను అన్నారు. ముందుగా తమను నిరసనకు అనుమతించలేదనీ, తర్వాత కోర్టు నుంచి అనుమతి పొందామని రైతులు తెలిపారు. "మనం ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నాం. నిరసన తెలిపే హక్కు మాకు ఉన్నది. కానీ పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు" అని రైతు నాయకుడు అన్నారు. తమిళనాడుకు చెందిన రైతులు గతంలోనూ జంతర్ మంతర్ వద్ద ఇదే తరహాలో నిరసనలు చేపట్టారు. పుర్రెలు, ఎముకలతో రైతులు చేపట్టిన ఆందోళన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ఎన్నికల బాండ్ల అవినీతిపై విచారణకు సిట్ ఏర్పాటు చేయండి

- సుప్రీంలో పిటీషన్ దాఖలు

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల సమాచారం బహిర్గతం చేయడం ద్వారా వెలుగులోకి వచ్చిన ప్రతి అవినీతి, క్విడ్ ప్రోకో, కిక్‌బ్యాక్ కేసునూ విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టులో బుధవారం పిటీషన్ దాఖలైంది. కామన్ కాజ్, సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తరుపున ఈ పిటిషన్‌ను న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, చెరిల్ డిసౌజా దాఖలు చేశారు. దేశంలో ప్రముఖ దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడి, ఆదాయపు పన్ను విభాగం వంటివి 'అవినీతికి అనుబంధాలుగా మారినట్లు కనిపిస్తుంది' అని పిటీషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. బహిర్గతం చేసిన ఎన్నికల బాండ్ల సమాచారం ప్రకారం ఈ సంస్థలు విచారణ జరుపుతున్న అనేక సంస్థలు భారీ మొత్తంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి విరాళం ఇచ్చాయని, దర్యాప్తు ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అవినీతిపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపింది. 'ఇచ్చిన విరాళాలు కోట్ల రూపాయలుగా మాత్రమే కనిపిస్తున్నా.. ఆయా సంస్థలు కేంద్ర ప్రభుత్వంతో లక్షల కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. మార్కెట్‌ల్లో నాణ్యత లేని లేదా ప్రమాదకరమైన మందులు విక్రయించడానికి అనుమతులు సంపాదించుకున్నాయి. దేశంలో కోట్లాది జీవితాలకు ఇది ప్రమాదకరం. అందుకే అనేక మంది విశ్లేషకులు ఎన్నికల బాండ్ల స్కామ్‌ను దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణంగా పేర్కొంటున్నారు' అని పిటీషనర్లు పేర్కొన్నారు.

కర్ణాటకలో ముగిసిన ప్రచారం

- రేపు 14 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రెండు, మూడు విడతల్లో కర్ణాటక లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. రెండో విడతలో మొదటగా 14 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 26వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు సంబంధించి ప్రచారాలు బుధవారం సాయంత్రంతో ముగిశాయి. కర్ణాటకలో మొత్తం 28 లోక్‌సభ స్థానాలుండగా రెండు విడతల్లో ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. మొదటి విడత అంటే దేశవ్యాప్తంగా చూసినప్పుడు రెండో విడతలో ఉడిపి-చిక్‌బళ్లాపూర్, హసన్, దక్షిణ కన్నడ, చిత్రదుర్గ, తుముకూరు, మాండ్య, మైసూర్, చామరాజనగర్, బెంగళూరు రూరల్, బెంగళూరు నార్త్, బెంగళూరు సెంట్రల్, బెంగళూరు సౌత్, చిక్కబళ్లాపూర్, కోలార్ లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రధాన పోటీ బిజెపి, కాంగ్రెసు పార్టీల మధ్యనే ఉండనుంది. ఈ స్థానాల్లో మొత్తం 247 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో 226 మంది పురుషులుండగా 21 మంది మహిళా అభ్యర్థులు పోటీలోనున్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ఎన్నికలు జరుగుతున్న 14 లోక్‌సభ స్థానాల్లో ఏర్పాట్లను పూర్తి చేసామని కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్‌కుమార్ మీడియా సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం జరిగే మొదటి విడత 14 లోక్‌సభ నియోజకవర్గాల్లో 30,602 పోలింగ్ బూత్‌ల్లో నాలుగు లక్షల మంది పోలింగు అధికారులు విధులు నిర్వహించ నున్నట్టు ఆయన తెలిపారు. 50 వేల మంది పోలీసు సిబ్బంది, 65 పారా మిలటరీ కంటింజెంట్లతోపాటు అనేక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగు పెట్టినట్లు ఆయన పేర్కొ న్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నియోజక వర్గాల్లో మొత్తం 2.88 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్టు వివరించారు. ఇందులో పురు షులు 1.44 కోట్లు, మహిళలు 1.43 కోట్ల మంది ఉన్నట్టు తెలిపారు. 3067 మంది ట్రాన్స్‌జెండర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్టు మనోజ్‌కుమార్ తెలిపారు.

ప్రధానపార్టీల నుంచి ముఖ్యులంతా ప్రచారం

కర్ణాటకలో బిజెపి, జెడిఎస్ కూటమిగా ఎన్నికల బరిలో దిగగా, కాంగ్రెస్ స్వతంత్రంగా బరిలో నిలిచింది. ఇందులో ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న 14 లోక్‌సభ స్థానాల్లో 11 బిజెపి పోటీ చేస్తుండగా, మూడింటిలో జెడిఎస్ పోటీ చేస్తోంది. ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్‌షాతోపాటు బిజెపి జాతీయ అధ్యక్షులు జెపినడ్డా, కేంద్ర మంత్రి ప్రమోద్ సావంత్ తదితరులు ఎన్డీఏ కూటమి తరుపున ప్రచారం చేశారు. కాంగ్రెసు తరుపున కాంగ్రెసు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్‌లు ప్రచారాలు చేశారు.

మతాన్ని నమ్ముకున్న బిజెపి...

కర్నాటక అభివృద్ధికి బిజెపి సహకారం లేదంటున్న కాంగ్రెస్..!

రెండో విడత ఎన్నికల ప్రచారం వాడీవేడిగానే సాగింది. కర్నాటక అభివృద్ధి అంశాన్ని కాంగ్రెస్ ముందుకు తీసుకొచ్చింది. రాష్ట్రానికి ఖాళీ చెంబునిచ్చారని సింబల్‌గా ఖాళీ చెంబు ప్రచారాన్ని పెద్దగా చేపట్టింది. కర్నాటక రాష్ట్రాభివృద్ధికి బిజెపి ఏ మాత్రం నిధులు ఇవ్వడం లేదని ప్రచారం చేయడమే కాకుండా కరువులో సహాయం అందివ్వలేదని కర్నాటక ముఖ్యమంత్రి ఒక రోజు నిరసన సైతం చేపట్టారు. బిజెపి మాత్రం ఈ ఎన్నికల్లోనూ మతాన్నే ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేసింది. ఇదే సమయంలో కర్నాటకలో ఒక యువతిని ముస్లిం యువకుడు ప్రేమించలేదని హత్యచేశాడు. ఈ అంశాన్ని లవ్‌జిహాద్ నినాదంగా ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం బిజెపి చేసింది.

ప్రముఖులంతా మొదటి విడతలోనే...

మొదటి విడత జరుగుతున్న 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనే కర్నాటక ముఖ్యనేతలంతా ఉండటం గమనార్హం. జెడిఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతమైన మాండ్య లోక్‌సభ నియోజకవర్గం నుంచే బరిలోనున్నారు. కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ సోదరుడు డికె.సురేష్ బెంగళూరు రూరల్ నుంచి బరిలో ఉండగా, ఆయనకు ప్రత్యర్థిగా మాజీ ప్రధానమంత్రి హెచ్‌డి.దేవగౌడ్ అల్లుడు డాక్టర్ మంజునాథ్ బిజెపి తరుపున అభ్యర్థిగా ఉన్నారు. బెంగళూరు సౌత్ నుంచి తేజస్వి సూర్య బరిలోనున్నారు. మైసూరు నుంచి మైసూరు రాజవంశీకుడు కృష్ణదత్త చామరాజు వడియార్ బరిలో ఉన్నారు. ఇలా ప్రముఖులంతా ఉండటంతో మొదటి విడతలో పోటీ హోరాహోరీగా సాగనుంది.

మా మేనిఫెస్టో చూసి మోడీ భయపడుతున్నారు

- రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ 'విప్లవాత్మక' మేనిఫెస్టో చూసి మోడీ భయపడుతున్నారని ఆ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ విమర్శించారు. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సామాజిక న్యాయ సదస్సులో గాంధీ మాట్లాడారు. 'కాంగ్రెస్ మేనిఫెస్టో మీకు నచ్చిందా? ప్రధాని మోడీ భయాందోళనకు గురికావడం మీరు చూస్తున్నారు. ఇది ఒక విప్లవాత్మక మేనిఫెస్టో' అని రాహుల్ అన్నారు. ఎన్నికల సభల్లో అబద్ధాలు చెప్పడం ద్వారా చరిత్ర మారదని రాహుల్ స్పష్టం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కోట్లాది రూపాయలను కార్పొరేట్లు, కోటీశ్వర్లకు బదిలీ చేసిందని, ఆ డబ్బులో కొంత మొత్తాన్ని అట్టడుగున ఉన్న పేదలకు తిరిగి పంపిణీ చేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టో చెబుతుందని రాహుల్ వివరించారు.

మోడీ కేవలం 22 మందికి ఇచ్చిన రూ.16 లక్షల కోట్లను దేశంలోని 90 శాతం ప్రజలకు కాంగ్రెస్ తిరిగి ఇస్తుందని రాహుల్ చెప్పారు. దేశంలో ధనవంతుల జాబితాలో ఓబిసిలు ఎవరూ లేరని గాంధీ గుర్తు చేశారు. 'కుల గణన నాకు రాజకీయం కాదు. నా జీవిత లక్ష్యం' అని రాహుల్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముందుగా కులగణన నిర్వహిస్తామని మరోసారి ఆయన హామీ ఇచ్చారు.

కాంగ్రెస్‌కు ప్రమాదకరమైన ఉద్దేశాలు

- చత్తీస్‌గఢ్ సభలో ప్రధాని మోడీ

అంబికాపూర్ (ఛత్తీస్‌గఢ్) : ప్రజల ఆస్తులు, హక్కులు హరించాలని కాంగ్రెస్‌కు 'ప్రమాదకరమైన ఉద్దేశాలు' ఉన్నాయని, పిట్రోడా వ్యాఖ్యలతో ఇవి బయటకు వచ్చాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుర్గుజా జిల్లాలో అంబికాపూర్‌లో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ పిట్రోడా 'వారసత్వ పన్ను' వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాంగ్రెస్ వారి నుంచి 'వారసత్వపు పన్ను' ఆలోచన బయటకు వచ్చిందని అన్నారు. రాహుల్ గాంధీ సలహాదారే ఈ విషయాన్ని బహిరంగంగా వెల్లడించారని అన్నారు. 'మీరు బతికిఉన్నంత వరకూ పన్నులతో వేధించే కాంగ్రెస్, మీ జీవితం ముగిసిన తరువాత కూడా మిమ్మల్ని వదిలిపెట్టదు. వారసత్వ పన్ను విధించి మీ ఆస్తులను, మీ పిల్లల హక్కులను లాక్కోవాలనుకుంటుంది' అని మోడీ అన్నారు. 'సామాన్య భారతీయులు వారి ఆస్తులను వారి పిల్లలకు ఇవ్వడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు' అని మోడీ చెప్పారు. 'వారి నుంచి నిన్ననే ఈ ప్రకటన వచ్చినా.. వారికి ఈ ఆలోచన ఎప్పటి నుంచో ఉంది' అని మోడీ ఆరోపించారు. 'కాంగ్రెస్ దృష్టి మీ రిజర్వేషన్‌పైనే కాదు, మీ సంపాదన, మీ ఇళ్లు, దుకాణాలు, భూములపై కూడా ఉంది. ప్రతి ఒక్కరి ఆస్తులపై ఎక్స్‌రే నిర్వహిస్తామని కాంగ్రెస్‌కు చెందిన 'షెహజాదా' (రాహుల్ గాంధీని ఉద్దేశించి) చెప్పారు. మన తల్లులు, సోదరీమణులు కలిగి ఉన్న ఇల్లు, అల్మారాతో పాటు దేశంలోని ప్రతి కుటుంబాన్ని కాంగ్రెస్ పరిశీలిస్తుంది, మా ఆదివాసీలు గిరిజనులు ఆభరణాలను ధరిస్తారు. వారి నుంచి మంగళసూత్రం కూడా కాంగ్రెస్ నాయకులు లాగేసుకుంటారు' అని మోడీ అన్నారు.

పోలీసు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పునరుద్ధరించాలి !

- సిఇసికి ఏచూరి లేఖ
- పశ్చిమ త్రిపురలో పోలింగ్ అవకతవకలపై మరో లేఖ

న్యూఢిల్లీ : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు బుధవారం రెండు లేఖలు రాశారు. కేరళకు చెందిన పోలీసు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలని కోరుతూ ఒక లేఖ, పశ్చిమ త్రిపుర నియోజకవర్గంలో ఎన్నికల అక్రమాలకు సంబంధించి మరో లేఖ రాశారు.

విధి నిర్వహణలో భాగంగా తమ సొంత రాష్ట్రానికి వెలుపల ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న కేరళకు చెందిన పోలీసు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పించాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతూ ఏచూరి ఒక లేఖ రాశారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో తమకు ఓటు వేసే హక్కు లేదని తెలుసుకుని వారు తీవ్రంగా బాధపడుతున్నారు. కేరళ అసెంబ్లీకి 2021లో జరిగిన ఎన్నికల్లో కూడా వారు ఓటు వేయలేకపోయారు. 2021 అసెంబ్లీ ఎన్నికలకు ముందు పోస్టల్ ఓటు సదుపాయాన్ని ఉపయోగించుకుని వారు ఓట్ల లెక్కింపు తేదీకి ముందుగానే తమ బ్యాలెట్లను పంపేవారు. కానీ ఇప్పుడు నిర్దేశించిన తేదీల్లో పోస్టల్ ఓటు వెరిఫికేషన్ సెంటర్‌లో మాత్రమే ఓటు వేయాల్సి వుంది. దీనివల్ల దాదాపు 1500 మంది పోలీసు అధికారులు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు.. శుక్రవారం జరిగే రెండో విడత పోలింగ్‌లో కేరళలోని 20 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను నిర్దిష్ట కేంద్రాల్లో ఏప్రిల్ 22, 23, 24 తేదీల్లో ఉపయోగించుకోవాలని ఎన్నికల సంఘం చెప్పింది. తమకు అప్పగించిన ఎన్నికల విధుల నిమిత్తం వీరందరూ ఇప్పటికే రాష్ట్రం వెలుపలకు వెళ్ళిపోయినందున వీరెవ్వరూ కూడా తమ ఓటు హక్కు వినియోగించుకోలేకపోయారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాతనే వీరు తిరిగి వెనక్కి రాగలుగుతారు. ఇందుకు సంబంధించి గైర్హాజరైన ఓటర్లకు ముఖ్య విధులను నిర్వర్తించే వ్యక్తుల కేటగిరీలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్‌కు సంబంధించి మార్చి 19న భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన 52-2024-ఎస్‌డిఆర్-వాల్యూమ్.1 సర్క్యులర్ అస్పష్టంగా, అసంబద్ధంగా వుందని ఏచూరి ఆ లేఖలో పేర్కొన్నారు.

ఎన్నికల కమిషన్ గుర్తించిన కీలకమైన సేవలందించే కేటగిరీలోకి వచ్చే పోలీసు సిబ్బందికి ఇలా ఓటు హక్కును నిరాకరించడమనేది, ఓటు వేసేలా ప్రజలను ప్రోత్సహించే ఎన్నికల కమిషన్ యత్నాలకు పూర్తి విరుద్ధమని ఆ లేఖ పేర్కొంది.

ప్రజాస్వామ్య ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ప్రతి ఓటరు ఓటు వేసేలా చర్యలు తీసుకోవాల్సి వుందన్న విషయాన్ని మీరు అంగీకరించాలి. ఈ నేపథ్యంలో గతంలో వున్న పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని పునరుద్ధరించి, తమ నియోజకవర్గాలకు వెలుపల విధులు నిర్వర్తించే పోలీసు అధికారులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఏచూరి ఆ లేఖలో ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ ఓట్లన్నీ కౌంటింగ్ తేదీకి ఒక రోజు ముందుగా అందేలా గడువు పెంచాలని, లేదా వారి హక్కు నిరాకరించబడకుండా ప్రత్యామ్నాయం ఏదైనా చూడాలని కోరారు. కేరళ సిఇఒకు పోలీసులు, అధికారుల సమాఖ్య ఇప్పటికే దీనిపై అభ్యర్థన లేఖలు అందచేసిందని, వాటిని సిఇఒ ఎన్నికల కమిషన్‌కు పంపారని ఏచూరి తెలిపారు.

పశ్చిమ త్రిపురలో ఎన్నికల అవకతవకలు

పశ్చిమ త్రిపుర నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ బూత్‌ల్లో పోలైన ఓట్లకు, మొత్తం ఓట్లకు పొంతన లేకపోవడంపై సిపిఎం త్రిపుర రాష్ట్ర కమిటీ కార్యదర్శి జితేంద్ర చౌదరి ఫిర్యాదు చేశారని ఏచూరి తెలిపారు. అలాగే పశ్చిమ త్రిపుర పార్లమెంటరీ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీలో వున్న విప్లవ్ కుమార్ దేవ్ చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను కూడా జితేంద్ర చౌదరి ఇసి దృష్టికి తీసుకెళ్లారు.. ఆ రెండు ఫిర్యాదుల ప్రతులను ఏచూరి సిఇసికి రాసిన రెండో లేఖతో జతచేశారు. ఈ ఫిర్యాదులను భారత ఎన్నికల కమిషన్ పరిగణనలోకి తీసుకుని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఏచూరి కోరారు.

రెండో దశ ప్రచారం పరిసమాప్తం!

- 89 స్థానాల్లో రేపే పోలింగ్

న్యూఢిల్లీ : 13 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వ్యాప్తంగా 89 స్థానాల్లో శుక్రవారం రెండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అత్యంత ఉద్ధృతంగా హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారానికి బుధవారం సాయంత్రం 5గంటలతో తెరపడింది. కేరళలోని 20 స్థానాలకు, కర్ణాటకలోని 28 స్థానాలకు గానూ 14 సీట్లలో, రాజస్థాన్‌లో 13, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో ఎనిమిదేసి సీట్లలో, మధ్యప్రదేశ్‌లో ఏడు, అస్సాం, బీహార్‌ల్లో ఐదేసి నియోజకవర్గాల్లో, చత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్‌లో మూడేసి సీట్లలో, మణిపూర్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్‌ల్లో ఒక్కో స్థానానికి శుక్రవారం ఎన్నికలు జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం 7గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5గంటలకు ముగుస్తుంది. ఈ రెండో దశ పోలింగ్‌లో పాలక బిజెపికి, ప్రతిపక్ష ఇండియా బ్లాక్‌కు మధ్య గట్టి పోటీ వుండనుంది. రెండో దశలో కొంతమంది ప్రముఖులు బరిలో వున్నారు. సిపిఎం నుంచి కోవిడ్ కట్టడిలో ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకున్న కేరళ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి కె.కె.శైలజ వడకర నుండి, పాలక్కాడ్ నియోజకవర్గం నుండి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.విజయరాఘవన్, పతనాంతిట్ట నుంచి కేరళ మాజీ ఆర్థిక మంత్రి డాక్టర్ థామస్ ఇజాక్ తదితరులు పోటీ పడుతున్నారు. వాయనాడ్ నుండి రాహుల్ గాంధీ, తిరువనంతపురం నుండి కాంగ్రెస్‌కు చెందిన శశి థరూర్, బిజెపికి చెందిన రాజీవ్‌చంద్రశేఖర్, మథుర నుండి హేమమాలిని, రాజ్‌నంద్‌గావ్ నుండి భూపేష్ భాగెల్, బెంగళూరు రూరల్‌నుండి డి.కె.సురేష్, బెంగళూరు సౌత్ నుండి తేజస్వి సూర్య ప్రభృతులు పోటీ పడుతున్నారు.

17 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో మొదటి దశ పోలింగ్ ఈ నెల 19న జరిగింది.

మూడో దశ బరిలో 1,351 మంది

- అభ్యర్థుల పోటీపై ఇసి సమాచారం
- 12 రాష్ట్రాలు, యుటిలలో 95 స్థానాలకు ఎన్నికలు

న్యూఢిల్లీ : వచ్చే నెల 7న జరగబోయే మూడో దశ లోక్‌సభ ఎన్నికల్లో 1,351 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఎన్నికల సంఘం (ఇసి) వెల్లడించింది. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది. "12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు (యుటి) నుంచి 1,351 మంది అభ్యర్థులు లోక్‌సభ ఎన్నికల మూడో దశ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ పార్లమెంటరీ నియోజకవర్గం (పిసి)లో వాయిదా పడిన ఎన్నికలకు పోటీ చేస్తున్న ఎనిమిది మంది అభ్యర్థులు ఇందులో ఉన్నారు. గుజరాత్‌లోని సూరత్ స్థానం నుంచి ఒక అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు" అని ఇసి వివరించింది. మూడో దశలో లోక్‌సభ ఎన్నికలకు వెళ్లే 12 రాష్ట్రాలు, యూటీలలోని 95 నియోజకవర్గాలకు (బెతుల్‌తో సహా) మొత్తం 2,963 నామినేషన్లు దాఖలయ్యాయని ఇసి పేర్కొంది. దాఖలైన అన్ని నామినేషన్ల పరిశీలన అనంతరం 1563 నామినేషన్లు చెల్లుబాటు అయినట్టు వివరించింది. మూడో దశలో గుజరాత్‌లో 26 లోక్‌సభ స్థానాల నుంచి గరిష్టంగా 658 నామినేషన్లు అందాయనీ, మహారాష్ట్రలో 11స్థానాల నుంచి 519 నామినేషన్లు వచ్చాయని ఇసి తెలిపింది. మూడో దశలో మే 7న బేతుల్ సీటుతో పాటు 94 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనున్నది. అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, దాద్రా-నగర్ హవేలీ, డామన్-దయ్యూ, గోవా, గుజరాత్, జమ్మూకాశ్మీర్, కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలులో ఈ ఎన్నికలు జరగనున్నాయి.

బిజెపి సోషల్ మీడియా పోస్టుపై కర్ణాటకలో ఎఫ్ఐఆర్

బెంగళూరు : కర్ణాటక బిజెపికి అధికారిక సోషల్ మీడియా చేసిన ఒక పోస్టుపై బుధవారం ఎఫ్ఐఆర్ నమోదైంది. 'కాంగ్రెస్ మేనిఫెస్టో లేక ముస్లిం లీగ్ మేనిఫెస్టోనా' అనే టైటిల్‌తో చేసిన పోస్టుపై ఈ ఎఫ్ఐఆర్ నమోదయింది. ఈ విషయాన్ని కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెల్లడించారు. మల్లేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం యొక్క ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందం ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని చెప్పారు. మంగళవారం నాడు బిజెపి సోషల్ మీడియా ఈ పోస్టు చేసింది. 'ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 125, ఐపిసిలోని సెక్షన్ 153 (అల్లర్లు సృష్టించాలనే ఉద్దేశ్యంతో రెచ్చగొట్టడం) కింద ఈ నెల 24న ఎఫ్ఐఆర్ నమోదయింది. వివిధ ప్రజల మధ్య విద్వేషం, శత్రుత్వాన్ని ప్రోత్సహించినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కర్ణాటకలో ఈ నెల 26, మే 7న రెండు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి.